తాళ్లపాక పదసాహిత్యం - సంపుటం - 8

# శృంగార సంకీర్తనలు

(తాళ్లపాక అన్నమాచార్య విరచితములు)

పరిష్కర్తలు

కీ॥ శే॥ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ

విద్వాన్ అర్చకం ఉదయగిరి శ్రీనివాసాచార్యులు

ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు

1998

T.T.D. Religious Series - 540

ప్రథమ ముద్రణ : 1961
ద్వితీయ ముద్రణ : 1998

© తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

ప్రతులు : 2,000

వెల : రు. 15-00

ప్రచురణ :
శ్రీ, M.K.R. వినాయక్, I.A.S.
కార్యనిర్వాహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

ముద్రణ :
త్రివేణి ఆఫ్‌సెట్ ప్రింటర్స్
14/264, ఈడేపల్లి
మచిలీపట్నం - 1
ఆంధ్రప్రదేశ్

# విన్నపము

*ఇందరికి అభయంబు లిచ్చు చేయి*
*కందువగు మంచిబంగారు చేయి ॥*

కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీ వేంకటేశ్వరుని వైభవాన్ని, మాహాత్మ్యాన్ని, తత్త్వాన్ని 32,000 అధ్యాత్మ, శృంగార సంకీర్తనలుగా రచించినవాడు తాళ్లపాక అన్నమాచార్యులు. ఇందులో మనకు సుమారు 13,000 సంకీర్తనలు మాత్రమే లభించాయి. వీరి పుత్రుడు తాళ్లపాక పెదతిరుమలాచార్యులు, మనుమడు తాళ్లపాక చినతిరుమలాచార్యులు పదకవులే ! తాళ్లపాక కవులు క్రీ॥శ॥ 15-16 శతాబ్దాలకు చెందినవారు. వీరి స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని కడపజిల్లా రాజంపేట తాలూకా తాళ్లపాకగ్రామం.

క్రీ॥శ॥ 15వ శతాబ్దంలో వైష్ణవమత ప్రచారం కోసం తిరుమలను కేంద్రంగా చేసుకొని శ్రీవేంకటేశ్వరాంకితంగా వేలకొలది సంకీర్తనలను, ఇతర సాహిత్య ప్రక్రియలను రచించినవారు తాళ్లపాకకవులు. శ్రీ వేంకటేశ్వరస్వామివారి సేవలో తరించిన ధన్యమూర్తులు.

తాళ్లపాక పదకవిత్రయంగా కీర్తిగడించిన తాళ్లపాక అన్నమాచార్యుల, తాళ్లపాక పెదతిరుమలయ్య, తాళ్లపాక చినతిరుమలయ్యల సంకీర్తనల రాగిరేకులు తిరుమలలో శ్రీవారి ఆలయంలో 'తాళ్లపాక అర'లో లభించాయి.

తాళ్లపాక కవుల సంకీర్తనల భాండాగారం గూర్చిన మొదటి శాసనం క్రీ॥శ॥ 1530 సంవత్సరంలో కనిపిస్తుంది. తదుపరి క్రీ॥శ॥ 1545, 1547, 1554, 1558 సంవత్సరాల నాటి శాసనాల్లోను సంకీర్తనభాండాగారం గూర్చిన ప్రస్తావన కనిపిస్తుంది. ఇవి తిరుమల తిరుపతి దేవస్థానాల శాసనాలు.

తిరుమల తిరుపతి దేవస్థానములవారు క్రీ॥శ॥ 1922 సంవత్సరం నుండి తాళ్లపాక కవుల సంకీర్తనల ముద్రణకు పూనుకొన్నారు. క్రీ॥శ॥ 1922 సంవత్సరం నుండి క్రీ॥శ॥ 1992 సంవత్సరం వరకు తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాల ముద్రణలో వివిధ దశలు కనిపిస్తాయి.

1922 సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానాలవారు రాగిరేకుల్లోని తాళ్లపాక కవుల సంకీర్తనలను వ్రాతప్రతుల్లో వ్రాయించటానికి పూనుకొన్నారు.

1935-38 సంవత్సరాల్లో తాళ్లపాక లఘుకృతులు, తాళ్లపాక కవుల సంకీర్తనలు సంపుటాలుకొన్ని వెలువడ్డాయి.

1947-65 సంవత్సరాల్లో తాళ్లపాక కవుల అధ్యాత్మ, శృంగార సంకీర్తనలు కొన్ని సంపుటాలు ముద్రించబడ్డాయి.

1947-1965 సంవత్సరాల మధ్యకాలంలో నిరాఘాటంగా కొనసాగిన తాళ్లపాక పదకవుల సంకీర్తనల ముద్రణ తరువాత ఒక దశాబ్దంపాటు కొనసాగలేదు.

1975-1986 సంవత్సరాల మధ్యకాలంలో తాళ్లపాక పదకవుల సంకీర్తనలు కొన్ని సంపుటాలు వరకు, మరియు అధ్యాత్మ సంకీర్తనలు కొన్ని సంపుటాలు పునర్ముద్రింపబడ్డాయి.

తదుపరి 1992 సంవత్సరంలో ఒక సంపుటం ముద్రింపబడినది.

ఇంతేకాక తాళ్లపాక అన్నమాచార్యుల జీవిత చరిత్ర, తాళ్లపాక కవుల ఇతర సాహిత్య ప్రక్రియలను ఈ దశల్లోనే తిరుమల తిరుపతి దేవస్థానం ముద్రించింది.

ఈ వివిధ దశల్లో తాళ్లపాక పదకవుల సంకీర్తనలను రాగిరేకులనుండి పరిష్కరించిన మహాపండితులు కీ॥శే॥ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి, పండిత విజయరాఘవాచార్య, వేటూరి ప్రభాకరశాస్త్రి, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, పి.టి. జగన్నాథరావు, గౌరిపెద్ది రామసుబ్బశర్మ, శ్రీయుతులు ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారలు.

తిరుమల తిరుపతి దేవస్థానములు 1978 సంవత్సరంలో అన్నమాచార్య ప్రాజెక్ట్ స్థాపించినప్పటినుండి తాళ్లపాక అన్నమాచార్య సంకీర్తనలకు దేశవ్యాప్తంగా విశేషవ్యాప్తి ఏర్పడింది. తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనలు సాహితీవేత్తలకు, సంగీత విద్వాంసులకు వరకవిత్వ వాణీవీణా నినాదాలైనాయి. ఈ సంకీర్తనలు భక్తులకు మోక్ష మార్గాన్ని తెలిపే విశిష్టరచనలు. పరిశోధకులకు, సాహిత్యచరిత్రకారులకు కొంగుబంగారమై విలసిల్లుతున్నాయి. తాళ్లపాక కవుల సంకీర్తనలకు సంగీత, సాహిత్య, భక్తలోకంలో నేడువున్న ఆదరణ ఎనలేనిది.

ఈ ఆవశ్యకతను గుర్తించి వివిధ దశల్లో పరిష్కరింపబడి, ముద్రించబడిన తాళ్లపాకకవుల సంకీర్తనలను ఒక్కసారిగా సమగ్రరీతిలో ముద్రించడానికి తిరుమల తిరుపతి దేవస్థానాల యాజమాన్యం సంకల్పించింది.

ప్రథమతః తాళ్లపాక కవుల సంకీర్తనలను సమగ్రంగా 29 సంపుటాలుగా లోకానికి అందిస్తున్నాం.

తాళ్లపాక పదకవుల సంపుటాల పునర్ముద్రణ ప్రణాళిక రూపొందించుటలో సహకరించిన శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారికి (తాళ్లపాక వాఙ్మయపరిష్కర్త) విద్వాన్ శ్రీ సింగరాజు సచ్చిదానందం గారికి (విశ్రాంత తెలుగు అధ్యాపకులు, తిరుమల తిరుపతి దేవస్థానాలు) ఆచార్య కె. సర్వోత్తమరావుగారికి (డీన్, హ్యుమానిటీస్ & ఎక్స్‌టెన్షన్ స్టడీస్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి) డా॥ ఆచార్య ఎం. శ్రీమన్నారాయణమూర్తిగారికి (డైరెక్టర్, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాసంస్థ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి) మరియు ఈ సంపుటాల ముద్రణలో సాహిత్యపరంగా నిర్మాణాత్మకమైన సూచనలందించిన డా॥ముదివేడు ప్రభాకరరావు M.A.,Ph.D గారికి, (పరిశోధకులు, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయం, తిరుపతి) హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు అర్పిస్తున్నాము.

దీని తర్వాత తాళ్లపాక కవుల లఘుకృతులు, ఇతర కావ్యాలు వెలువరించడానికి ప్రణాళిక సిద్ధంచేస్తున్నాం.

ప్రస్తుతం వెలువడుచున్న తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలు శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపా కటాక్షంచే భక్తజనామోదం పొందగలవని విశ్వసిస్తున్నాం.

**M.K.R. వినాయక్**
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు

# నివేదిక

క్రీ॥శ॥ 15వ శతాబ్దంలో భక్తి, ప్రపత్తి, దేహాత్మైశ విచారాదులను తెలిపే అధ్యాత్మసంకీర్తనలు; జీవాత్మ, పరమాత్మల ఐక్యాన్నిచాటే అమలిన దివ్య శృంగార సంకీర్తనలు రచించినవారు తాళ్లపాక కవులు. సకల దేవతా స్వరూపమైన శ్రీ వేంకటేశ్వరస్వామి తత్త్వాన్ని ఎన్నోవేల సంకీర్తనలద్వారా లోకవిదితంచేసి ఆత్మకల్యాణంతోపాటు లోక కల్యాణం సాధించిన వారు తాళ్లపాక అన్నమాచార్యులు, వీరి పుత్రుడు తాళ్లపాక పెదతిరుమలాచార్యులు, మనుమడు తాళ్లపాక చినతిరుమలాచార్యులు. శ్రీ వేంకటేశ్వరుని పరతత్త్వంగా భావించి ఉభయ విభూతినాయకుడైన ఆ స్వామి కల్యాణగుణాలను ఎన్నోవేల సంకీర్తనల్లో కీర్తించారు. శరణాగతి తత్త్వాన్ని ప్రబోధించారు.

క్రీ॥ శ॥ 15వ శతాబ్దంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి నందకాంశ సంభూతుడుగా తాళ్లపాక అన్నమాచార్యులు జన్మించాడు. తన పదహారవయేట శ్రీ వేంకటేశ్వరుని సాక్షాత్కారం పొంది స్వామి ఆదేశంతో సంకీర్తనరచనకు శ్రీకారం చుట్టి ఆనాటినుండి జీవితాంతంవరకు దినమునకు ఒక్క సంకీర్తనకు తక్కువ కాకుండా సంకీర్తన రచన సాగించాడు. పల్లవి, చరణాలతో కూడిన సంకీర్తన రచనకితడు మార్గదర్శకుడై 'పదకవితాపితామహుడ'ని కీర్తి గడించాడు. అన్నమయ్య పదాలలో సంగీతం, సాహిత్యం, భగవద్భక్తి త్రివేణీ సంగమంలా మేళవించాయి.

శ్రీ వేంకటేశ్వరుని పరతత్త్వమూర్తిగానే కాకుండా వివిధ ఆగమ సంప్రదాయాల్లో వినుతుడైన వైభవమూర్తిగా కూడా అన్నమయ్య కీర్తించాడు. ఆంధ్రవాగ్గేయకారుల్లో అనేక వైష్ణవ క్షేత్రాలను సందర్శించి ఆయాక్షేత్ర మూర్తులపై వివిధ సంకీర్తనలను రచించిన ఘనత తాళ్లపాక అన్నమాచార్యులదే!

అన్నమయ్య భగవత్తత్త్వాన్ని అనేక జానపద గేయరీతుల్లో రచించి సామాన్యులకు అందించే ప్రయత్నంచేశాడు. అన్నమయ్య గ్రాంథిక, శిష్టవ్యావహారిక, వ్యావహారిక భాషాశైలులలో సంస్కృతాంధ్ర సంకీర్తనల్ని రచించాడు. జానపదుల జీవద్భాషను సర్వతంత్ర స్వతంత్రంగా వాడి సంకీర్తనల రచనాశైలిలో తర్వాతి వాగ్గేయకారులకి మార్గదర్శకుడైనాడు.

అన్నమయ్య పదాలు శ్రీ వేంకటేశ్వరముద్రాంకితాలు. వీరి బాటను అనుసరించిన వారు తాళ్లపాక పెదతిరుమలాచార్యులు, తాళ్లపాక చినతిరుమలాచార్యులు.

ఇహపర శ్రేయోదాయకమైన తాళ్లపాక అన్నమాచార్యులు, ఇతర తాళ్లపాకకవుల సంకీర్తనలను భక్తజనానికి అందించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు 1978 సంవత్సరంలో సంకల్పించి అన్నమాచార్య ప్రాజెక్ట్ స్థాపించింది. అప్పటినుండి అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులచే గానంచేయబడిన తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనలు ఆంధ్ర ప్రదేశ్‌లోనే కాక, ఆంధ్రేతర రాష్ట్రాలలో కూడా బహుళ ప్రచారం, ప్రాచుర్యం పొందాయి.

అన్నమాచార్య ప్రాజెక్ట్ తాళ్లపాక అన్నమాచార్య, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనల ప్రచారం-పరిశోధన -రికార్డింగ్ శాఖల సమన్వయంతో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులచే వేలకొలదిగా సంగీత సభలు, పరిశోధకులచే సాహితీసమావేశాలు నిర్వహించింది. మరియు తాళ్లపాక కవుల సంకీర్తనలను ఆడియో క్యాసెట్లుగా విడుదలచేసి బహుజనామోదం పొందింది.

తిరుమల తిరుపతి దేవస్థానంచే 1949 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం అన్నమాచార్య వర్ధంతి ఉత్సవాలు, 1978 సంవత్సరం నుండి అన్నమాచార్య జయంతి ఉత్సవాలు జయప్రదంగా నేటికీ నిర్వహింప బడుచున్నవి. మరియు అన్నమాచార్య సంకీర్తనోత్సవాలు కుగ్రామ స్థాయినుండి మహానగరాలస్థాయివరకు జరుగుచున్నాయి. అన్నమాచార్య ప్రాజెక్ట్ వివిధ విశ్వవిద్యాలయాల

సమన్వయంతో తాళ్లపాక కవుల సాహితీ సదస్సులు నిర్వహిస్తున్నది. తిరుమల తిరుపతి దేవస్థానం 1978సం॥ నుండి తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సాహిత్యంపై వివిధ విశ్వవిద్యాలయాల్లో పరిశోధన చేసేవారికి ఉపకారవేతనం ఇచ్చి ప్రోత్సహిస్తున్నది. ఈ ప్రణాళిక క్రింద ఇప్పటివరకు దాదాపు 50 సిద్ధాంతవ్యాసాలు సమర్పింపబడ్డాయి.

తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనలపట్ల నానాటికీ పెరుగుచున్న ప్రజాదరణ, మరియు 1935వ సంవత్సరం నుండి వివిధ దశల్లో ముద్రింపబడిన తాళ్లపాక అన్నమయ్య, తాళ్లపాక పెదతిరుమలయ్య, తాళ్లపాక చినతిరుమలయ్య సంకీర్తనల సంపుటాలు ఏనాడో చెల్లిపోయిన కారణంగా నేడు తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలు సమగ్రంగా పునర్ముద్రించవలసిన ఆవశ్యకత ఏర్పడింది.

పూర్వముద్రణ సంపుటాల్లోని పూర్వపరిష్కర్తల పీఠికలు యథాతథంగా ముద్రింపబడుచున్నాయి. పరిష్కర్తచే పీఠికలో సూచింపబడిన సంపుటాల సంఖ్యలు పూర్వముద్రణకు సంబంధించినవి. తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలు మొదటిసారిగా సమగ్రంగా పునర్ముద్రితమవుతున్నందువల్ల ముద్రణ, పాఠకుల సౌకర్యార్థం క్రమపద్ధతిలో వుండాలనే వుద్దేశ్యంతో పూర్వముద్రణ సంపుటాల సంఖ్యలు మార్చబడినవి. సంపుటాల సంఖ్యల మార్పులు ప్రత్యేకంగా పట్టికలో చూపబడింది.

తిరుమల తిరుపతి దేవస్థానానికి రాగిరేకుల్లో లభించిన తాళ్లపాక కవుల సంకీర్తనలు మొత్తం నేడు ముద్రించబడుచున్నందువల్ల సమగ్రమనే పదం సూచికంగా వాడబడింది.

భక్తిభావ విలసితాలైన తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలను సమగ్రంగా ముద్రించుటకు ఆమోదించిన తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తృత్వమండలి అధ్యక్షులు శ్రీకలిదిండి రామచంద్రరాజుగారికి, మరియు ధర్మకర్తృత్వమండలి సభ్యులకు మా హార్దిక కృతజ్ఞతాంజలి.

ఈ సంపుటాల ముద్రణకు అధికారికమైన ఆమోదాన్ని తెలిపిన తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం.కె.ఆర్.వినాయక్ I.A.S. గారికి కృతజ్ఞతాంజలి.

తాళ్లపాక పదకవుల సంపుటాల పునర్ముద్రణ ప్రణాళికరూపొందించుటలో సహకరించిన శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులు గారికి (తాళ్లపాక వాఙ్మయపరిష్కర్త), విద్వాన్ శ్రీ సింగరాజు సచ్చిదానందంగారికి (విశ్రాంత తెలుగు అధ్యాపకులు, తిరుమల తిరుపతి దేవస్థానాలు) ఆచార్య కె. సర్వోత్తమరావుగారికి (డీన్, హ్యుమానిటీస్ & ఎక్స్‌టెన్షన్ స్టడీస్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి) ఆచార్య ఎం. శ్రీమన్నారాయణమూర్తిగారికి (డైరక్టర్, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాసంస్థ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి) మరియు ఈ సంపుటాల ముద్రణలో సాహిత్యపరంగా నిర్మాణాత్మకమైన సూచనలందించిన డా॥ముదివేడు ప్రభాకరరావు M.A., Ph.D గారికి, (పరిశోధకులు, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయం, తిరుపతి) మా హార్దిక కృతజ్ఞతాంజలులు.

ఈ సంపుటాల ముద్రణలో సాంకేతికపరమైన సహకారాన్ని అందించిన తిరుమల తిరుపతి దేవస్థానముల ముద్రణాధికారి శ్రీ ఎం. లక్ష్మణరావుగారికి, వారి సిబ్బందికి, తి.తి.దే పౌరసంబంధ శాఖాధికారి శ్రీ పి. సుభాన్‌గౌడ్ గారికి కృతజ్ఞతాంజలులు.

డా॥ మేడసాని మోహన్ M.A., Ph.D
డైరక్టర్
అన్నమాచార్య ప్రాజెక్ట్
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

తేది : 10-2-98

# తాళ్లపాక పదకవుల సంకీర్తనల సంపుటాలు

## సంఖ్యా వివరణ పట్టిక - 1998

| సంపుటాలు | మునుపటి సంఖ్య | ఇప్పటి సంఖ్య | సంకీర్తనాచార్యుని పేరు |
|---|---|---|---|
| అధ్యాత్మ సంకీర్తనలు | 1 | 1 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| అధ్యాత్మ సంకీర్తనలు | 2 | 2 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| అధ్యాత్మ సంకీర్తనలు | 3 | 3 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| అధ్యాత్మ సంకీర్తనలు | 10+11(1,2భాగాలు) | 4 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 12 | 5 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 4 | 6 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 13 | 7 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 14 | 8 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 15 | 9 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| అధ్యాత్మ, శృంగార సంకీర్తనలు | 16 | 10 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 17 | 11 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 18 | 12 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 19 | 13 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 20 | 14 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| అధ్యాత్మ సంకీర్తనలు | 21 | 15 | తాళ్లపాక పెదతిరుమలాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 22 | 16 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 23 | 17 | తాళ్లపాక పెదతిరుమలాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 24 | 18 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 25 | 19 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 26 | 20 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 27 | 21 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 28 | 22 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 29 | 23 | తాళ్లపాక అన్నమాచార్యులు |

| | | | |
|---|---|---|---|
| శృంగార సంకీర్తనలు | 30 | 24 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 31 | 25 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 32 | 26 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| *శృంగార సంకీర్తనలు | 33 | 27 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| *శృంగార సంకీర్తనలు | 34 | 28 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| *శృంగార సంకీర్తనలు | 35 | 29 | తాళ్లపాక అన్నమాచార్యులు |

* తాళ్లపాక పదసాహిత్యం మొదటిసారిగా సమగ్రంగా పునర్ముద్రణచేయబడుచున్నది. ఈ సందర్భంగా సంకీర్తనల సంపుటాల సంఖ్యలు క్రమపద్ధతిలో ఉండాలనే వుద్దేశ్యంతో మార్పులు చేయబడి, పై పట్టికలో చూపబడినవి. పై పట్టికలోని మునుపటి సంఖ్య వరుసలో సూచింపబడిన 33, 34, 35 సంపుటాలు ఇంతవరకు ముద్రింపబడలేదు. ఇప్పుడు ప్రథమంగా ప్రచురింపబడుతున్నాయి. అయినప్పటికి ప్రస్తుతం 1998 సం॥లో క్రొత్తగా 1వ సంపుటం నుండి ఇవ్వబడిన క్రమ సంఖ్యలు ఈ ప్రథమ ముద్రణ సంపుటాలకు చేర్చబడినది. ఈ మార్పును సహృదయ పాఠకులు గమనించగలరు.

శ్రీ

# పీఠిక

ఇది శ్రీ తాళ్ళపాక వారి సంపుటములలో 14వది. మొదటిది తాళ్ళపాకవారి చిల్లరకృతులు, రెండవది అధ్యాత్మసంకీర్తనలు, మూడు, నాలుగు శృంగారసంకీర్తనలు. ఐదునుండి పండ్రెండువరకు అధ్యాత్మ సంకీర్తనలు, పదమూడు శృంగార సంకీర్తనలు. పదునాల్గవదియైన యిదిగూడ శృంగార సంకీర్తనలు. ఇప్పటికి ప్రకటింపఁబడిన శృంగార సంకీర్తనల సంపుటములలో నాల్గవదిది.

శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులవారి అధ్యాత్మ సంకీర్తనలు పూర్తిగా ముద్రణకెక్కినవి. పెదతిరుమలాచార్య, చినతిరుమలాచార్యుల అధ్యాత్మసంకీర్తనలు ముద్రణకెక్కవలసియున్నవి.

నేటికి లభ్యమైన అన్నమయ్య శృంగారపదములసంఖ్య సుమారు 12 వేలు. అనగా 2002 రేకులు. ఇందులో నేటితో ముద్రణకెక్కిన రేకులసంఖ్య 250. కాగా మిగిలిన రేకులు 1752. పెదతిరుమలయ్య, చినతిరుమలయ్యలవి కూడా కొన్ని రేకులు ముద్రణకెక్కవలసియున్నవి.

అహోబలమునుండి సేకరించినరేకులలోనివి, నిడురేకులలోనివి (యివి తిరుపతిలోనివే), శ్రీ తాళ్ళపాక శేషాచార్యులవారి ప్రతినుండి, తంజావూరి సరస్వతీమహలులోని ప్రతినుండి శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయమువారు వ్రాయించుకొన్న ప్రతులలోనివి సరిచూచి యిప్పటి రేకులలో కానరాని సంకీర్తనలు ముద్రింపవలసియున్నవి.

350వ రేకులోని శోకవరాళిరాగముతోగల "ఓహోరాకాసులారా" అన్న కీర్తన 11 వ సంపుటమున 295 వ కీర్తనగా 198 వ పుటలో శ్రీ అన్నమాచార్యులదిగా ప్రకటింపబడినది. అదేకీర్తన గౌళరాగముతో కొలది పాఠభేదములతో పెదతిరుమలాచార్యుల అధ్యాత్మసంకీర్తనల 24 వ రేకులో 6 వ పాటగా కలదు. ఈ కీర్తన 2 వ సంపుటము 98 వ పుటలో అన్నమాచార్యులదిగా పరిష్కర్తలు ప్రకటించిరి. ఈ కీర్తన యెవరిదో గుర్తింపవలెను. ఇట్టికీర్తనలెన్ని కలసియున్నవో.

తాళ్ళపాకవారి పై కీర్తన నేటికీ కొలది పాఠభేదములతో ధనుర్మాసపురోజులలో తెల్లవారుజామున తిరుపతిలోని భజనపరులు పాడుచున్నారు. ఎన్ని కీర్తనలు యీ విధముగా తాళ్ళపాకవారివిగా గుర్తింపరాక దేశంలో ప్రచారములోనున్నవో గుర్తింపవలసియున్నవి. నేటికీ తంజావూరు వగైరా ప్రాంతములలో తాళ్ళపాకవారి కీర్తనలు భజనపద్ధతిని పాడుదురట.

పూజ్యులు అస్మద్గురుదేవులు. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి సంకల్పము యీరేకులన్నీ ముద్రణకెక్కి వెలుగుమొగముచూడవలెనని. వారు వేసిన పునాదిమీదుగా, వారిచ్చిన సలహాలను పురస్కరించుకొని యీ సంకీర్తనల పరిష్కరణము సాగుచున్నది. వారి సంకల్పము నెరవేర్చుభారము తిరుమల తిరుపతి దేవస్థానపుటధికారులది, శ్రీ వెంకటేశ్వరునిది.

ఏడుకొండలవానికి అంకితమైన ఈ సంకీర్తనల ముద్రణవిషయమున శ్రద్ధాభక్తులు చూపుచున్న దేవస్థానం ధర్మకర్తలసంఘమువారికి, అందులోను ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివు ఆఫీసరు వారైన శ్రీ చెలికాని అన్నారావు గారికి సంకీర్తనల ముద్రణమున యితోధికమైన భక్తిశ్రద్ధలను, ఆయురారోగ్యములను ఒసగవలయునని ఏడుకొండలవానిని వేడుచున్నాను.

త్వరితగతిని పరిష్కరణము, ముద్రణము సాగినందున కొన్ని దోషములు దొర్లియుండవచ్చును. సహృదయులు మన్నింతురుగాక.

తిరుమల తిరుపతి దేవస్థానం ముద్రణాలయమువారు సకాలమునకు ముద్రణము చేసి యిచ్చినందులకు కృతజ్ఞత తెలుపుచున్నాను.

తిరుపతి
12-3-61

అర్చకం ఉదయగిరి శ్రీనివాసాచార్యులు,
తెలుగు పండితుడు,
శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ పాఠ్యపరిశోధనాలయము.

శ్రీ

శుభమస్తు

శ్రీమతే రామానుజాయ నమః

# శ్రీ తా ళ్ళ పా క

# అన్నమాచార్యుల శృంగార సంకీర్తనలు

[స్వస్తి శ్రీ జయాభ్యుదయ శాలివాహనశకవరుషంబులు ౧౩౪౬ అగు నేఁటి క్రోధి సంవత్సరమందు తాళ్ళపాకఅన్నమాచార్యులు అవతరించిన పదారుయేండ్లకు తిరువేంగళనాథుఁడు ప్రత్యక్షమైతేను అది మొదలుగాను శాలివాహనశకవరుషంబులు ౧౪౨౪ అగు నేఁటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బహుళ ౧౨ నిరుధానకు[1] తిరువేంగళనాథునిమీఁదను అంకితముగాను తాళ్ళపాక అన్నమాచార్యులు విన్నపము చేసిన శృంగార సంకీర్తనలు.][2]

201-వ రేకు. మధ్యమావతి

తెగని పనులకు నింతేసి యాలే
మొగమోటతోడివి మోహములెల్లను ॥ పల్లవి ॥

అలిగిన విభుఁడు నిన్నట్టె వేడుకొనవచ్చె
చలమో ఫలమో సతి నీకు
వెలలేని కోపములు వేగినంతాఁ జేసినాను
కలయక మానేరా కాఁకలెల్లఁ దీరను ॥ తెగని ॥

తతి మాటాడనివాఁడు తానే సరసములాడీ
వ్రతమో యితవో వనిత నీకు
మతకాన మీరెంత మారుమోములై యుండిన
రతిఁ గూడకుండేరా రచనలతోడను ॥ తెగని ॥

---

1. ఈ శబ్దము అపరిచితము. శ్రీ ప్రభాకరశాస్త్రిగారు 'నిరో ధానకు? తిరో ధానకు?' అని సందేహముతో పాఠము సూచించిరి. 'సరిగా' అను వర్థమున ప్రయోగించినట్లున్నది. ఇది యింకను అన్వేషణీయము. 2. ఈ వచనము మొదటి రేకునమాత్రమే గలదు.

యేదోవున్న శ్రీవెంకటేశుఁడే యింటికి వచ్చె
అదికో వాడికో అంగన నీకు
పాడి పంతములతోడ బలుములెంత చూపిన
పీడెమిచ్చి కూడితిరి వేరులయ్యేరా. ॥ తెగని ॥ 1

హిందోళ వసంతం

తనమాటే నిజము తా బొంకినా
తనువంటినంతలోనే తాపమారీనా ॥ పల్లవి ॥

తప్పక చూచినవాఁడు తలవంచుకొననేలే
నెప్పుదాఁక గురులేసి నేఁ గాననీనా
అప్పటి నే నొలయఁగ నాయములంటీ తాను
కొప్పుజారినంతలోనే కోపమారీనా ॥ తగిన ॥

తగులనాడినవాఁడు తప్పుదిద్దుకొననేలే
నిగిడి మేడెము చొచ్చి నేఁ గాననీనా
జిగి నామొగమోటకు చేతులు చాఁచీ తాను
గగురుపొడిచితేనే కాఁకలారీనా ॥ తగిన ॥

మచ్చికె చేసినవాఁడు మంకులు నెరపనేలే
నెచ్చెలి సాకిరివెట్టి నేఁ గాననీనా
అచ్చపు శ్రీ వెంకటేశుఁడన్నిటాను నన్ను నేలె
రచ్చకెక్కనీక తాను రాకుండీనా. ॥ తగిన ॥ 2

నారణి

ఏల బుద్దులు చెప్పేరే యింతలో నాకు
మేలిమి విభునితోడ మేకులేలే ॥ పల్లవి ॥

తన మాటలు చెల్లించి తగవులనే చెల్లించి (?)
చనవే చేకొందుఁగాక జగడాలేలే

పెనఁగినట్టే పెనఁగి ప్రియములలో మునిఁగి
మనసు దెలిసేఁ గాక మరియాలే ॥ ఏల ॥

మాటలెల్లా నూఁకొని మచ్చికెల్లాఁ జేకొని
పాటలు పాడుదుఁ గాక పదరనేలే
కాటుకకన్నులఁ జూచి కందువవేళలు గాచి
చాటి చెప్పేఁగాక యిఁక జాగులేలే ॥ ఏల ॥

కరఁగినట్టే కరఁగి కరతలెల్లా మొరఁగి
సిరులఁ గూడుదుఁ గాక చింతలేలే
యిరవై శ్రీ వెంకటేశుఁడెనసెఁ దానే నన్ను
తొరలించుకొందుఁ గాక తోయనేలే. ॥ ఏల ॥ 3

## వరాళి

ఇంట గెలిచి కా నీవు యిఁక రచ్చ గెలిచేది
వెంటనే ఆనతీరాదా వినవలె నేను ॥ పల్లవి ॥

మాయలెంత సేసినాను మచ్చికెంత పూసినాను
ఆయెడ నావలె విన్నునాపె నమ్మీనా
కాయపు నీ ఘాతలివి కందువ మచ్చములివి
యేయింత సేసినవంటే యేమనేవు నీవు ॥ ఇంట ॥

కల్లలెన్ని ఆడినాను కదిసెంత గూడినాను
యిల్లదె నావలెనాపె యియ్యకొనీనా
తెల్లనికన్నులతేట దిష్టమైన యాచెమట
చెల్లఁబెట్టుకొని యాపె చింతవాపఁ గలవా (దా ?) ॥ ఇంట ॥

నెమ్మినెంత పొగడినా నీకు నీకే పొగడినా (?)
రమ్మని నావలెనాపె రతిఁ గూడీనా
యెమ్మెల శ్రీవెంకటేశ యెనసితివిటు నన్ను
సమ్మతించనాడనెట్టు సరస మాడేవు. ॥ ఇంట ॥ 4

## మాళవిగౌళ

ఏలాతని దూరేవే యింకా నీవు
ఆలీలఁ బుణ్యఫలములవి నీకే వలదా ॥ పల్లవి ॥

గుట్టుతోడ నీమోవి గురుతు సేసినాఁడింతే
తిట్టకువే రమణుని తెరవ నీవు
వట్టిమాటలిగిరించు వనిత నీమాట వింటే
నెట్టన ఆగుణములు నీకు నీకే వలదా ॥ ఏలా ॥

రేసుల నీచేతులను రెట్టింపుసేయఁగనేలే
ఆసల సాధించకువే ఆతని నీవు
వాసికిఁ బూవకపూచు వనిత నీచేఁతలకు
బాసల నీయందే అవి పతి చూపవలదా ॥ ఏలా ॥

ముంచి వొత్తిన చన్నుల ముద్రలు వొత్తినాఁడింతే
అంచల శ్రీవేంకటేశునకు నీవు
యెంచనీతనిఁ గూడితెందైనాఁ గావక కాచు
నించి నీజాణతనాలు నీమీఁదనే వలదా, ॥ ఏలా ॥ 5

## శ్రీరాగం

పదరుదురా యిటు పైపైనే
అదన నీకు మోహపు వాఁడతఁడు ॥ పల్లవి ॥

చెలువుఁడు నీకటు సేసిన బాసలు
తలఁచుకొనఁగదవె తరుణీ
అలుగక ములుగక ఆతనిగుణములు
తెలుసుకొనఁగదవె దినదినములను ॥ పదరు ॥

అంతరంగమున నాడిన మాటలు
చింతించుకొనవె చెలియా

పంతములాడక పలుమరుఁ గొసరక
పొంతనె కనుకో పూఁటకుఁ బూఁట ॥ పదరు ॥

శ్రీవెంకటపతి చెనకిన చెనకులు
భావించి చూడవె పడఁతీ
యీవిభుడె కలసె నీఁక నేమిననక
ఆవటించు ముదమడుగడుగుకును. ॥ పదరు ॥ 6

202-వ రేకు. శ్రీరాగం

రచనలనిన్నిట రసికుఁడవు
యిచట విన్నపంబిదె సేసెదను ॥ పల్లవి ॥

పలుకుల చిలుకల పాటకోవిలల
పిలుచులుగా చెలి పెంచెనదే
అలుగకుమీ నీవందుకు రమణుఁడ
కల సహజమె యిది కసరులు గావు ॥ రచన ॥

చనుజక్కవలను సతి నెరులయలుల
ఘనముగ మూఁకలు గట్టించె
మొనలుచూపె మోపుగట్టైనవి
ననిచి వేసరకు నాథుఁడవు ॥ రచన ॥

నడపుల హంసల నయనచాతకముల
పడఁతి శ్రీ వేంకటపతి పొదిగె
నిడువులఁ గూడుచు నిన్నునోఁకించెనవి
జడియకుమీ నీచనవులె మెరసి. ॥ రచన ॥ 7

నాదరామక్రియ

వింత వింత సతులాల వినరమ్మా
తొంతలేదు మీకెల్లా నిదెచాలు నుండి ॥ పల్లవి ॥

చనవేమెరతుఁగాని చలము సాధింపనోప
    చెనకీనంటా నేల చేయి వట్టీనే
కనుసన్న మెలఁగేటి కాంతను వాకీపాటి
    కొనగోరుదాఁకించిన కొమ్మలకేపాటో ॥ వింత ॥

యిచ్చకమాడుదుఁగాని యీసడించ నెన్నఁడును
    తుచ్చమాడకుండా నాన తూరిపెట్టీనే
మచ్చికైన సతిని నామాటలకే యింతనేసె
    హెచ్చి తన్నుఁ దిట్టేవారినెంత నేసునో ॥ వింత ॥

గక్కనఁ గూడితిఁగాని కాఁకలు నేయనెప్పుడు
    వెక్కసించీఁ జన్నులంటా వేల మొ(నొ?)క్కీనే
వొక్కటైన నాతో నవ్వీ వూరకే శ్రీవెంకటేశుఁ
    డిక్కువలనున్నవారినెంత నవ్వునో. ॥ వింత ॥ 8

## రామక్రియ

నీకంకణము గట్టినట్టి నెలఁత నేను
    ఆ కంటు దీరుచవయ్యా అపరాధి నేను ॥ పల్లవి ॥

వెలఁదులు విన్నాడఁగా వింటిని నేను
    అలిగి పాసిన విరహపువేళల
    పలికి వారిఁ దిట్టని పాపజాతిదాన నేను
    యెలమి నన్నప్పటి నీవేల మెచ్చేవయ్యా ॥ నీకంక ॥

మచ్చికై నీవిందుండఁగా మాయింటనే వుంటి నేను
    రచ్చఁ జెలులు పంతాన రాని[illegible]
    యిచ్చగించి వుండినట్టి యెడ్డగుణము సతిని
    వచ్చిగా నాకేల నీవు బాఁతిపడేవయ్యా ॥ నీకంక ॥

నీవు గాఁగలించుకోఁగా నివ్వెరగుతోనుండితి
    ఆవేళ నన్నెచ్చరించరైరి చెలులు

కావిరి నూరకుండిన కడుమత్తురాలను నేను
శ్రీవెంకటేశ వన్నెల చెక్కునొక్కవయ్యా. ॥ నీకంక ॥ 9

## దేసాళం

చూతువురావయ్యా సుదతికాఁపురము
యీతలనిదె నీయింటిలోనను ॥ పల్లవి ॥

తీపు మోవిలోని తేనెలు గరఁచీ
చూపులకాఁకల చురుకులను
దాపగు చెక్కుటద్దములు దోమీ
పూపల నవ్వుగప్పురానను ॥ చూతు ॥

పులకబియ్యాలఁ బొంగలివెట్టీ
చలి వలపుల చన్నులను
వొలపునెరుల పోరులు వాపీ
ములువాఁడి గోళ్ళ ముచ్చటను ॥ చూతు ॥

మొనపి సిగ్గులను ముగ్గులు వెట్టీ
చెనకేటి చెక్కుచేతులను
యెనసె శ్రీవెంకటేశ విన్ననాపె
కని నీవు రాఁగాఁ గాఁగిటను. ॥చూతు॥ 10

## మాళవిగౌళ

ఏల నన్ను దూరేవే యేమనేవే నన్నును
మేలు మేలని యెప్పుడు మెచ్చవే నీవు ॥ పల్లవి ॥

వేనలు వానిసుద్దులు చెప్పవే నీవెందాఁక
వీనులు చల్లఁగ నాఁడే వింటినే నేను
తానె యిందు విచ్చేసితే తరవాతిపనులకు
ఐనట్లాఁ దోఁచినమాటాడేనే నేను ॥ ఏల ॥

సూటిగాఁ గమ్మటినేల చూచేవే యాతవిదిక్కు
కాటుకకన్నులఁ దొల్లే కంటినే నేను
పాటించి తానిప్పుడు నాపానుపుపైఁ గూచుండితే
చీటికి మాటికి సేవ సేసేనే నేను ॥ ఏల ॥

వొడఁబరిచి మమ్మేల వొక్కటి సేసేవే నీవు
కదు వేడుకనప్పుడే కలసితిమే
అదరి శ్రీ వెంకటేశుఁడాయములు నన్నంటితే
చిదుముడిగురులుగాఁ జెనకేనే నేను. ॥ ఏల ॥ 11

కన్నడగౌళ

ఇంకా విన వేడుకయ్యీనేమంటివి
బొంకకుమీ నాతోనాపెపొందులకేమంటివి ॥ పల్లవి ॥

తొయ్యలి నిన్నొకమాటు తొంగి చూచెనేమంటివి
యియ్యెడకుఁ దానె వచ్చెనేమంటివి
వయ్యద జారఁగ నిల్చె భ్రమయించ నేమంటివి
అయ్యఅసాదలు వెట్టీనందుకు నేమంటివి ॥ ఇంకా ॥

నవ్వుతా నిన్నుమెచ్చిన నాటకానకేమంటివి
యివ్వల నీకు మొక్కితే నేమంటివి
రవ్వగానాపె వుండిన రాజసానకేమంటివి
పవ్వళించి పొలసిన పనికినేమంటివి ॥ ఇంకా ॥

వెలఁది నిన్నుఁగూడితే వేడుకతోనేమంటివి
యెలమి శ్రీవెంకటేశ యింకేమంటివి
కొలఁది మీరఁగ నన్నుఁ గూడితి వింతలోననే
తెలిసితి నీగుట్టెల్లా తిరుగనేమంటివి. ॥ ఇంకా ॥ 12

203-వ రేకు శంకరాభరణం

ఆడమె యింకనేమీ నొఁగాదనుచుఁ దన్ను
నూడుఁబాడు దిద్దేవాఁడు నుద్దులిన్ని నేరఁడా ॥ పల్లవి ॥

పెక్కులు నేర్చినతఁడు బెంబాడిచేఁతలతఁడు
దిక్కులఁ దననేరాలు దిద్దుకోలేఁడా
చక్కని పదారువేలు సతులఁ దెచ్చినతఁడు
పక్కన మావంటివారి భ్రమయించనోపఁడా ॥ ఆడ ॥

రాతిరిపనులాతఁడు రవ్వలకెక్కినతఁడు
భీతిలేక ఆనలెల్లాఁ బెట్టుకోలేఁడా
ఈతల రుక్మిణీదేవి నెత్తుక తెచ్చినతఁడు
చేతులు మాపైఁ జాఁచి చెనకక మానునా ॥ ఆడ ॥

దేవర దానైనతఁడు దిమ్మరివిద్యలతఁడు
యీవేళ నాకోరిక యీడేర్చలేఁడా
శ్రీ వెంకటేశుఁ డితఁడు చేరి నన్నునిటు గూడె
వేవేలు మన్ననలచే వెలయించుటరుదా. ॥ ఆడ ॥ 13

బౌళి

ఏమి నేసేరో తాము యిద్దరమూనేకము
కామించి తామెంత నన్ను గరిశించేరు ॥ పల్లవి ॥

అప్పుడు నీవును నేను నాడుకొన్న మాటలే
చెప్పుమనుచును సారెఁ జెలులనేరు
చిప్పిల సరికిబేసిఁ జెనకిన చెనకులే
చొప్పులెత్తి తమకెల్లాఁ జూపుమనేరు ॥ ఏమి ॥

నంటున మనమిక్కడ నవ్వినట్టి నవ్వులే
వొంటినుండి యీడనాతోనూహించేరు
జంటలఁ జెల్లించుకొన్న సరసపు చనవులే
వెంటవెంట వచ్చి వచ్చి వెలుచుకొనేరు ॥ ఏమి ॥

వాడికెనొండొరులము వలచిన వలపులే
కోడి మెరుకలువేసికొన వచ్చేరు

యీడనె శ్రీవెంకటేశ యెనసితి మింతలోనే
వీడ్కెమిచ్చేమని యిట్టే వేగిరించేరు. ॥ ఏమి ॥ 14

## శ్రీరాగం

ఇంతలోనేమేమి వుట్టునోయింతికి నీవలపుల
చింతదీర విచ్చేసి చిత్తగించవయ్యా ॥ పల్లవి ॥

ఆసల నలపువుట్టెనంగన కించుకించుక
వేసటనెదురు చూచి వెరగువుట్టె
పాసిన తమకమునఁ బరాకులెల్లాఁ బుట్టె
నేసేటి నావిన్నపాలు చిత్తగించవయ్యా ॥ ఇంత ॥

చెక్కులఁ జెమటవుట్టె చింతతోడ సిగ్గులను
నెక్కొని రానికోపాన నిట్టూర్పు వుట్టె
వెక్కసపు నీగుణాలు వినివేడుకలు వుట్టె
చిక్కెను నీపాలనిదె చిత్తగించవయ్యా ॥ ఇంత ॥

నెలవుల నవ్వువుట్టె చేరువకు నీవు రాఁగా
కలసిన నీకాఁగిట గర్వము వుట్టె
యెలమి శ్రీవెంకటేశ యిన్నిటా ధైర్యము వుట్టె
చిలుకుఁజెలువములు చిత్తగించవయ్యా. ॥ ఇంత ॥ 15

## కాంభోధి

దవ్వుల విరహమోవ దగ్గరి గుట్టును నేర
పువ్వువంటిది నామతి బుద్ధులికఁ జెప్పరే ॥ పల్లవి ॥

తమకించి పొదిగితే తరితీపు చాలదు
జమళి సిగ్గులైతే చవిలేదు
తెమలని వొరపైతే తేఁకువలు మెరయవు
భ్రమసి వుందాన నింకఁ బతితో నేమందునే ॥ దవ్వు ॥

పక్కన నే నవ్వితేను పంతానకు వెలితయ్యా
లక్కవలెఁ గరఁగితే లావు చాలదు
వెక్కసానఁ బెనఁగితే వేసటలు గనమాను
యెక్కడనున్నదో మేను యిట్లానుందాననే ॥ దవ్వ ॥

తొలుత నేఁ జెనకితే దొమ్మలయ్యీఁ జేఁతలు
తలవంచుకుండితే దంటనందురు
కలసెను శ్రీవెంకట ఘనుఁడింతలో నన్ను
నెలకొంటి సంతసాన నేరుపులింకెట్టివే. ॥ దవ్వ ॥ 16

కేదారగౌళ

విన్నవించనేమున్నది వేగినంతాను
యిన్నిటా నీసొమ్ము నేను యీడేర్తువు గాక ॥ పల్లవి ॥

యెదురు చూచితి నీకు నింతులచేఁ జెప్పింపితి
వెదకితి నీవుండేటి విడిదలను
చెదరని వలపులు చిమిడితేఁ గొరయౌనా
పదను దప్పకుండాను పాలింతువుగాక ॥ విన్న ॥

పట్టితి వ్రతము నీకు పైపైఁ దమకించితిని
బెట్టి పేరుకొని నిన్నుఁ బిలచితిని
వెట్టిగాని మనసిది వేఁచితేను చవియౌనా
యిట్టే నసివాడకుండానేలుదువుగాక ॥ విన్న ॥

వేళలు గాచితి నీకు వేగించితి నిందాఁక
మూలమైనదేవరకు మొక్కుకొంటిని
యీలీల శ్రీవెంకటేశ యిటు నన్నుఁ గూడితివి
బాలకి నన్నిట్టే చేపట్టుదువు గాక. ॥ విన్న ॥ 17

సామంతం

కక్కసించఁ బనిలేదు కడనున్నవారికెల్లా
చక్కని నీవలపులే సాదింతువెపుడు ॥ పల్లవి ॥

చనువుగలవారిది చక్కనిమాట
వినవలసితే నీవు వింటివప్పుడే
మనసువచ్చినవారి మనవులెల్లా
కనుసన్నలోననే కైకొందువపుడే ॥ చక్క ॥

చెల్లుబడిగలవారు చేసినచేఁత
చెల్లఁబెట్ట వలసితేఁ జెల్లింతువు
వుల్లమువచ్చినవారి వూడిగాలెల్లా
మెల్లనే యేపాటైనా మెత్తువు నీవు ॥ చక్క ॥

అంది పొందినట్టివారి యాసలెల్లా
యెందునున్నానొనగూర్చి యీదేర్తువు
కందువ శ్రీవెంకటేశ కలసితివి
ముందె నన్ను మెచ్చితివి ముచ్చటతోనపుడు. ॥చక్క॥ 18

204-వ రేకు సాళంగనాట

మనసుకుఁ గమ్మటి నీమనసే తారుకాణ
వెనక ముందరనవి విచ్చిచెప్పరాదు ॥ పల్లవి ॥

సతి నీతో విన్నవించే జవ్వనపుఁగతలెల్ల
సతమై కొననాలికెఁ జదివితివి
యితరులేమీ నెఱఁగరిద్దరును నవ్వుకోఁగా
వితగాని మీపనులు వెల్లవిరులాయను ॥ మన ॥

సుదతి నీకునొసఁగే సోబనపక్షంతలు
అదన నీవు మీఁజేతనందుకొంటివి
అదె పెండ్లిపేరటాననాపె నీవుఁ బెనఁగఁగ
పదిలపు మీగుట్టు బట్టబయలాయను ॥ మన ॥

కలికి సూడిదవట్టే కమలపు మొగ్గలను
వాలిసి నీవురమున నొత్తుకొంటివి

సొలసి శ్రీవేంకటేశ చూచేటి మీచూపులను
తెలిసి మీరతులేల్ల తేటలెల్లమాయను. ॥ మన ॥ 19

పాడి

కాంత నీనందిమోహము గానవచ్చెను
చింతదీర బుజ్జగించి చిత్తగించరాదా ॥ పల్లవి ॥

మొగమునఁ గళదేరె మోవిపైకి నవ్వువచ్చె
మగువ నీతోనేమని మాట చెప్పెనో
సగటున నటునిటు పరాకులేల నేనేవు
తగు విన్నపములవధరించరాదా ॥ కాంత ॥

కన్నులఁ దేటలువారె కాయమెల్లాఁ బులకించె
కన్నె నీతోనిఁకనేమి సన్నసేసెనో
చిన్నితేఁతసిగ్గులను శిరనేల వంచేవు
వన్నెల నేకతాన కవసరమీరాదా ॥ కాంత ॥

నిలువెల్లఁ జెమరించె నిట్టూరుపులు రేఁగె
కలికి నిన్నెటువలెఁ గాఁగిలించెనో
అలమి శ్రీవేంకటేశ అట్టె నీవు గూడితివి
మలసి యిటువలెనే మన్నించరాదా. ॥ కాంత ॥ 20

శ్రీరాగం

ఎదమాటలిఁకనేల యెందాఁకాను
విడువరాని బాసలు వెంట వచ్చీనయ్యా ॥ పల్లవి ॥

పడఁతి పయ్యదలోని పాలిండ్లు నీకునిచ్చె
విడిదల నేసెనిందు విచ్చాయవయ్యా
వుడివోని వలపుల వులుపా వట్టినదిదె
వెడఁగుఁదనాలేఁటికి విచ్చేయవయ్యా ॥ ఎద ॥

కందువ తేనెల మోవి కలగంపచవులతో
విందులు నీకుఁ బెట్టీ విచ్చేయవయ్యా

కందువమాటలఁ జెప్పి కడునుపచారాలు
విందువుగాని యీడకు విచ్చేయవయ్యా ॥ ఎద ॥

కూడఁగఁ దనమేను చిగురుఁబానుపుగా నీకు
వేడుకఁ బరచెనిదె విచ్చేయవయ్యా
యీడనె శ్రీవెంకటేశ యింతిని గలసితివి
పీడెమిచ్చీనిట్లనే విచ్చేయవయ్యా. ॥ ఎద ॥ 21

మంగళకౌశిక

ఎరఁగరటే ఆతనినెందాఁకనే
తరితీపు సేసేటి మీతగవెందాఁకానే ॥ పల్లవి ॥

ఇక్కడనుండే విభుఁడు యెదురుచూచును నాకు
యిక్కడనే శింగారించే రెందాఁకనే
వెక్కసమై నామాటకు వీనులాలకించునట్టె
చుక్కబొట్టె పెట్టఁబట్టె సూటియెందాఁకనే ॥ ఎరఁగ ॥

సొరిదినింతక (కు?) నా సుద్దులే యడుగుచుండు
యిరవుగఁ గొప్పువెట్టేరెందాఁకనే
మరపి యాతఁడు నన్ను మనసులోఁ దలపోయు
తిరముగ పల్లకి దెచ్చుటెందాఁకనే ॥ ఎరఁగ ॥

మలసి నాకుఁగా లోన మంతనమాడుతానుండు
యెలమిఁదోడుక వచ్చేరెందాఁకనే
కలసితినిట్టె వచ్చి ఘను శ్రీవెంకటేశ్వరుఁ
గొలిచి యిట్టేవుండే గుట్టెందాఁకనే. ॥ఎరఁగ॥ 22

నాదరామక్రియ

వేగిరించనేల నీతో వేమారును
బాగులు నీవెఱఁగనివా బతికించేవాఁడవు ॥ పల్లవి ॥

వన్నెల నీమీఁద నేను వలపెంత చల్లినాను
మన్నించేవాఁడవు నీవె మాఁటిమాఁటికి
విన్నపాలప్పటి నీతో వేగినంతాఁ జేసినాను
సన్నల నీచిత్తమే సమ్మతించేది ॥ వేగి ॥

జవ్వనమదాన నీతో సరసమెంతాడినాను
నవ్వేటివాఁడవు నీవే నానాఁటికి
రవ్వగా నీచెయ్యివట్టి రతికెంత దీసినాను
నివ్వటిల్లఁ గరఁగేది నీదేహమే ॥ వేగి ॥

చెలరేగి నేనెంత సిగ్గులతో మొక్కినాను
కలసేవాఁడవు శ్రీవెంకటేశ నీవే
నిలువునఁ జెమరించె (చి?) నే నిన్ను నెనసితే
కలదెల్ల నీకరుణే కందువైనది. ॥ వేగి ॥ 23

బౌళి

ఇద్దరుఁ దెలుసుకోరే యిన్నిటాఁ జాణలు మీరు
పొద్దునఁ దెర వేసేము పొలఁతుల మిపుడు ॥ పల్లవి ॥

మొలచెనది గదవే మోవినే చిరునగవు
తలఁచిన పని యేదొ తరుణి నీవు
చెలువుఁడంతటిలోనె సిగ్గువడీ నీయెదుట
యెలమిఁ దెలియవు మాకిటమీఁది పనులు ॥ ఇంద ॥

చెమరించెనదిగదే చెలియ నీమేనెల్ల
తమకించిన పనేదొ తగిలి నీవు
జమళినాతఁడందుకు సన్నల మెచ్చెఁ గన్నుల
సమములై తోఁచీ మాకు సంతోసపుఁబనులు ॥ ఇంద ॥

పొడమెనదిగదవే పులకలు నీమేన
జడిగొన్న నీలోని సంతోసమెంతో

అదరి శ్రీవెంకటేశుఁడలమె నిన్నింతలోనే
వుడివోనివాయ మాకు వుద్యోగపుఁబనులు. ॥ ఇంద ॥ 24

205-వ రేకు ఆహిరి

పగవారికైనా నిట్టిపాటు వద్దయ్యా
తెగువలు నీవురాఁగాఁ దిప్పుకొంటిఁ గాని ॥ పల్లవి ॥

నీసుద్దులే ఆడుకొంటా నెలఁతలతోడుత
ఆసలు మతిఁ బెట్టుక అలసితిని
గాసిలినమీఁద కాఁకలు దొట్టించఁగాను
వీసమంత పొద్దైనా వేగించరాదాయ ॥ పగ ॥

చొప్పుగా నీకెదురులు చూచిచూచి వాకిటను
రెప్పల ముయ్యఁగలేక రేసువడితి
వుప్పతిల్లు వలపెల్ల నొక్కమాటె రేఁగఁగాను
నిప్పువంటి తమకము నీఁగఁగ రాదాయను ॥ పగ ॥

కందువకు నీవురాఁగా గక్కనఁ గాఁగిట నించి
యిందుకా శ్రీవెంకటేశ యిట్టె మెచ్చితి
విందుల నీరతులలో వేడుక పిక్కటిల్లఁగా
సందడించి కుచములు సదమదమాయను. ॥ పగ ॥ 25

వరాళి

రెండూ నేరుతువే రమణి నీవు
వెండిపైఁడి వుంగరాలు వేలనే పెట్టితివే ॥ పల్లవి ॥

అంగములు గరఁగఁగా నాతనితో మాటలాడి
యెంగిలినవ్వులు చిందేవేమే నీవు
వెంగెముల లోవలనే విరహపుటెండ గాసె
చెంగట వెన్నెల గొంత నెలవిఁ జూచితివే ॥ రెండూ ॥

కనుఁగవ చూపులను కాంతునిఁ దప్పక చూచి
కొనగోరితాఁకులను గొసరేవే
తనివోక తొలుతను తామెరవిరుల వేసి
వెనకఁ జందురులను వెంటనంపితివే ॥ రండూ ॥

గక్కన శ్రీవెంకటేశుఁ గాఁగిటను లాలించి
వొక్కమాటే చన్నులను వొత్తివిపు ం
తెక్కులను నడురేయి తీగెల గూండ్లు పెట్టి
జక్కవ పులుగులను సారెఁ గూడించే వే. ॥ రండూ ॥ 26

గౌళ

రాఁగా రాఁగా వలపులు రచ్చబడీని
చేఁగదేరి వున్నాఁడవు చెల్లు నీకునిపుడు ॥ పల్లవి ॥

వేసారవు నీపై నే విన్నపాలు వినుటకు
నేనేనంటే యెంతలేదు చెలియకును
యీసుద్దులకే వున్నారమిద్దరికి నడుమను
చేసినట్లు చేయవయ్యా చెల్లు నీకునన్నియు ॥ రాఁగా ॥

తనియవు నవ్వి నవ్వి దగ్గరిన వేడుకల
చెనకఁగ నెంతలేదు చెలియకును
ననుపుల వంకలొత్త నడుమ నేమున్నారము
చినికేవు తరితీపు చెల్లు నీకునీఁకను ॥ రాఁగా ॥

విడువవు నీవిట్టె వెలఁది చెఱఁగు వట్టి
చిడిముడి పడదు యీచెలి యిందుకు
యెడయక శ్రీవెంకటేశ యిట్టె కూడితిరి
చెడదు మావూడిగము చెల్లు నీకునిపుడు. ॥ రాఁగా ॥ 27

మధ్యమావతి

ఏది నాకు బుద్ధి యిఁకనేమి సేతును
యీదెస నీకృప నాపై యిరవై వున్నది ॥ పల్లవి ॥

మందలించి నీతో నేను మాటలాడేనంటేను
యెందునో పరాకు నీకు నేమిసేతును
విందువెట్టి మోవితేనె వెసనీకిచ్చేనంటే
చిందరై నీయధరము చీకాకై వున్నది ॥ ఏది ॥

నవ్వు నవ్వి నీతోను నటనలు సేసేనంటే
యెవ్వలనో జూజమాడే వేమిసేతును
పువ్వువలె నీమేను పొదిగి భోగించేనంటే
చివ్వనఁ బెంజెమటల చిత్తడి మైనున్నది ॥ ఏది ॥

పరవుపై నిన్ను నేను పచ్చిగాఁ జేసేనంటే
యిరవుగా వేడుకొనేవేమి సేతును
గరిమె శ్రీవెంకటేశ కలసితివిటు నన్ను
నిరతపు నీమోహము నిజము నాకైనది. ॥ ఏది ॥ 28

## శుద్ధవసంతం

ఇచ్చగించి నవ్వు నవ్వే వేమనేవయ్యా
యెచ్చుకుందు లేదు మీలోనిఁకనానతీవయ్యా ॥ పల్లవి ॥

యిందుముఖి నీకు మొక్కి యిచ్చెనిదివో కానికె
అందుకు నీవేమనేవు ఆనతీవయ్యా
చెంది నీతో సిగ్గువడి చేరువ నిలుచున్నది
యెందాఁకా వట్టిజోలి యిఁకనానతీవయ్యా ॥ ఇచ్చ ॥

కన్నులఁ దప్పక చూచి కంబము వట్టుకున్నది
అన్నినాయ నీతలఁపు ఆనతీవయ్యా
సన్నలు మాకుఁ జేసీ సంగడికిఁ దెమ్మనుచు
యెన్నరాదు తమకము యిఁకనానతీవయ్యా ॥ ఇచ్చ ॥

యేకశయ్యమీఁదనుండి యెడమాటలాడించీ
ఆకతలవి యెట్టివో ఆనతీవయ్యా

కైకొని శ్రీవెంకటేశ కాంతనిట్టెకూడితివి
యేకాలముఁ బాయమని యిఁకనానతీవయ్యా. ॥ ఇచ్చ ॥ 29

## భైరవి

కంటిమి వింటిమి నీకతలు నేఁడు
నంటుననే ఆసలు సొనలఁ బట్టేవా ॥ పల్లవి ॥

కన్నులనే సొలసేవు కాఁకలనే అలసేవు
కన్నెరో నీకాతనికి కలదా పొందు
నన్నునేల మొరఁగేవు నాకునేల దాఁచేవు
సన్నలనే వలపులు చవిగొనేవా ॥ కంటి ॥

నెలవులనే నవ్వేవు చెక్కులు చెమరించేవు
మలసి మీయిద్దరికి మాటలందెనా
చెలఁగి యేల బొంకేవు సిగ్గులేల పెంచేవు
వెలినుండే గతులెల్లా వెలసేసేవా ॥ కంటి ॥

భావములనె చొక్కేవు పైపైఁబులకించేవు
శ్రీవెంకటేశ్వరు మేలు చేకూడెనా
పూవువలెఁ బొదిగేవు బుసకొట్టే వింతలోనె
యీవిధాన నేమిమ్మ యెనయించనేరనా. ॥ కంటి ॥ 30

!06–వరేకు

## ముఖారి

ఇంత యేఁతురా సతులనెందాఁకాను
యెంతవడికెంతవడి యిప్పుడా నీవలపు ॥ పల్లవి ॥

మాటలకు తుదలేదు మనసుకు గురిలేదు
యేఁటికి మమ్ము బోదించేవెందాఁకాను
కాటుకకన్నుల నీరుగ్రమ్మ నెదురుచూచితి
యీటులేక బుజ్జగించేవిప్పుడా నీవలపు ॥ ఇంత ॥

నవ్వులకు గుట్టులేదు నంటునకు వెలలేదు
యివ్వలనేఁటికి యానలెందాఁకాను
చివ్వన నిట్టూర్పురేఁగ చెక్కునఁ జేయి వెట్టితి
వె(నె?)వ్వరి సాకిరివేట్టేవిప్పుడా నీవలపు ॥ ఇంత ॥

ఆసలకు తనివి లేదాయాలకు సిగ్గులేదు
యేసేవు చూపుల యమ్ములెందాఁకాను
నేసవెట్టి కూడేవి శ్రీవెంకటేశ్వర నేఁడు
యీసుదీరఁ గరుణించేవిప్పుడా నీవలపు. ॥ ఇంత ॥ 31

బౌళి

నేయవయ్య నీవు నీచిత్తము వచ్చినట్లల్లాను
యీయెడ నీమతకమెట్టుగాఁగలదో ॥ పల్లవి ॥

నగవులే తరచాయ నాకు నీకునేపొద్దు
పగటులే పైఁదమీఁదఁ బాయకున్నవి
మొగముచూపులే కడు ముంచుకొనునేపొద్దు
యెగసక్యాలిఁక పైఁదనెట్టుగాఁగలదో ॥ నేయ ॥

ముచ్చటలే గనమాయ మోహములనిద్దరికి
రచ్చలఁ బడెను లోలో రతులెల్లాను
పచ్చిదేరెఁ బంతములు పైపై సరసమాడఁగా
యెచ్చరికలిటమీఁదనేమిగాఁగలదో ॥ నేయ ॥

యేకతాలు సమకూడెనియ్యకోళ్ళమనకు
వాకులు పోకులు వొక వావి గూడెను
చేకొని శ్రీ వెంకటేశ జిగినన్నుఁ గూడితివి
యీకడ మేలుకు మేలులెంతేసి కాఁగలదో. ॥ నేయ ॥ 32

ఆహిరి

ఇంకనేడ సుద్దులు నవ్వరెందుకును దిక్కు-
బింకమున నీకే మొరపెట్టుతింతే (ట్టుడిం?) కాక ॥ పల్లవి ॥

ఁ సకొలిపి నీవు అన్నిటాను వలతిర్గది
పాసి వుండితే మనసు పట్టవశ్శునా
నేసవెట్టి పెండ్లాడి చేతికి లోనై
వేసరుకొంటే నాదెస విన్నవించవచ్చునా ॥ ఇంక ॥

పెంచి పెద్దరికమిచ్చి పిలువక సతులలో
కొంచెపరచితేనంత గోడు గలదా
మంచముమీఁదికిఁ దీసి మన్నించి అంతలోనే
కొంచించి నిద్రవోఁబోతే కొల దాఁకదా ॥ ఇంక ॥

కాఁగలించనప్పణిచ్చి కడుఁ జన్నుల నొత్తితే
లోఁగేవు నవ్వరా నిన్ను లోకులెల్లాను
యేఁగి వచ్చి శ్రీవెంకటేశ నన్నుఁ గూడితివి
చేఁగదేర మెచ్చితేను చెవి సోఁకెనా. ॥ ఇంక ॥ 33

## సామంతం

కోరి నీకు నీయందే గుక్కిళ్ళున్నవి
దేరితైనాఁ జేయవచ్చునేమి గొరతయ్యా ॥ పల్లవి ॥

పయ్యదలో నీచెలికి పసిఁడిబిందెలున్నవి
చయ్యని మోవిలోన తేనెలున్నవి
అయ్యెడ మాటల బెల్లాలప్పటిఁ గొన్ని వున్నవి
యెయ్యెడఁ జూచిన నీకు యేమి గొరతయ్యా ॥ కోరి ॥

చెంది యాపెమోములోనే చెక్కుటద్దములున్నవి
కందువచూపు ముత్యాల గనులున్నవి
మందలించిన కాఁగిట మర్మములెల్లానున్నవి
యెందునైనా నీసిరులే యేమిగొరతయ్యా ॥ కోరి ॥

ఆవిగో కమ్మని పూర్పులాలవట్టములున్నవి
తవిలిన రతుల విధానమున్నది

కవగూడితిరి శ్రీ వెంకటరాయ మీరిద్దరు
యివలఁ జూచిన మరియేమి గొరతయ్యా. ॥ కోరి ॥ 34

రీతిగౌళ

నెయ్యని పోసుకోరాదు నీళ్ళని చల్లఁగరాదు
చెయ్యారఁగం బేమి నేఁడు చేరి నీతోపొందులు ॥ పల్లవి ॥

ప్రేమము చాలాఁజేసి పెక్కుసతుల నీతోను
మోముచూడ సిగ్గువడి మునుఁగుతోనున్నదాన
జామువోయి వచ్చి నీవు సరసము లాడేవు
యేమని నేనియ్యకొందు నేఁటిజన్మమయ్యా ॥ నెయ్య ॥

పలుమారు నీతోనవ్వి పరాకై వుండిన నీతో
పలుకఁగ సిగ్గువడి భావింపుచునున్నదాన
కలగన్నట్లావచ్చి కందువలం టేవు నన్ను
బలిమి యేమున్నది నాబదుకు నీచేతిది ॥ నెయ్య ॥

మచ్చికతో నిన్నుఁగూడి మన్నించిన నీతోను
పచ్చిసేయ సిగ్గువడి పదరక వున్నదాన
యెచ్చుగా శ్రీవెంకటేశ యిట్టె నన్నునేలితివి
విచ్చన విడాయ నా విభవములెల్లను. ॥ నెయ్య ॥ 35

పాడి

నేనేమీననఁ జుమ్మీ నెలఁతలాల
తానకమై సిగ్గువడీ తాఁదానే ॥ పల్లవి ॥

అప్పుడు వచ్చేనని యాసలు వెట్టినవాఁడు
తప్పని బొంకనివాఁడు తాఁదానే
ముప్పిరి నేనింతలోనే మోముచూచి నవ్వితేను
దప్పిదేర సిగ్గువడీ తాఁదానే ॥ నేనే ॥

వుక్కుమీరి విరహాన వుడికించినట్టివాఁడు
తక్కికరుణించేవాఁడు తాఁదానే
ముక్కుమీఁద వేలిడుక మోనమున నేనుండితే
దక్కి సిగ్గుల మునిఁగి తాఁదానే ॥ నేనే ॥
అగపడి రాజసాన నట్టె విఱ్ఱవీఁగేవాఁడు
ఒగిలి కూడినవాఁడు తాఁదానే
జిగిమించి రతులలో శ్రీవేంకటేశ్వరుఁడు
దగదొట్టి సిగ్గువడీ తాఁదానే. ॥ నేనే ॥ 36

207-వ రేకు సామంతం

పొద్దువోనివాఁడవై పూఁచి మమ్ముఁ జెనకేవు
సుద్దులు చెప్పినవారు సూడిచ్చేరా ॥ పల్లవి ॥
ఆడినమాటకుత్తరమాపె నీకీవలెఁ గాక
వాడికచెలుల మెల్లా వాదించేమా
జాడగాదు మాతోనేల సరసాలాడేవు
వీడేలందుకొన్నవారు వియ్యమందేరా ॥ పొద్దు ॥
చేసినచేఁతకుఁజేఁత చెలి నిన్నుఁజేసుఁగాక
యీసుదీర్చెచెలులము యియ్యకొనేమా
నేసలువెట్టితినంటా చెరగులేల పట్టేవు
కైనేసిన పేరఁటాండ్లు కాలుదొక్కేరా ॥ పొద్దు ॥
కొంకక నీరతులకు గురి నీదేవులే కాక
వంకలొత్తే చెలులము వావి చెప్పేమా
కంకిగా శ్రీవెంకటేశ కాంత దానే వచ్చి కూడె
లంకెల చుట్టాలము మేలములాడేమా. ॥ పొద్దు ॥ 37

ముఖారి

తెలిసితిమిన్నాళ్ళకు దేవరగుట్టు
వెలుపల లోపల వెలసితివింతటా ॥ పల్లవి ॥

కాయము వొక్కతెమీఁద కనుచూపొక్కతెపై
ఆయనాయనెంత నీకు ఆసోదము
యేయెడఁ జూచిన వ్వు యిరుమొన సూదివై
చాయలకు నాలుగుహస్తములు ధరించితి ॥ తెలిసి ॥

వుందేది వొక్కతెయింట పందేది వొక్కతెవద్ద
రెండును నడపేవు నీ రాజసమున
పండును గాయయునైన బలు పుల్లదొరవై
యెండ నీడ కన్నులను యెలయించేవిపుడు ॥ తెలసి ॥

వురమున మహాలక్ష్మి వుర్విని పీఁపున మో
సిరుల మించేవు నేఁడు శ్రీవెంకటేశ
తొరలించి వలపుగుదులు గుచ్చినవాఁడవై
పరమున నిహమునఁ బాయవు నిపుడు. ॥ తెలిసి ॥ 38

## భైరవి

నీకునీకే యేలికవు నేనంటినా
కాకరివిద్యలఁ బొంది కరఁగేవుగాక ॥ పల్లవి ॥

తీయని నామోవిమీఁద తేనెల తీపులేకాక
వోయయ్యఆమాటలకో వొగరున్నదా
నీయంతనీవు నేసేటి నెరసులచేఁతలలో
పాయక వెంగేలుంద భ్రమసేవుగాక ॥ నీకు ॥

కన్నుల నాచూపులలో కమ్మిన తేటలేకాక
యెన్నటికెన్నటి సుద్ది యెఱ్ఱనున్నవా
నిన్న మొన్న నించుకొన్న నీమేనిరేకలు చూచి
పన్ని వొక్కటొక్కటే భావించేవుగాక ॥ నీకు ॥

నెట్టన నాచేఁతలలో నిండు సరసమేకాక
గట్టివజ్రపుగోళ్ళ ఘాతలున్నవా

యిట్టె శ్రీవెంకటేశ యెనసితివిటునన్ను
గుట్టున నవియూనిదీ గూడించేవుగాక. ॥ నీకు ॥ 39

నాట

ఎంతసటకాఁడవో యెవ్వరి నెలయించేవు
చింతించితే నాకైతే చిమ్మిరేఁగీఁ గోపము ॥ పల్లవి ॥
కన్నుల జంకించేవు కడుసోఁకనాడితేను
సన్నలు సేసేవు నీవు సాదించితేను
యిన్నిటా సోఁకనాడితే యెట్లానయ్యీనీకు
నిన్నుఁజూచి నాకైతే నిండుకొనీఁ గోపము ॥ ఎంత ॥
చేయిచేతఁ దిమేవు చెలఁగి నవ్వితేను
కాయము సోఁడించితే యేకతమాడేవు
ఆయాలు నేఁదడవితే నలపేల వచ్చెనీకు
మాయలుచూచి నాకైతే మక్కళించీఁ గోపము ॥ ఎంత ॥
నించేవు కాఁగిటను నిన్నుఁజూచి నవ్వితేను
మంచముపైకిఁదీసితే మన్నించేవు
యెంచఁగ శ్రీవెంకటేశ యింపులెట్లాయనీకు
అంచలమోవిగంటికి నందుకొనీఁ గోపము. ॥ ఎంత ॥ 40

శ్రీరాగం

ఇంతయేటికి చాలు నిందరూ వినేరు
రంతుసేయకిపుడిట్టే రావయ్యలోనికి ॥ పల్లవి ॥
కోపములెల్లాఁ బాసె కొంతతలెల్లాఁ దీరె
ఆపొద్దే నీవురాఁగా నలుకమానె
నీపలుకులెల్లావింటి నీవు వేఁడుకొననేల
రాఁపుసేయకిపుడిట్టే రావయ్యలోనికి ॥ ఇంత ॥

వేసటయించుకలేదు వెరపులు పనిలేదు
నేసలునీవు పెట్టఁగఁ జింతయింకేలా
నీనేఁతలెల్లా మంచివే నిన్నునాడఁజోటులేదు
రాసికెక్కెవలపులు రావయ్యలోనికి ॥ఇంత॥

చెమటలు చల్లనారె చిత్తమువుడుకు వోయ
నెమకి శ్రీవెంకటేశ నీవుగూడఁగా
తమకములిద్దరివి తప్పులెవ్వరికి లేవు
రమణుఁడ నీకుమొక్కే రావయ్యాలోనికి. ॥ ఇంత ॥ 41

దేవగాంధారి

రారే ఆతనినేల రవ్వసేసేరు
దూరించుకోఁడు వచ్చి సంతోసపెట్టీనిపుడు ॥ పల్లవి ॥

చతురుఁడైనవాఁడు చనవులిచ్చినవాఁడు
సతిఁ గరుణించి మన్నించక మానునా
మతిలోఁ బాయనివాఁడు వచనముచెప్పినదాఁక
యితవెరగనిచేఁత లింతసేసీనా ॥ రారే ॥

మాటలాడేయట్టివాఁడు మర్మమెరిఁగినవాఁడు
ఆఁటదానికి బాసిచ్చి అదెరఁగఁడా
సూటిదెలిసినవాఁడు సొలసి యందరిచేత
కూటమిఁ గొసరింపించుకొనఁ బోయీనా ॥ రారే ॥

శ్రీవెంకటాద్రివాఁడు చేరి నమ్మించినవాఁడు
యీవనితఁ గలసి తానెరవయ్యీనా
దేవుఁడితఁడైనవాఁడు తెరవలు నవ్వేదెల్ల
భావించుకొనుచు మేలే పచరించఁడా. ॥ రారే ॥ 42

208-వ రేకు రామక్రియ

సాకిరులు నేము నేమే సతులుమీరడుగరే
దీకొనిమానిజములు దెలుసుకోరే ॥ పల్లవి ॥

పొంచి తాను నగఁగాను బొమ్మల జంకించితిని
తెంచక చెలులు పాడి దీర్చరే మీరు
కంచముపొత్తుకు రాఁగాఁ గప్పురాన వేసితిని
యెంచక యెవ్వరిది మేలేర్పరచరే ॥ సాకి ॥

పేరుకొని పిలువఁగఁ బెదవుల గొణఁగితి
తేరిచి మాసూడుఁబాడు దిద్దరే మీరు
చేరి జారించెఁ బయ్యద చేతఁ గొప్పు వట్టితి
సారవు మాపంతములు చక్కఁబెట్టరే ॥సాకి॥

మోవిదానె యియ్యఁగాను మొనపల్లు సోఁకించితి
శ్రీవెంకటేశుకు నాకుఁ జెప్పరే బుద్ధి
దేవుఁడు తా నన్నుఁగూడె తెలిసి నేనే మొక్కితి
యేవలఁ జూచిన మీరు యిఁక నేమనేరే. ॥ సాకి ॥ 43

## సౌరాష్ట్రం

మమ్మేమి బుజ్జగించేవు మాకేమి
సమ్మతించి నీకు సంతోసములై తేమేలు ॥ పల్లవి ॥

పయ్యద జారిననేమి భ్రమసిన నేమి నేను
నెయ్యమెంత చేసినాను నీకుమేలు
యియ్యెడ సతులతోన నెమ్మెలు మెరనేనీకు
అయ్యజియ్యవెట్టినాను అప్పటినిమేలు ॥ మమ్మే ॥

పవ్వళించి వుంటేనేమి బడలి వుండితేనేమి
నివ్వటించి కాఁగిలించ నీకుమేలు
రవ్వగా నీకొలువులో రాజసము చెల్లించి
పువ్వులవేసినందుకు పొగడితే మేలు ॥ మమ్మే ॥

తలవీడి వుంటేనేమి తప్పకచూచిననేమి
నెలవునఁగూడితివి నీకుమేలు

వెలఁగి శ్రీవేంకటేశ చే నన్ను నేలితివి
యెలమి మనపరసాలెందుకైనమేలు. ॥ మమ్మే ॥ 44

## హిందోళవసంతం

మనసెరిఁగినకల్ల మానుపరాదు
యెనలేనిదొరవు నీపేమిసేతువన్న్య ॥ పల్లవి ॥

దప్పిగొంటివని నీకు దయుడ ఁచితిఁగాక
చిప్పిలి యేపనులో చేసితివంటినా
రెప్పలెత్తి చూచేవు రేస లువుట్టఁ దిట్టేవు
నెప్పున నామోము చూచి నీకేల కలఁగ ॥ మన ॥

కళలు నీమోముననే కానవచ్చినంటిఁగాక
నొలసి నీరతులలో చొప్పులెత్తేనా
చలముల జంకించేవు సన్నలను సాదించేవు
నెల్లవై నాయిచ్చలకు నీకెల కలఁగ ॥ మన ॥

నేరుపరివౌదువని నిన్ను నేమెచ్చితిఁగాక
తారుకాణ సేసి మాట తగిలించేనా
యీరతి శ్రీవేంకటేశ యెనసితివిటు నన్ను
నీరచనకు నవ్వితే నీకేల కలఁగ. ॥ మన ॥ 45

## శంకరాభరణం

తానేడ ఆతఁడేడ దయలు దలఁచ వచ్చీ
యీనెపానఁ గంటిమిగా యివిగొన్ని బుద్దులు ॥ పల్లవి ॥

నగుతా నాతనినంటే నాతో నీపె వాదించి
తగవు చెప్పరే మీరు తనమగఁడా
జిగితో నేనేకతానఁ జేసేటి చేఁతలవేళ
అగపడి తానప్పుడడ్డాలువచ్చీనా ॥ తానే ॥

కొప్పు నేజారఁదీసితే కురులు దాఁగూడదువ్వీ
  చెప్పక చెప్పరే మీరు తనమగఁడా
చిప్పిలు రతులలోనఁ జీకాకు నేసేటివేళ
  చొప్పటివలెనే తావహించుకవచ్చీనా ॥ తానే ॥

చెమరించ నేఁగూడితే చేరి తావిసరవచ్చీ
  తమకించక చెప్పరే తనమగఁడా
జమళి శ్రీవెంకటేశు సాదించేటి యట్టివేళ
  గమిగూడుకొని తాను కావఁగవచ్చీనా. ॥ తానే ॥ 46

నాదరామక్రియ

రచ్చలఁబడెవలపు రావయ్యా
  చెచ్చరవచ్చి ప్రియాలు చెప్పించుకోవయ్యా ॥ పల్లవి ॥

దగదొట్టెవలపు తరుణి నిట్టూర్పుల
  యెగసక్కెములు నేసే విమయ్యా
చిగిరించెవలపు చిత్తములో కోరికల
  మొగముచూచియైన మొక్కించుకోరాదా ॥ రచ్చ ॥

కుచ్చిపారీ వలపులు కొమ్మచెమట యేరుల
  మచ్చరమేమి గల్లాను మానవయ్యా
పచ్చనాయ వలపులు పలు పులకపైరుల
  ముచ్చటాడి ఆపెచేత మొక్కించుకోరాదా ॥రచ్చ॥

నాని విరిసె వలపు నాతి సెలవినవ్వుల
  లేని తరితీపుమాని లేవయ్యా
కోనల శ్రీవెంకటేశ కూడితిరి మీరిద్దరు
  మోనాన నూరకే యిట్టే మొక్కించుకోరాదా. ॥ రచ్చ ॥ 47

దేసాళి

చెప్పరాదు వాయెత్తి చేసేటి మీ చేఁతలెల్ల
  కప్పిన నీగుట్టెల్లఁ గానవచ్చెనిఁకను ॥ పల్లవి ॥

కామిని యిప్పుడు నీతోఁ గన్నులనే మాటలాడె
ఏమని యనినదో యెఱఁగఁగాని
వాములై నవవిగొన్ని వలపులు పులకలై
యీమాఁట కామాఁట యెనవచ్చునిఁకను ॥ చెప్ప ॥

చెలియ యిప్పుడు నీకుఁ జేతులార సేవచేసె
చలపట్టి మర్మమెత్తి సాదించఁగాని
నిలువెల్లఁ జెమరించె నీఁట మోహరసములై
తలఁపులు తలఁపులు తారుకాణే యిఁకను ॥ చెప్ప ॥

అంగన యిప్పుడు నిన్ను నాయములంటఁగఁ గూడె
పంగించి మీభావములేర్పరచఁ గాని
యింగితాన శ్రీవెంకటేశ నీవే నవ్వితివి
యెంగిలి మీమోవులివి యేరుపడెనిఁకను. ॥ చెప్ప ॥ 48

209-వ రేకు లలిత

పందివొల్లవోయీనా పట్టరానిమనసు
యెండకు నీడకుఁ దీసి యింతకోపఁగలనా ॥ పల్లవి ॥

వాలుఁజాలు చెలియ చవిగాదుసొలయ
మేలువాఁడై తేఁగదా మీరఁజూచేది
నాలికాఁడు మొదలనే నవ్వులనె పొద్దువుచ్చి
యేలినప్పుడేలీఁగాక యింతకోపఁగలనా ॥ పంది ॥

రావెరావె మగువా రతికెక్కె తెగువ
మోవులు సోఁకితేఁగదా మొనచూపేది
రావిజిగురై నవాఁడు రచియించీ తరితీపు
యేవివరమో కందము యింతకోపఁగలనా ॥ పంది ॥

వింటివింటి కాంతా వేళవచ్చెఁగొంత
తొంటివలెనై తేఁగదా దొమ్మినేసేది

శ్రీవెంకటేశుఁడు తానేవచ్చి నన్నుఁగూడె
యింటిలోనే నన్ను మెచ్చి యింతకోపఁగలనా. ॥ పంది ॥ 49

## మంగళకౌశి

కరుణ దెచ్చుక యింకఁ కాతువు గాక
దొరతనము చూపితే దూరఁగనేమున్నది ॥ పల్లవి ॥

నిండుకొన్న విరహాన నిన్నటనుండిఁ జెలి
యెండనుండఁగా నాడించే వెడమాటలు
వండవండనట్లాయ పలచినపలపెల్ల
గుండె రాయినేనుకొంటేఁ గొసరనేమున్నది ॥ కరుణ ॥

పట్టరాని తమకాన పానుపైనుండి చెలి
వెట్టనుండఁగా జల్లేవు వెడనవ్వులు
పటఁ జట్టఁ బాములాయ పంతపుఁ గోరికెలెల్ల
పట్టినదే చలమైతే పలుకనేమున్నది ॥ కరుణ ॥

కన్నుదనియక నిన్నుఁ గాఁగిలించుకుండి చెలి
చన్నులనొత్తఁగ నీవు సారె లోఁగేవు
పన్నఁబన్న పందిలాయ బయలు శ్రీవెంకటేశ
నిన్ను నాపెఁ జూచుకొంటే నేరములేమున్నవి. ॥ కరుణ ॥ 50

## లలిత

ఆరంగఁ జూడరే అదె కృష్ణమహిమలు
కూరిమి మించిన గోపికలు ॥ పల్లవి ॥

కొట్టటిపుట్లు కోలలగుంపులు
గుట్టులఁ బొంచెడి గోపాలులు
అట్టులఁ బండ్లు నట్టె చక్కిలాలు
చుట్టుల నెక్కడ చూచినను ॥ ఆరం ॥

యేఁగేటి వీధులు యిండ్లిండ్ల వాకిళ్ల
వాఁగే పంచమహా వాద్యములు
దాఁగిలి ముచ్చిమిఁ దాఁవేటి పాలును
చేఁగదేరినెందు చేయివాఁచినా ॥ అరం ॥

కారేటి జున్నులు గడ్డపెరుగులు
వారలు పట్టేటి వైపులును
యీరీతి శ్రీవేంకటేశుని సన్నిధి
ఆరితేరె నెందు నరసినను. ॥ అరం ॥

రామక్రియ

నీమన సాపె యెరుఁగు నిక్కముగాను
గామిడితనానఁగాని కలుగదు వలపు ॥ పల్లవి ॥

చెక్కునొక్కి నీవు ముందు చేయివట్టి తీయుదాఁకా
అక్కడనే నిలుచుండె నాపె సాదించి
నిక్కము నింతేసిసేయ నేరిచినవారికిఁగా
చిక్కి చేతికిని లోనై సిద్ధించు వలపు ॥ నీమ ॥

ననుపున నీవింతేసి నవ్వులు నవ్వినదాఁక
అనువుగా మాటలాడె నాపె సాదించి
పెనఁగేటి యిటువంటి బేసబెల్లివారికేకా
వెనకముందరికెల్లా వెలవెట్టు వలపు ॥ నీమ ॥

కందువల నీవుగూడి కరగించిన దాఁకా
అందాన వేళలు గాచె నాపె సాదించి
యిందునే శ్రీవేంకటేశ యిటువంటివారికిఁగా
సందడించి మీయందే సరిదాఁకె వలపు. ॥ నీమ ॥ 52

ముఖారి

ఇంకనేల గుట్లు యిన్నియు బయటఁబడె
మంకులెల్లఁదీరె నిఁక మానరాదు పొందులు ॥ పల్లవి ॥

చేసినదెల్లా నీపైచెలి చేసినదినేఁత
వాసినవి కొనగోరి వాఁతలు నివి
తాసువలె వలపులు తారుకాణలకువచ్చె
మూసి మంతనాలేఁటికి మోహరించె పొందులు ॥ ఇంక ॥

ఆడినట్టెల్లఁ జెల్లెనంగన మాటనీతో
వేడుక నీ సొమ్మొయ నీ వినోదముల
వీడుదోడై మీనవ్వులు వెన్నెల తేటలుగానె
యీడనేల మీసిగ్గులు యితవాయ పొందులు ॥ ఇంక ॥

పట్టినదెల్లాఁ బంతము పడఁతి నీరతులలో
ముట్టినవి చన్నులు నీమొనచేతుల
యిట్టె శ్రీవేంకటేశ యిద్దరును గూడితిరి
అట్టుకెక్కె నిందరిలో నాఅడి మీపొందులు. ॥ ఇంక ॥ 53

గౌళ

వద్దు వద్దు మీలోన వట్టివాదులు
సుద్దుల మాటలకే సూడువట్టేరా ॥ పల్లవి ॥

పంతములాచితేనేమి బలిమిచేసితేనేమి
వింతలేని మనసుల వెలఁదులకు
దొంతర వలపులెల్ల తోడుతనే వెంటరాఁగా
యింతమాత్రపు వలఁపు లివి చెల్లవా ॥ వద్దు ॥

గబ్బితనమైననేమి గర్వము చూపిననేమి
వుబ్బేటి జవ్వనముల వువిదలకు
నిబ్బరపు టాసలెల్ల నిండుకొని వుండఁగాను
అబ్బురపుఁ దమకములవి మానీనా ॥ వద్దు ॥

కన్నుల నొక్కిననేమి కాఁగిలించుకొన్ననేమి
నిన్నుఁగూడి వుండినట్టి నెలఁతలకు

మన్నించు శ్రీవేంకటేశ మరి నీ యాసవుండఁగా
సన్నపు మోవితీపుల చవులెక్కవా. ॥ వద్దు ॥ 54

210—వ రేకు నారణి

పంతమిచ్చేఁ గోవయ్య పట్టవయ్య
యింత నీవుమన్నించితే యియ్య కొంటినయ్యా ॥ పల్లవి ॥

నెలవికి నవ్వువచ్చె చేరి నీతో మాటాడఁగ
వులివచ్చి సాము నీతో నోపమయ్యా
పులకలు మేననిండె పొంచి వద్దఁ గూచుండఁగ
యెలమి నిన్నారయఁగ నెంత దాననయ్యా ॥ పంత ॥

చెక్కులఁ జెమటనిండె సిగ్గులు నేఁబడఁగా
వొక్కమాటే జాణతనాలోపమయ్యా
చొక్కులు మతికి వచ్చె సుద్దులు నీచేవినఁగ
దక్కె నన్నిపనులును తమకించనయ్యా ॥ పంత ॥

కాయము కళలురేఁగె కాఁగిట నిన్నుఁ గూడఁగా
వోయయ్య నిన్నలయించ నోపమయ్యా
యీయెడ శ్రీవేంకటేశ యిట్టెనన్ను నేలితివి
చాయలు సన్నలు లోలో సరివచ్చెనయ్యా. ॥ పంత ॥ 55

కొండమలహరి

కొంక నీకేఁటికి లోనఁగూచున్న దదెచెలి
అంకెకు నీవు రాఁగాను అలుగునా యీకె ॥ పల్లవి ॥

ఎక్కడ నీవుండినాను యింతిపొందు నీకు గురి
చిక్కించి యింతికిని నీ చిత్తమే గురి
పుక్కట చెలులెందరు పోరాటాలు పెట్టినాను
అక్కరగలదు నీతో అలుగునా యీకె ॥ కొంక ॥

యేమేమి నేసివచ్చినా యింటికి విచ్చేసితివి
కామించి కన్నులఁ జూచె కాంత నీమోము

గామిడి చెలులెంతేసి గడియించి చెప్పినాను
అముకొన వలచి నీకలుగునా యీకె ॥ కొంక ॥

సతులెందరు గల్లా చనవు లీసతివే
దృతినీకుఁ బట్టానకు దేవులాయెను
యితవై శ్రీవేంకటేశ యేకమైరి చెలులెల్ల
అతిరతిఁ గూడె నీతో నలుగునా యీకె. ॥ కొంక ॥ 56

వరాళి

వచ్చి వచ్చి రమణుఁడు వాకిట నేల నిలిచె
తచ్చనలెల్లాఁ దెలిపె దగ్గరి రమ్మనవే ॥పల్లవి ॥

వలచిన యట్టివారు వడినేమి యాడినాను
మలసి నవ్వుట గాక మంకులేఁటికి
చలములు సాదించ సవతిపోరాయేమి
తలఁపులో కొందదీర్చె దగ్గరి రమ్మనవే ॥ వచ్చి ॥

కొమెరపాయపువారు కొచ్చి కొచ్చి పెనఁగితే
జమళిఁ గైకొంటగాక సటలేఁటికి
వుమురఁ బెట్టఁగ నట్టె వుక్కనకూడాయేమి
తమకము చెల్లఁబెట్టె దగ్గరి రమ్మనవే ॥ వచ్చి ॥

పొత్తుగూడినట్టివారు పొదిగి కాఁగిలించితే
హత్తి మెచ్చవలెగాఁక అనలేఁటికి
వొత్తి శ్రీవేంకటేశుఁడు వొడివట్టి నన్నుఁగూడె
తత్తరేఁడు మాటచెప్పె దగ్గరి రమ్మనవే. ॥ వచ్చి ॥ 57

దేసాక్షి

వట్టిసిగ్గు లిఁకనేల వనితెల యెదుటను
వెట్టదీరనేము తెర వేతుమా యిద్దరికి ॥ పల్లవి ॥

పలుకుఁదేనెల విందు పచ్చిమోవి బాగాలు
కలిగె నేఁడు నీకుఁ గాంతవల్లను
పులకపువ్వుల సేస బుసకొట్టు సురట్లు
నెలఁత చేకొనె నిదె నీవల్లను ॥ వట్టి ॥

సిరుల నవ్వుగందాలు చెమటల పన్నీరు
దొరకె నేఁడు నీకు తొయ్యలివల్ల
సరసపుఁ బొంతనాలు సరుపుగోరి సొమ్ములు
నిరతినాపెకుఁ గూడె నీవల్లను ॥ వట్టి ॥

గబ్బి బొమజంకెనలు కళలమే నుంకువలు
అబ్బెను నేఁడు నీకు నంగనవల్ల
గొబ్బున శ్రీవెంకటేశ కూడితివి ఇవ్వరికి
నిబ్బరపు తమి విందె నీవల్లను. ॥ వట్టి ॥ 58

ధన్నాసి

వేసవియెండలుండునా వేరె వానకాలానకు
పాసినకాఁకలు రతి పచరించ వచ్చునా ॥ పల్లవి ॥

పేరఁబెట్టితే వలపు పెరుగువంటిదె పో
కేరి కాఁచఁబోతే విరిగి పోవుఁ గాని
గారవించే రమణుని కతలకు లోఁగావే
దూరఁబొయ్యేవుగనక తుత్తమురా మనను ॥ వేసవి ॥

చవిగొంటే తమకము చక్కెరవంటిదె పో
కవ వాసితే అట్టె కారమౌఁ గాని
నవకపు నాయకుని నవ్వులెల్లాఁ జేకొనవే
తివిరేరుగనక పై తీగె సాగు చలము ॥ వేసవి ॥

పనిగొంటే జవ్వనము బంగారువంటిదె పో
దినములు దొబ్బితే వన్నెదీనుఁ గాని
యెనపెను శ్రీవెంకటేశుఁడు వ(వి?)న్నింతలోనే
పెనఁగేవుగనక ముప్పిరిగొను తీరము. ॥ వేసవి ॥ 59

దేవగాంధారి

ఇంకేల మొరఁగేవే యింతి మాతో నేఁడు
అంకెసింగారముల అలి మీరుఁ గాక ॥ పల్లవి ॥

చిగురుఁగెమ్మోవిపై చిలుక వోట్లమరునా
మిగులఁగ కోవిలల మేఁత గాక
జిగిఁ జెక్కుటద్దముల చెమటచిత్తడేలే
పొగరుమెఱుఁగుల కళల పొడి రాలుఁగాక ॥ ఇంకే ॥

జక్కవకుచంబులకు చంద్రోదయములేలే
విక్కు రత్నపుచెండ విగుడుఁ గాక
పక్కన నడుమను బయలువాఁకనేలే ఆరు
అక్కడ విట్టూర్పుగాలి అలరుఁ గాక ॥ ఇంకే ॥

పొంచి తనువల్లిపై పులకమొలకలు (ల?) దేలె
పంచాస్త్రువిదులందు పరుగుఁ గాక
మెంచగల శ్రీవెంకటేశుఁడిదివో కూడె
ముంచుకొని తలఁబాలు ముసరుకొనుఁ గాక. ॥ ఇంకే ॥ 60

211-వ రేకు ఆహిరి

ఏఁటి బుద్ధులు చెప్పేరే యింకా నాకు
మాఁటలాడుటగాక మచ్చుచల్లేదా ॥ పల్లవి ॥

పతిఁబాసిన నేరమి పైకొని నాకుండఁగాను
అతనినెంతేసి మాఁటలాడుమనేరే
మతిలోని నామంకే మళ్ళవేసుకొని కొంత
వెతదీర్చుకొంటగాక వేగిరించేదా ॥ ఏఁటి ॥

పంతమాడిన గర్వపుబలిమి నాకుండఁగాను
రంతుల నాతనినెట్టు రవ్వసేతునే
వంత నావల్ల వచ్చిన వగపెల్లాఁబెడఁబాయ
చింతదీర్చుకొంట గాక సిగ్గువడేదా ॥ ఏఁటి ॥

కాఁగిటఁ గూడినయట్టి ఘనత నాకుండఁగాను
ఆఁగుచు నాతవినెట్టు అలయింతునే
తోఁగిన చెమటలార తోడనే శ్రీవేంకటేశు
రేఁగి నవ్వించుటగాక రిచ్చవడేదా. ॥ ఏఁటి ॥ 61

దేసాళం

విన్నపము లిఁకనేల వేగినంతాను
మన్నించకిఁకనుంటే మఱియేది త్రాణ ॥ పల్లవి ॥

కాంతకు నీవు చూచిన కనుచూపులే త్రాణ
మంతనాన నీవాడిన మాటలే త్రాణ
పొంత నీపై తలపోఁత పొద్దువోకలే త్రాణ
యింతట నీవురాకున్న నిఁకనేది త్రాణ ॥ విన్న ॥

నలినాక్షికపుడు నీ నవ్విన నవ్వులే త్రాణ
పలుమారుఁ జేసినట్టి బాసలే త్రాణ
పొలసి నీవువేసిన పువ్వులచెండే త్రాణ
పిలుపించకిఁకనుంటే పిక్కటిల్లుఁ ద్రాణ ॥ విన్న ॥

సతికి నీకూటమిలో చనవిచ్చుటలె త్రాణ
వ్రతముగా నీవింటికి వచ్చుటే త్రాణ
గతియై శ్రీవేంకటేశ కాఁగిలించి నదె త్రాణ
తతినిట్టె కూడకుంటే తగనేది త్రాణ. ॥ విన్న ॥ 62

మధ్యమావతి

ఎన్నిటికిఁక దయ యేడనున్నది
వెన్నె చిత్తరువు వ్రాసి వవితఁజేసితివా ॥ పల్లవి ॥

చిత్తమెల్ల నీరాయ సిగ్గులెల్ల నెగ్గులాయ
వత్తివలె విరహాన వాడె దేహము
యిత్తల నీవెట్టఁ బొంది యెన్నఁడిఁక వడదేరు
కొత్తగా కరుగుగట్టి కోమలిఁ జేసితివా ॥ ఎన్ని ॥

చెమ్మగించె తనువల్లి చెక్కులు చేతికివచ్చె
చిమ్మరేఁగి పులకలచెట్లు మొలచె
తమ్మివలెఁ జెంగలించె తరి యెన్నఁడిఁక తోలు
బొమ్మకు ప్రాణమువోసి పొలఁతిఁ జేసితివా ॥ ఎన్ని ॥
పీడెపు మోవి వెలసె వెగటులెల్లాఁ బాసె
వేడుక రతులచేత విఱ్ఱవీఁగెను
యీడనే శ్రీవేంకటేశ యింతివిస్తే కూడితివి
పీడకు చైతన్యమిచ్చి నెలఁతఁ జేసితివా. ॥ఎన్ని॥ 63

కేదారగౌళ

ఆయములకెల్లా గురి అతనుని బాణములు
బాయ చూచుకొమ్మనవె జామెక్కెనిపుడు ॥ పల్లవి ॥
తలపోఁతలకు గురి తానూనేనూనిద్దరము
పలుకులకెల్లా గురి పంతమొక్కటే
నెలవి నవ్వులకును చెలులిందరును గురి
తెలుసుకో రమ్మనవే తెల్లవారెనిపుడు ॥ ఆయ ॥
తగులాయాలకు గురి తననాసందిపొందులు
పగటులకెల్లా గురి పచ్చిసేఁతలు
ఆగపడ్డందుకు మేని అడియాలములు గురి
మొగమేది రమ్మనవే మువ్వరజామెక్కెను ॥ ఆయ ॥
ఇచ్చిన కాఁగిళ్ళ గురి యిద్దరితమకములు
విచ్చనవీళ్ళకు గురి వింతరతులు
యిచ్చట శ్రీవేంకటేశుడింతసేసి కూడెనింకా
మచ్చికెతో రమ్మనవే మద్యాన్నమెక్కెను. ॥ఆయ॥ 64

ఆహిరి

మగువకు దిక్కెవ్వరు మరియును నీవేకాక
తగవు ధర్మాలు నీవే తలపోయ వలదా ॥ పల్లవి ॥

యేపున నీయంతనీవు యింకె విచారించకున్నా
  ఆపెమాట వినవద్దా అయ్యో నీవు
  చాపలాన నీకంటె సవతికి దయవుట్టి
  పాపపుణ్యములు నీవు భావించుకోవలదా ॥ మగువ ॥

సంతాన నీకెవద్దికి సైకొని నీవురాకున్నా
  కాంతపతిపు సేయవన్నా కట్టా నీవు
  పొంతనే మొగమోటము పొరుగువారెంచగలిగె
  చెంత నీవిచ్చినబాస చెల్లించుకోవలదా ॥ మగువ ॥

ఇల శ్రీవేంకటేశుఁడ యెంతరాజసమైనా
  చెలిమేలు చూడవద్దా చెల్లఁబో నీవు
  తొలఁగక కూడితివి తోడియాపె యెచ్చరించఁగ
  నెలకొన్న నీ గుణాలు నెరపఁగ వలదా. ॥ మగువ ॥ 65

పాడి

తానువంటిది మనసు తప్పులు నీకా లేవు
  మూసిన ముత్యాలవలె ముంచీని నవ్వులు ॥ పల్లవి ॥

పొలఁతికి బాసయిచ్చి బొమ్మచారివై వుండఁగ
  చెలి వేరొకతె వచ్చి చేయివట్టీని
  బలిమి యెవ్వరిదో పనులు దాదాత మోచె
  నిలువునూరు వండీని నీమేనిపులకలు ॥ తాను ॥

వనితకు సన్నసేసి వ్రతము వట్టుకుండఁగ
  పెనఁగి వేరొకతె తాఁ బిలిచీ నిన్ను
  చనవు లెవ్వరిపాలో చవులు రెంటాఁదోఁచి
  పొనిఁగి పోఁకకు నీపై పుట్టెఁడమ్మె వలఁపు ॥ తాను ॥

కొమ్మవొకతెతోఁ బెండ్లికొడుకవై నీవుండఁగ
  కమ్మర నొకతెవచ్చి కాఁగిలించీని
  యెమ్మెల శ్రీవేంకటేశ యిద్దరితో మొగమోట
  యిమ్ముల కోటికిఁ బడిగెత్తెను నీరతులు. ॥ తాను ॥ 66

122—వ రేకు శంకరాభరణం

ఏమైనానాడేవారి నేమందును
మోము చూచితే చెరువుముయ్యమూకుదున్నదా ॥ పల్లవి ॥

అడియాలముగ నీవు ఆదేవి సత్యాలే కాక
కడు మావంటి వారితోఁ గల్లలాడేవా
జడిసి తొల్లి అసురసతులతో నేమో కాక
తడవితే నేటివేళ తప్పు నీయందున్నదా ॥ ఏమై ॥

చిమ్మిరేఁగ నీవిన్నిటాఁ జేసేవి పుణ్యాలే కాక
పమ్మి నీవాళ్ళ నెంచితే పాపమున్నదా
కుమ్మరించి యీసుద్దులు గొల్లెతలందేమో కాక
నెమ్మది నీపొద్దుకు నింద నీయందున్నదా ॥ ఏమై ॥

దగ్గరితే నీవల్లను దయాదాక్షిణ్యాలే కాక
కగ్గిన నిష్ఠూర మించుకంతగలదా
వెగ్గళించి నన్నును శ్రీవేంకటేశ కూడితివి
వొగ్గి నిన్నుదూరఁబోతే వొచ్చము నీకున్నదా. ॥ ఏమై ॥ 67

సామంతం

ఇంక నీచిత్తముకొద్ది యింతిభాగ్యము
వుంకువ కోరికెలలో నోలలాడీనదివో ॥ పల్లవి ॥

వవిత వాలుక చూపు వంచి (అట్టె)
పెనఁగుచు పులకలు పెంచి
మునుకొన్న తమకము ముంచీనదె
గునిసి నీతో నలుగఁ గొంచీనదివో ॥ఇంక॥

పొలసి మోహముమాట పొదిగి అట్టె
నెలవుల నవ్వులెల్లాఁ జిదిగి
యెలమి జవ్వనమున నెదిగి
వులివచ్చి గోరుమోప నొదిగీనదివో ॥ ఇంక ॥

వెక్కసపుటూరుపులు విసరి అట్టె
 గుక్కక పైపై రతులు గొసరి
 చక్కని శ్రీవేంకటేశ సతి గూడి నిన్ను
 మొక్కుచు మోవితేనెకు మునిరీనదివో. ॥ ఇంక ॥ 68

భైరవి

కోపించ నేరుతునా గునిసీఁ దాను
 తీపుమోవికిఁగా నేల తిట్టీనే తాను ॥ పల్లవి ॥

పొద్దువోదా వలపులు పోగువోసి వున్నవా
 పెద్దరికేలకు నేల పిలిపించీనే
 చద్దివేఁడి జవ్వనాన సడి దనమీఁదవేసి
 వొద్దనున్న నన్నింతేల వొరసీనే తాను ॥ కోపిం ॥

మాటలేదా మరి తనమనసుకు రూపుగద్దా
 చీటికిమాటికి నేల చేఁత చేసీనే
 పాటించిన తమకాన పంతమెల్లా తనకిచ్చి
 యేటవెట్టుకొంటే యాలయెగ్గురేఁచీఁ దాను ॥ కోపిం ॥

ఇట్టెకొత్తా తనలోని యెన్నికకు తప్పుగద్దా
 పట్టి కాఁగిలించి యాల భ్రమయించీనే
 గుట్టుతో శ్రీవేంకటేశుఁ గూడి నే సంతోసించఁగా
 గట్టియైనందుకు నెంత కరఁచీనే తాను. ॥ కోపిం ॥ 69

తెలుఁగుఁ గాంబోది

ఒద్దేలే జగడాలు వోయింతి
 సిద్దెబట్టి కోరికలు చిత్తఁగించఁ గదవే ॥ పల్లవి ॥

మొగముచూచి యతఁడు మోవితేనెలడుగఁగా
 వొగరులేలాడేవే వోయింతి
 వగవుల పంచదార నాథుఁ డందుపైఁ జల్లి
 జిగి చవిచేసుకొనీఁ జిత్తగించఁ గదవే ॥ఒద్దే ॥

వాటపు వలపతఁడు వారవట్టుకుండఁగాను
వూటలేల పోఁ జల్లేవే వోయింతి
పాటించి పరసముల పన్నీరతఁడు వించి
చీటికి మాటికి వేఁడీ చిత్తగించ గదవే ॥ ఒద్దే ॥
అప్పుడే కాఁగిటఁ గూడి ఆయములతఁడంటఁగా
వుప్పతించేవేలె రతులోయింతి
చిప్పిలె కాఁగిటిలోన శ్రీవేంకటేశ్వరుఁడు
చెప్పరాని చేఁతసేసీఁ జిత్తగించ గదవే. ॥ ఒద్దే ॥ 70

రామక్రియ

ఏలనాచే మొక్కించేరే యిప్పుదేనన్ను
కాలగాలమున మేలు కనుఁగొనేఁగాక ॥ పల్లవి ॥
పంతమే ఫలముగాఁగ బ్రదికేటి వారికి
చెంతలఁ బ్రియాలు చెప్పఁజెల్లునటవే
దొంతులు వేరిచేనంటే తోదోపులు వలపులు
కాంతుఁడు మన్నించిన కనుఁగొనేఁగాక ॥ ఏల ॥
రాజసమే ఫలముగా రచ్చసేసేవారికి
వోజదప్పి కిందుపడ నొనరునటే
సాజము చూచేనంటే చలములు బహాళము
పూజ లాతనిచేతనే పొరసేఁగాక ॥ ఏల ॥
కూటములె ఫలముగా గురియైనవారికి
పాటించి కోపించుకొనఁ బాడియటవే
యీటున శ్రీవేంకటేశుఁడింతలోనే నన్నుఁగూడె
తేటలనాతనివల్లఁ దిరమయ్యెఁ గాక. ॥ ఏల ॥ 71

సామంతం

ఇద్దరును నవ్విరిదె యెదమాటలిఁకనేల
కొద్దిమీర మనమెల్లాఁ గోరినట్టే ఆయెను ॥ పల్లవి ॥

సరసములాడఁగాను చవిపుట్టె వలపులు
విరసపుటలుకలు వెడజారెను
తరితీపులవల్లను తమిపుట్టె మీఁద మీఁద
కెరలిన వొట్లలో కిసరులు వాసెను ॥ ఇద్ద ॥

కందువలనుండఁగా కన్నులకు నింపులాయ
మందలించి వెనకటి మంకులుమానె
సందడించి పెనగఁగా చనవులు మితిమీరె
చిందువందులైనట్టి సిగ్గు వెడజారెను ॥ ఇద్ద ॥

ముంచి మాటలాడఁగాను మోవులతేనె దొరకె
చంచలపుఁ గపటాల సడిదీరెను
యెంచఁగ శ్రీవేంకటేశుఁడింతియునుఁ గూడిరిదె
కొంచముదొద్దెరఁగని కొసరులు దక్కెను. ॥ ఇద్ద ॥ 72

213—వ రేకు హిజ్జిజి

కానీవే యెంతకెంత గర్వితనము
యీనెపములెల్లాను యెరఁగనటె ॥ పల్లవి ॥

నవ్వులనె వొకమాట నటనలనొకమాట
దివ్వెనలనొకమాట తిట్టేవేమే
పువ్వులనె వొకవాటు పోరచినె వొకవాటు
యివ్వలనే వేసితేమ యేమినేసేవే ॥ కానీ ॥

కన్నులమొనలుచూపి కతలమొనలుచూపి
చన్నులమొనలుచూపి సాదించేవే
నున్ననిగోరుదీసి నూఁగురుల కొప్పుదీసి
యిన్నినే కట్టునేసితే నేమినేసేవే ॥ కానీ ॥

బిగువుఁగాఁగిటఁ బట్టి బీరమునఁ జలపట్టి
పగటున కొనగొంగు పట్టేవేమే
జిగిమించఁగలసితి శ్రీవేంకటేశుఁడఁదాను
యెగసక్కెల దూరితే నేమినేసేవే. ॥ కానీ ॥ 73

కొండమలహరి

ఏలనన్నుఁజూపితివి యిందాఁకానేడపరాకు
తాలిమిగలదానవా తలఁచి నీయడకు ॥ పల్లవి ॥

మొక్కితిఁగా అల్లనాఁడె మొరఁగులు మానుమని
తక్కులేక వలచినదాన నేనని
నిక్కపుటాసలు నాలో నిండియుండవివియని
పక్కవనాతోఁగూడి మన్నించుమని ॥ ఏల ॥

వేవలెల్లాఁ జేసితిగా సిగ్గులు వడకుమని
వేవేలు నావిన్నపాలు వినుమని
భావించునావల్ల నీకు పంతమెల్లాఁజేరెనని
నీవల్లఁ దప్పులేకుండా నెరవేరించుమని ॥ ఏల ॥

కప్పితిఁగాపయ్యద యీకపటము వాపెనని
చిప్పిలె నాచిత్తము నీచేఁతలనని
యిప్పుడె శ్రీవేంకటేశ యేలితివి నన్నువిట్టె
దప్పిదేరె మోవితేనెఁదనిపితినని. ॥ ఏల ॥ 74

నాదరామక్రియ

మీరే యెరఁగరా యిన్ని మేటిజాణలు
మారుమోములిఁకనేల మాటాడరాదా ॥ పల్లవి ॥

సతమైన కూరిమికి సాదించనేల
హితవైన వినయాలే యింపులుగాక
కుతిలంబులేని మతి కొసరనేల
రతికెక్కె చనవు మెరయుటగాక ॥ మీరే ॥

అనపద్ద చూపులకు నద్దాఁకలేల
వేసటలేక నవ్వేటే వేడుకగాక
నేసవాలవావులకు సిబ్బితియేల
మోసపోని కూటములే ముచ్చటలుగాక ॥ మీరే ॥

ఆయాలు సోఁకిన పవికచ్చికమేలా
చాయలు సన్నలునే చవులుగాక
యీయెడ శ్రీవేంకటేశ యింతిపిపూఁ గూడితిరి
రేయిఁబగలివే పెరరేఁపులుగాక. ॥ మీరే ॥ 75

శుద్ధదేశి

వెల్లవిరాయఁ బనులు వేసాలేలే
గొల్లదానవా పీవు కొంకవిఁకనేఁటికే ॥ పల్లవి ॥
కన్నులతేటలు వారె కళలు మోమునమీరె
చిన్నదానవా యింకా సిగ్గులేఁటికే
చన్నులకొండలమీద చంద్రవంకలవె వింటె
కన్నెపడుచవా నీవు కప్పి దాఁచనేఁటికే ॥ వెల్ల ॥
పాలుకొనెఁ బులకలు పమ్మె సిగ్గుమొలకలు
గోలదానవా యేమి గుట్టుదాఁచేవే
తూలుచును నీకొప్పు తుమ్మెదలెల్లా బెదరె
బాలదానవా వట్టిభయము నీకేఁటికే ॥ వెల్ల ॥
గాఁటపు నిట్టూర్పురేఁగె కమ్మని మోవెల్లరేఁగె
నేఁటిదానవా నీవు నివ్వెరగేలే
యీటువెట్టి శ్రీవేంకటేశుఁడిదె నిన్నుఁ గూడె
మాఁటుదానవా నీకు మతకములేఁటికే. ॥ వెల్ల ॥ 76

సౌరాష్ట్రం

మనలోనే యింతగద్దా మాఁటి మాఁటికి
వినిపించే వినవయ్యా విన్నపములెల్లను ॥ పల్లవి ॥
పక్కన నవ్వినప్పుడే భయమెల్లఁ బాసె నీవు
చెక్కు నొక్కినప్పుడే చింత దీరెను
యెక్కువ ప్రియములతో యేల వేడుకొనేవింత
మొక్కే నుండవయ్య నీకు మోహించినదానను ॥ మన ॥

దండఁ గూచుండినప్పుడే తగవులెల్ల నీదేరె
కొండల చన్నులంటఁగా కోరికె దక్కె
వెండియు నాకెంతేసి వినయాలు సేసేవు
పండేనయ్యా నీవద్ద నేబత్తిగలదానను ॥ మన ॥
కలసిన యప్పుడే కాయము తనివిఁబొందె
చెలిమి సేసినప్పుడే చెమరించెను
యెలమి శ్రీవేంకటేశ యీదేరితి నీ రతుల
చెలఁగే నిదిగోవయ్య సేవసేసేదానను. ॥ మన ॥ 77

దేసాక్షి

సరివచ్చెఁ గదవే చల్లేటి నీవలపులు
గరిమె నీరమణుఁడు గాలివంటివాఁడు ॥ పల్లవి ॥
తాలిమిగలవారికి తలఁపెల్లానీదేరు
అలరి కోపక త్తెలకాయాలు సోఁకు
యేల తప్పక చూచేవు యెఱఁగవా నీవిది
మేలిమి నీమగఁడు తుమ్మెదవంటివాఁడు ॥ సరి ॥
చెంతనున్నవారికి చేతికిఁ జిక్కు బనులు
పంతపు మగువలకుఁ బట్టుఁ జలము
మంతనమేమాడేవు మాఁటిమాఁటికి నాతోను
మంతుకెక్కె పతి నీడమానివంటివాఁడు ॥ సరి ॥
కూడినట్టివారికి గుణములెల్లా మంచివి
వేడుక వనితలకు వెలియే లోను
యీడనే శ్రీవేంకటేశునింతినీవు గూడితివి
తోడనితఁడెంచితే చంద్రునివంటివాఁడు. ॥ సరి ॥ 78

214—వ రేకు మాళవిగౌళ

ఏడనుండా నాసొమ్ము యెందు వొయ్యీనే
వీడెములో కప్పురమే వీనివలపెల్లను ॥ పల్లవి ॥

పంతమాడుకొనఁ గాని భావించ నాతనిరూపు
చింతించ నాలోనిదే చెప్పనేలే
దొంతిపెట్టి గొల్లెతలు దోమటిదొడుకఁగాను
బంతిచిక్కినట్టి మోవిపండు నే దాఁచితినే ॥ ఏద ॥

విచ్చి చెప్పఁగాని తనవింతచక్కఁదనమెల్ల
పచ్చి నాచూపులలోనే పదరనేలె
ముచ్చటఁ బదారువేలు ముడిచివేసినపువ్వు
తెచ్చి నేదాఁచుకొంటిని దేవర యెరఁగదా ॥ ఏద ॥

అట్టు నీ నారతి నాఅఁడి శ్రీవేంకటేశుఁ
దొట్టి వారసినవార వారయనేలె
అట్టె తొల్లిటివారి అరచేతి నిమ్మపండు
గుట్టున నేఁదీసుకొంటి గుఱుతులడుగరె. ॥ ఏద ॥ 79

హిందోళవసంతం

నేనునేనే చేఁతలలో నెరుసున్నదా
పీనుల వినుమంటేను వేసరేవుగాక ॥ పల్లవి ॥

కప్పుర మిచ్చితిఁ గాక కపకప నవ్వితినా
రెప్పల మొక్కితిఁగాక రేసు రేచేఁనా
ముప్పిరినెవ్వతెచేనో ముందువాడివచ్చి
దప్పితో నొక్కటొక్కటే తలచేవుగాక ॥ నేను ॥

చిగురందిచ్చితిఁగాక చేగోరు దాఁకించితినా
మొగమోటనుంటిఁగాక మంచికై కోనా
మగువ యెవ్వతెచేనో మర్మాలు తొరలి వచ్చి
పగటులనూరకే భ్రమసేవుగాక ॥ నేను ॥

రతులఁ గూడితిఁ గాక రాజసము చూపితినా
సతమై యుండితిఁగాక సాదురీతిని
గతిమై శ్రీవేంకటేశ కడపలోఁ గూడితివి
మతి నెవ్వతోఁ దలఁచి మలసేవుగాక. ॥ నేను ॥ 80

ముఖారి

అవునయ్యా దొరవౌదువన్నిటా నీవు
వివరముతోడి నన్ను వీరిడిఁజేసేవు ॥ పల్లవి ॥

యెవ్వతెనో సరివెట్టేవేఁటికి నాతోఁ జలము
పువ్వువంటి మనసిట్టె పూఁవనేసేవు
జవ్వనమదముతోనే సరినన్నుఁ జేరితేను
నవ్వులనె పొద్దువుచ్చి నాలినేసేవు ॥ అవు ॥

యెక్కడిదైనాఁ బిలిచేవెగసక్కెమెంత నీకు
లక్కవంటి వలపేల వుక్కునేసేవు
లెక్కలేని యాసతోడ తెమ్మని నేఁగొసరితే
జక్కవ చన్నులేముట్టి జాగునేసేవు ॥ అవు ॥

యెంతవదైనాఁ గూడేవేమి నేరుచుకొంటివి
వంతవంటి సిగ్గేఁటికి వాఁకనేసేవు
యింతలో శ్రీవేంకటేశ యిద్దరముఁ గూడితిమి
దొంతిమోవి తేనెలిచ్చి దొరఁజేసేవు. ॥ అవు ॥ 81

వసంతవరాళి

అతఁడిదె నీవిదె ఆసలెల్లా నెరవేరె
చేతికి లోనాయఁ బతి చెల్లునమ్మా ॥ పల్లవి ॥

మగఁడు నిన్ను మన్నించె మనసొక్కటాయనిఁక
నగవద్దా యిఁకనీవు నలినాక్షి
మగువలమున్నారము మంకుమీయలుకదీర్చ
బిగినీవు చేసినదే చేఁత యిఁకనమ్మా ॥ అత ॥

రమణుఁడు చెయి వట్టె రాజసము నీకుఁ దగు
చెమరించ నీకువద్దా చిగురుఁబోఁడి
అమరించఁగలము నీయెంకెకు నన్నిపనులు
విమలము నీపగటు విచ్చనవిదెమ్మా ॥ అత ॥

శ్రీవేంకటేశుఁడు గూడె చెలివలమేల్మంగవు
నీ వాతని మెచ్చవద్దా నీలవేణి
చేవదేరె మాకొలువు సేవలిట్టే సేసేము
కైవసమాయ రతులు కళదేరవమ్మా. ॥ అల్ల ॥ 82

మెంచబౌళి

ఎంతవానికెంతమాట యేలే యింత
మంతనాన నుండియును మాకుదీరదా ॥ పల్లవి ॥

కొప్పు దువ్వితేఁ బతిపైఁ గోపగించుకొనేవేమే
తప్పులేని తప్పుమోపి తమకింతురా
విప్పుచుఁ బ్రియము చెప్పి వేఁడుకొనీ నాతఁడే
దప్పిదేరె మోవిచూచి దయ వుట్టదా ॥ ఎంత ॥

ధీరతతోఁ జెక్కు నొక్కితేను విదిలించేవేమే
దూరులేని దూరుగట్టి దొమ్మి సేసేవు
సారపు నీసుద్దులెల్లా చవి సేసీనాతఁడే
ఆరీతినాతనిఁ జూచి ఆయము గరఁగదా ॥ ఎంత ॥

చిప్పిలఁ గాఁగిలించితే జీరవారెననేవేమె
చొప్పులేని చొప్పులెత్తి సూడువట్టేవే
అప్పఁడు శ్రీవేంకటేశుఁ డలమేల్మంగవు నీవు
చొప్పులుగాఁ బెంజెమట చూచి చింత వాయదా. ॥ ఎంత ॥ 83

శ్రీరాగం

ఎత్తరే ఆరతులిపె కింతులాల
హత్తెను శ్రీవేంకటేశు కలమేలుమంగ ॥ పల్లవి ॥

హరి వురముపైసొమ్ము అరతఁగట్టినతాళి
సరిలేని దేవుని సంసారఫలము
సిరులకుఁ బుట్టినిల్లు సింగారములవిత్తు
మెరుఁగుఁబోడి యలమేలుమంగ ॥ ఎత్త ॥

పరమాత్మునికి నాత్మభావములో కీలుబొమ్మ
కెరలుచునితఁడు భోగించే మేడ
సరసపు సముద్రము సతమైన కొంగుపైఁడి
అరిది సంపదలది యలమేలుమంగ ॥ ఎత్త ॥

శ్రీవేంకటేశుని దేవి చిత్తజునిఁ గన్నతల్లి
యీ విభుని కాఁగిటిలో యేచిన కళ
బూవపు పెండ్లి మేలు పొందిన నిధానము
ఆవల నీవల నీపె యలమేలుమంగ. ॥ ఎత్త ॥ 84

215-వ రేకు వరాళి

అంతేసి యెరఁగలేము ఆడువారము
మంతనాన విన్నవించే మన్నించవయ్యా ॥ పల్లవి ॥

నీతో నేమాటాడితే నిజము నిష్ఠూరము
నీతెరిఁగి మాటలెల్ల నీవాడవయ్యా
చేతి మీఁదనే వుండవి చేకొను నామొక్కులెల్లా
మాతలఁపు లీడేరించి మన్నించవయ్యా ॥ అంతే ॥

సారె నీతో నవ్వితేనే సరసమే విరసము
నారీతి చూచి నీవే నవ్వవయ్యా
గారవపు నాగోళ్ళు నీగడ్డము పైనుండవి
మారుకొని వేఁడుకొనే మన్నించవయ్యా ॥ అంతే ॥

చన్నుల నిన్నొత్తితేనే చలములే పలములు
వున్నతిఁ గాఁగిట నీవే వొత్తవయ్యా
అన్నిటా శ్రీవేంకటేశ అలమేలుమంగ నేను
మన్నించి కూడితివింకా మన్నించవయ్యా. ॥ అంతే ॥ 85

శ్రీరాగం

తలవంచు కొననేలే తరుణి నీకు
యెలమిఁదప్పకచూచీ నిదివో నీవిభుఁడు ॥ పల్లవి ॥

తాలిమిగలచెలికి తలఁపెల్లా నీదేరు
జాలిఁబొరలకున్న చవియా మేలు
నాలి నెరపకుండితే నవ్వులు వేళమేవచ్చు
యీలీలనే వుండరాదా యిదివో నీవిభుఁడు ॥ తల ॥

మాట వొడఁబడికై తే మనసులు గరఁగును
యీటుకుఁ బెనఁగితేమ యిచ్చక మవును
కూటములు గలిగితే గుణములు చక్కనవును
యేఁటికి నూరకుందాన విదివో నీవిభుఁడు ॥ తల ॥

తగవుల నడచితే తప్పదు సంతోషము
మొగమోట గలిగితే మోహమూమించు
జిగి యలమేలుమంగ శ్రీవేంకటాద్రివిభుని
యెగసక్యాలకే కూడితితఁదే నీవిభుఁడు. ॥ తల ॥ 86

బౌళి

నీకుదొరకితేఁగన నీవుమానేవా
మైకొని నన్నిన్నిటాను మన్నించునితఁడు ॥ పల్లవి ॥
నేసపెట్టిన పతిని చెప్పినట్టు సేయించుకో
దోసమా నీవేల దూరవచ్చేవే
యీసు రేఁచుక దొడ్డ హితవరివలెనే
పోసరించి నాకేల బుద్ధిచెప్పేవే ॥ నీకు ॥

చేతికి లోనైనవాని చెక్కు వేల మీఁటితేను
యేతులా నీకేల యెకసక్యాలు
కాతరించి నీవే దగ్గరిన చుట్టమవలె
ఆతుమై నీవేఁటికి నాయాలు తిద్దేవే ॥ నీకు ॥

కూడిన శ్రీవేంకటేశు గోరసేను గిరితేను
ఆడికల నీవేల అడ్డమాడేవే
నీడనలమేల్మంగను నేసు నాకంటె నెక్కుడా
చూడఁజూడ నీవేల జోహాఠనేవు. ॥ నీకు ॥ 87

మాళవశ్రీ

అప్పణిచ్చేనిదె నీకు ననుమానించకుమిఁక
చిప్పిలి మోహించిన నీచేతిలోనిదానను ॥ పల్లవి॥

యెంతసవ్వినా మేలే యెరిఁగిన విభుఁడవు
చెంతనుండి మరియేమి సేసినా మేలే
యింతమాత్రమునకే యెగ్గులెంచ తప్పులెంచ
సంతోసాన నీకులోనై సమ్మతించేదానను ॥ అప్ప ॥

అలయించినా మేలే ఆయములెరుఁగుదువు
కొలువు యిట్టె సేయించుకొన్నా మేలే
మలసినమాత్రానకే మచ్చరించ నెచ్చరించ
చెలఁగుదు నీపాదాల సేవసేసేదానను ॥ అప్ప ॥

చేరి కూడితివి మేలే శ్రీవేంకటేశుఁడవు
యీరీతినలమేల్మంగనేమన్నా మేలే
పారె యీమాత్రానకే జంకించ బొంకించ
మేరతోనుండుదు నిన్ను మెచ్చేటిదానను. ॥ అప్ప ॥ 88

సాళంగనాట

అన్నిటా నేరుపరిగా అలమేలుమంగ నీకు
చిన్నిచిన్నిముద్దులనే సిగ్గువిడిపించెను ॥ పల్లవి ॥

చవుల మెరసి నిన్ను సారెసారెఁ బేరుకొని
మనసు దనియ నాసె మాటలాడెను
కనుసన్న చూపులనె కప్పురవిడెములిచ్చి
తనువు దనియ నీపైఁ దలఁబాలు వోసెను ॥ అన్ని ॥

సన్నగడలతోడనే సానుపుచేరువనే
కన్నులుదనియఁగ దగ్గరి నిల్చెను
మన్ననలు దైవార మచ్చికలు పెడరేఁచ
విన్నపములు దనియ విన్నపాలు సేసెను ॥ అన్ని ॥

మాఁగిన మోవియిచ్చి మనసు గరఁచి యిట్టే
కాఁగిలి దనియ నీకుఁ గప్పెఁ బయ్యెద
వీఁగక శ్రీవేంకటేశ వెళఁదిఁ గూడితివిట్టె
రాఁగి వయసుదనియ రతికేలి నేసెను. ॥ అన్ని ॥ 89

శుద్ధవసంతం

అలమేలుమంగ యీకె ఆనుకవద్దనుండది
చెలరేఁగి కందువలు చిత్తగించవయ్యా ॥ పల్లవి ॥

తరుణిదేహమే నీకు తగుదివ్యరథము
గరుడధ్వజంబాపె కప్పుపయ్యెద
తురగములు రతులఁ దోలెడు కోరికెలు
సరినెక్కి వలపులు జయించవయ్యా ॥ అల ॥

దిండు కలపిఋఁదులు తేరు బండికండ్లు
అండనే పువ్వులగుత్తులాపెచన్నులు
కొండవంటి శృంగారము కోపునఁగల సొబగు
నిండుకొని దిక్కులెల్లా నీవేగెలువవయ్యా ॥ అల ॥

వెలఁదికంఠము నీకు విజయశంఖమదిగో
నిలువెల్ల సాధనాలు నీకునాపె
యెలమి శ్రీవేంకటేశ యిద్దరునుఁ గూడితిరి
పలుజయముల నిట్టే పరగవయ్యా. ॥ అల ॥ 90

716-వ రేకు గౌళ

ఏమిచూచేవు మాదిక్కు యివియేమేలు
నీమనసే యెరుఁగును నీవు నేసేమేలు ॥ పల్లవి ॥

మాటకుమాటాడఁబోతే మరియెన్నైనాఁ గలవు
మోటుపెట్టి నేము నీకు మొక్కేదే మేలు
పాటించి సతులకెల్లా పైఁడికొంగువరచిన
మేటివి నిన్నెందుకైనా మెచ్చేదే మేలు ॥ ఏమి ॥

చేఁతకుఁజేఁత నేసితేఁ జిక్కులెన్నైనాఁ గలవు
నాఁతినింతే నిలుచుండి నవ్వేదేమేలు
కాఁతాళించి చెలులకే గద్దెవెట్టితివురము
పూఁతవలపులనిన్నుఁ బొగడేదే మేలు. ॥ ఏమి ॥

నేసకును నేసచల్లఁ జేయికిఁ జేయి గలదు
పోసరించి నీకాఁగిటఁ బొందేదే మేలు
ఆసల శ్రీవేంకటేశ అలమేల్మంగను నేను
మోసపోక కూడితిమి మోహములే మేలు. ॥ ఏమి ॥ 91

వరాళి

ఎన్నఁడూనెరఁగమయ్య యిటువంటి పనులు
విన్ననాపెఁ గంటిమయ్య నేరుపులపొగుల ॥ పల్లవి ॥

నిన్నుఁజూచి వడదేరీ నెలఁత అల్లంతనుండి
కన్నులనే వలపులు కాచుకున్నవో
పన్నిన సిగ్గులువీడఁ బయ్యద జారఁగఁదోనె
చన్నులనే జవ్వనము సాదించీనో ॥ విన్న ॥

ఘాతలనె చెనకీని కాంత నీమోము చూచి
చేతులనె తమకము చిమ్మిరేఁగీనో
కాతరాన నీగుణాలు కదుఁగడుఁ గొసరీని
దూతికెవలెనే మాట దొమ్మి నేసీనో ॥ విన్న ॥

అక్కుపైనిలిచి కూడె నలమేలుమంగ నిన్ను
చక్కఁదనమెల్ల నీకు సంచమాయనో
గక్కన శ్రీవేంకటేశ కాయముఁ గాయమునంటె
పెక్కువ సింగారాలు పెనఁబెట్టెనో. ॥ విన్న ॥ 92

దేసాళం

అన్నేసి నాకునాకే ఆడుకోరాదు
యెన్నికొమ్మీ నామాటలితవైనయవుడు ॥ పల్లవి ॥

అలుకలు దీర్చితివి ఆయములంటితివి
చెలఁగి నీచెప్పినట్టు చేవేమయ్య
చెలపట్టేవేళగాదు సరిదాఁకీనిటమీఁద
తలఁచుకో నామాఁట తతి వచ్చినపుడు ॥ అన్నే ॥

చేయి మీఁదవేసితివి సిగ్గులెల్లాఁ బాసితివి
ఆయవాయ నీకువద్దమాడనయ్యా
రాయడించే చోటుగాదు రతికెక్కినప్పుడైనా
చాయకుఁ దెచ్చుకో మాట చవులైనయపుడు ॥ అన్నే ॥

కన్నులనే నవ్వితివి కాఁగిటఁ గూడితివి
మిన్నకైనా నిన్ను పారె మెచ్చేనయ్య
అన్నిటా శ్రీవేంకటేశ అలమేల్మంగను నేను
వన్నెకుఁ దెచ్చుకో మాట వహికెక్కినపుడు. ॥ అన్నే ॥ 93

## సామంతం

అప్పటమంటియుఁ జెప్పేవాముద్దులు
అప్పుడే అన్నియువింటినాముద్దులు ॥ పల్లవి ॥

అంగడికెల్లానెక్కెను ఆముద్దులు
అంగనలందరు విన్నారాముద్దులు
అంగమా నాకాడుకోను ఆముద్దులు నీకు
వంగవలన్నియుఁ బాపెనాముద్దులు ॥ అప్ప ॥

అరితేరెనింతలోనే ఆముద్దులు
అరచి కతలవంటివాముద్దులు
అరఁగాఁ బండినపంటలాముద్దులు
ఆరీతినే యియ్యకొంటినాముద్దులు ॥ అప్ప ॥

అలుకలిన్నియుఁబాపె నాముద్దులు
అలియని రతులలో నాముద్దులు
అలమేల్మంగను నేను ఆముద్దులు
అలమితి శ్రీవేంకటేశాముద్దులు. ॥ అప్ప ॥ 94

## భైరవి

ఆతనివగలెరఁగరమ్మలాల
చేతులువట్టి బలిమిసేయకురే మీరు ॥ పల్లవి ॥
నిద్దిరించేనంటాను నెలఁతలరాకలకు
వొద్దికెఁగాచుక వున్నాఁ డూరకే తాను
వొద్దికి రమ్మనీనంటా వొడివట్టి తియ్యకురే
యిద్దరు చెలులున్నారు యెక్కడా నేను ॥ ఆత ॥
మోనాననుండేనంటా ముచ్చటతోఁజెలులకు
ఆనక పొంచుక వున్నాఁడక్కడఁదాను
ఆనవెట్టినాతఁడంటానందరుఁబిలువకురే
లోననున్నవారికంటె గుట్టునేరుతునా ॥ ఆత ॥
చేసన్న సేసేనంటా సేమంతి బంతిని నన్ను
వేసె శ్రీవేంకటాద్రి గోవిందుఁడే తాను
సేసవెట్టి కూడినాఁడు చెరఁగు వట్టించకురే
బాసగొన్నవారికంటె బలువా నేను. ॥ ఆత ॥ 95

## ముఖారి

పువ్వుల వేసినవారిఁ బూఁపల వేతురటవే
నివ్వటిల్ల మీలోమాట నీవేయెఱఁగవా ॥ పల్లవి ॥
చేసన్న సేసినందుకు సెలవియ్యవలెఁగాక
మాసటీనివలె మారుమలయనేలె
ఆసపడ్డవేళ నీవు అంగీకరించకవుంటే
దోసమందురదినీవు తొల్లేమెఱఁగవా ॥ పువ్వు ॥
చెంతఁ గూచుండినందుకు సేసవెట్టవలెఁగాక
పంతగత్తెవలె మారుపలుకకువే
మంతనమైనవేళ మరఁగులు వెట్టితేను
ఇంతందురు లోకులబాద నీవెఱఁగవా ॥ పువ్వు ॥

ఇట్టికూడినందుకును యిచ్చగించవలెఁగాక
జట్టిబేరగానివలె సటలేఁటికే
గుట్టుతో శ్రీవేంకటేశుఁ గూడియుఁ గొసరితేను
దిట్టతనమందురు యీతెరఁగులెఱఁగవా. ॥ పువ్వు ॥ 96

217–వ రేకు సామంతం

వెన్న చేఁతఁబట్టుకొని వేఁడనేలే నేతికి
కన్నుచూపుల నతని గంపఁగమ్మ నేరవా ॥ పల్లవి ॥
చేరి చేయిచేఁత బట్టి సిగ్గున బాసడిగేవు
పోరచి నీవిభుఁడెందు వోయీనే యింక
సారెకు నీపయ్యదలో చన్నులు దాఁచినట్టు
తారసిల్లి రమణుని దాఁచనేరవా ॥ వెన్న ॥
వొంటిఁ జిక్కించుక నీవు వొట్టు వెట్టుకొమ్మనేవు
దంటయై వేరొకతెను తగిలీనట్టె
గంటువేసి పోఁకముడి గట్టిగాఁ గట్టినయట్టు
వొంటిగాకుండా నతని వొడిఁగట్టనేరవా ॥ వెన్న ॥
మొక్కలానఁ గాఁగిలించి మోవిముద్రలు వెట్టేవు
వెక్కసా శ్రీవేంకటగోవిందుఁడు నీకు
వొక్కమాటే కంఠహారమురమునఁ గట్టినట్టు
చక్కని నీమేనితోడ జంటనేయ నేరవా. ॥ వెన్న ॥ 97

సాళంగనాట

ఇద్దరూ సరిగెలువ నింతలోనే జూజమూ
వొద్దికై వొకరొకరు వూరకుంట గాక ॥ పల్లవి ॥
సలిగెమాటాడితేను సాదించేవారు గలరా
వొలుగులు వారఁగ నవ్వేదురుగాక
చెలిపంతమేమాడినా చెల్లించఁగవలదా
బలిమి నీవింతలోనే పచారించవలెనా ॥ ఇద్ద ॥

కొంగువట్టి తీసితేను కోపగింతురాయేమి
అంగవించి అందుకు లోనౌదురుగాక
అంగనల చేఁతలకు అంగీకరించవలదా
సంగతితో నీరాజనము చూపవలెనా ॥ ఇద్ద ॥

అక్కున నిన్నదిమితే నప్పుడూ జంకింతురా
చెక్కు నొక్కి కరఁగి మెచ్చింతురుగాక
యెక్కువ శ్రీవేంకటేశ ఈపె నిన్నుఁ గూడెనిట్టె
పిక్కటిల్లు నీనేర్పులఁ బెనఁగఁగవలెనా. ॥ ఇద్ద ॥ 98

లలిత

అన్నియుఁ దెలుసుకొందమాతఁడే వద్దనున్నాఁడు
మన్నన గనుకొందము మరవకురే ॥ పల్లవి ॥

మనసువచ్చినవారి మాటలే చవులుగాక
యెనయనివారితోడ నేఁటిసుద్దులు
చనవు దానిచ్చితేను సాదించ నేనేరనా
పనిగలయందాఁకాఁ బదరకురే ॥ అన్ని ॥

జోడుగూడినట్టి వారి చూపులే యింపులుగాక
యీడుగానివారికొసరెంతైనానేమే
వాడికగలయప్పుడు వంచు కొననేరనా
జాడకు వచ్చినదాఁకా చలమేఁటికే ॥ అన్ని ॥

రతిఁ గూడినట్టివారిరచనలే మెచ్చుగాక
కతలు చెప్పేటివారి గతులేఁటివే
యితవై శ్రీవేంకటేశుఁడింతలోనే నన్నుఁగూడె
తతివచ్చెనిఁక మీఁద తలవంచనేఁటికే. ॥ అన్ని ॥ 99

శంకరాభరణం

నేరుచుకోవేనీవు నిక్కము దంటతనము
అరితేరితే నిన్నునటు రట్టుసేయఁడా ॥ పల్లవి ॥

చెక్కు చేతితోడనింకా సిగ్గువడేవు పతితో
మక్కువనేకతవేళ మరఁగేఁటికే
పక్కనఁ గన్నెవుగాఁగా పాలార్చఁ గాకతఁడు
వెక్కసపుఁ బ్రౌఢవైతే వెల్లవిరి సేయఁడా ॥ నేరు ॥

నాలివేసి పానుపుపై నవ్వులు నవ్వేవు నీవు
కోలుముందై వమీఁదఁ గొంకనేఁటికే
పోలించి ముగ్ధవుగాఁగా పొదిగిఁగాకాతఁడు
ఆలరి గద్దరివైతే నాయాలు సోఁకించఁడా ॥ నేరు ॥

పొంచినట్టి రతివేళ బొమ్మల జంకించేవు
మంచమెక్కి వావులింకా మానవేఁటికే
అంచెనురమెక్కించెఁగా నలమేలుమంగవని
నించి శ్రీవేంకటేశుఁడు నీకంటె మించఁడా. ॥ నేరు ॥ 100

ముఖారి

నీఁవుగావరాఁగా దాఁగే విధమేఁటికే
తోపుమాకుడిందునేది దొరసానివిపుడు ॥ పల్లవి ॥

నీరాక గోరుకొని నిలుచున్నాఁడితఁడు
యీరీతినే వద్దనుంటే నేల లోఁగేవే
పేరే నా వరుస గాక పెనఁగేటినారతులలో
దూరల్లా నీదేకాదా దొరసానివిపుడు ॥ నీఁవు ॥

మాటలు నీవాడేవంటా మలసు కొన్నాఁడతఁడు
యేఁటికే నన్నుఁజూచి యేల లోఁగేవే
కూటమే నాదిగాక గురుతులు సోకించేటి
తూఁటరివి నీవుగావా దొరసానివిపుడు ॥ నీఁవు ॥

సరినీవు చూచేవంటా సన్నలు సేసీ నతఁడు
యిరవై నేఁ దిట్టేనంటా నేల లోఁగేవే
అరిది శ్రీవేంకటేశుఁ డలమేలుమంగ నేను
తొరలఁ గూడితిమిదే దొరసానివిపుడు. ॥ నీఁవు ॥ 101

పాడి

ఏమని వూరడించేవో యిఁక నీచిత్తముకొద్ది
దామెన త్రిప్పితోఁడ తలవంచీనదివో ॥ పల్లవి ॥

చెలి నినుఁ జేరవచ్చి చేతులెత్తి మొక్కఁగాను
చెలరేఁగి చన్నులపైఁ జేయి చాఁచేవు
వెలఁదితో నవ్వులకు వేళావేళలు లేవా
పెలవుల నవ్వులనె సిగ్గువడీనదివో ॥ ఏమని ॥

అంగన బాగాలిచ్చి ఆకు మడిచీయఁగాను
యెంగిలి వేసేవు మోవి యిందరిలోన
గుంగిలి సరసాలకు కొంతైనా మరఁగువద్దా
సంగతి గాదని నీతో సన్నసేసీనదివో ॥ ఏమని ॥

సుదతి పైపై నీకు సూడిగాలు సేయఁగాను
జవళిఁ బాదాలు చాఁచి పారె నంచేవు
కవగూడితివి శ్రీవేంకటేశ తగవే కదా
పవళించి యింకా నీతో సంతమాడీనదివో. ॥ ఏమని ॥ 102

218-వ రేకు దేవగాంధారి

బాపు బాపు యిఁకనాకుఁ బరిణామము
అవమలెల్లానాని అదియే నావలపు ॥ పల్లవి ॥

మంతనాన నీవు నాపె మాటలాడఁగాఁ జూచి
చింతలెల్లఁ బాసి యేక చిత్తమాయను
వంతులకు నే నీకు వలతునాపెకు నీవు
అంతకంటె వలతువు అదియే నావలపు ॥ బాపు ॥

చలివాసె యిద్దరును సరసమాడఁగఁ జూచి
బలిమి నాజన్మము సఫలమాయెను
అలరి నే నీకు లోను ఆపెకు నీవులోనై
అలవాటాయఁ గనక అదియే నావలపు ॥ బాపు ॥

మంచముపైనిద్దరూ నెమ్మదినుండఁగాఁ జూచి
పంచమై నామేనెల్ల చల్లనాయను
యెంచఁగ శ్రీవేంకటేశ యిద్దరము నీబొమ్మ
అంచెలఁ గూడితిమిదె అదియే నావలపు. ॥ బాపు ॥ 103

భూపాళం

ఎగ్గుపట్టి నీకేలే యిందుకుఁగాను
దగ్గరి పైఁ జేయిచాఁచి తమకించరాదా ॥ పల్లవి ॥
వెక్కసాలంతేసి వద్దు విభుఁడు పరాకైతే
యిక్కువలంటఁగరాదా యింకా నీవు
దిక్కులు చూచితేనేమి దేహము నీమీఁదవదే
చిక్కించుక నేయరాని నేఁత వేయరాదా ॥ ఎగ్గు ॥
అలుకలంతేసి వద్దు అతఁడు కొలువైవుంటే
వలపు రేఁచఁగరాదా వన్నెతో నీవు
వెలి విపరివనేమి వెంటనే నీవుండానవు
చలమెల్ల సాదించి జట్టి గొనరాదా ॥ ఎగ్గు ॥
యెగసక్కెలంతవద్దు యింతలోనే అతఁడుంటే
జిగిఁ గాఁగిలించరాదా చెలఁగి నీవు
అగపడి శ్రీవేంకటాధిపుఁడు గూడెనిట్టే
మిగులా నీవు రతుల మెప్పించరాదా. ॥ ఎగ్గు ॥ 104

లలిత

ఇంకనేఁటివెరపు యిన్నియు మంచివే కాక
సంకెదీర బొమ్మలను సాదించేనా ॥ పల్లవి ॥
వట్టిసిగ్గులు నీకేల వద్దనున్నది వనిత
యెట్టు నేసినా విన్నదేఁటికనేనా
జట్టిగొన్న నీచేఁతకు సమ్మతించనేకాక
కట్టఁగడవారివలెఁ గాకు నేసేనా ॥ ఇంక ॥

మూసి దాఁపిరములేల మోవినున్నవి కెంపులు
నీసుద్దులు వాఁడిసేసి నేరమెంచేనా
వేసనట్టెవేసి నీతో వేడుకపడుదుఁగాక
మూసటీలవలె నీతో మారుమలసేనా ॥ ఇంత ॥

సెలవుల నవ్వులేల చేతికి లోనాయఁ బని
అలరి కూడితివిఁకనడ్డమాడేనా
మలసి శ్రీవేంకటేశ మాలోనిదే ఆపెగాక
వెలుపటివారివలె వింతసేసేనా. ॥ ఇంత ॥ 105

### ఆహిరి

ఎంతకెంత సేసేవు యెమ్మెలీడను
పంతము చెల్లినమీఁద పాలార్పఁ దగదా ॥ పల్లవి ॥

సిగ్గువడి వున్నాపెను సెలవి నవ్వుదురా
దగ్గరి పైఁ జేయివేయఁదగుఁగాక
కగ్గుదేరీఁ గెమ్మోవి కాటుకకన్నుల మొక్కి
తగ్గక నీ చిత్తములో దయవుట్టఁదగదా ॥ ఎంత ॥

మానాపతి అయినాపెను మనసు సోదింతురా
అనుకొని మెచ్చఁదగవొఁగాక
నానెఁజెమటల మేను ననలొత్తెఁ బులకలు
తానకమై మతిలోన దయవుట్టఁదగదా ॥ ఎంత ॥

చేరి కాఁగలించినాపెఁ జిక్కించి కొసరుదురా
కోరికెలు మీరనిట్టె కూడుతగాక
మేరతో శ్రీవేంకటేశ మెలఁత నిన్నునెనసీ
తారుకాణ నీరీతినే దయవుట్టఁదగదా. ॥ ఎంత ॥ 106

### మలహరి

నీవల్లనే కదవే నీమగఁడు రతికెక్కె
ఆవటించ నీకే కలవంతలేసి బుద్దులు ॥ పల్లవి ॥

హితవుగల సతికి యొరపరికము లేదు
పతిమాటే తనమాటై పరగుఁగాని
సతులెందరుండినాను చంచలము దోఁచదు
అతివరో నీకే కలవంతేసి బుద్ధులు ॥ నీవల్ల ॥

యిరవెరిఁగినకాంత యెదమాటలాడించదు
సరవి మాటాడుఁ బతివముకానను
పరులవాదుకుఁ బోదు భయముతేదేమిటాను
అరయ నీకే కలవంతేసి బుద్ధులు ॥ నీవల్ల ॥

నేరుపుగల మగువ నెరుసులకుఁ జొరదు
మేరమీరి రతులనే మెప్పించును
యీరీతి శ్రీవేంకటేశునిట్టే నీవు గూడితివి
ఆరితేరి నీకే కలవంతేసి బుద్ధులు. ॥ నీవల్ల ॥ 107

## శ్రీరాగం

ఏనాఁటికేవాడు యేమనేవు
నీ నాటకములెల్ల నీకేతెలుసును ॥ పల్లవి ॥

దగ్గరి నీగుణములు తలపోయుచుండఁగాను
కగ్గి నీతో నెరపేటి గర్వమనేవు
సిగ్గువడి యప్పటిని చెక్కు చేతనుండఁగాను
అగ్గలమై చింతించే అలుకలనేవు ॥ ఏనా ॥

పొదిగి నీచేఁతలెల్ల పొగడుతానుండఁగాను
వెదకి వెదకి యాడేవెంగమనేవు
నిదురకన్నులతోడ నిన్నుఁ గొంత చూడఁగాను
గుదిగుచ్చి తమ్మరించే కోపమనేవు ॥ ఏనా ॥

కలసి మెలసి నిన్నుఁ గాఁగిలించుకొనఁగాను
వెలసి పెనఁగి బిగిసితిననేవు
బలిమి శ్రీవేంకటేశ పైకొని కూడితి నిన్ను
మలసి మెచ్చితే నిన్ను మతకమనేవు. ॥ ఏనా ॥ 108

219-వ రేకు  మంగళకౌశిక

కందము విందము దన కతలెల్లాను
పందెమిదే బాజమిదే పలుమారు నేఁటికే ॥ పల్లవి ॥

మగనిముందరనే మాటలాడి నాపెతోను
జగడా లడుతురా పారెసారెకు
తెగువలేమి గల్లాను తెరమరఁగునఁ గాక
మొగము వద్దమునిదే ముందపెత్త రేఁటికే ॥ కంద ॥

ఆతఁడు చూడఁగానే ఆయాలంటి ఆపెమీఁద
చేతులు చాఁపుదురా చెలరేఁగి
పీతులేమి యెంచినాను విన్నమొన్ననేకాక
జీతమిదే కొలువిదే పిగ్గులేఁత వేఁటికే ॥ కంద ॥

శ్రీవేంకటేశుఁ బొత్తుల నేసవెట్టే ఆపెను
కావరించి జంకింతురా కనుసన్నల
యీవేళ నన్నుఁగూడె యీతఁడే నానాయకుఁడు
భావమిదే కాయమిదే పలువేఁత లేఁటికే. ॥ కంద ॥ 109

లలిత

నీకు నవ్వులు రావటే నెలఁతల దిక్కుచూచి
దాకొని యింతట నమ్మ దయఁజూడఁగాదా ॥ పల్లవి ॥

నిండు రాజసముతోడ నీవాతని వద్దనుండి
యెండకన్ను నీడకన్ను నెరిఁగేవటే
వెండియు పతిఁబాసిన విరహపు సతులకు
దండగపు తలపోఁత బొమ్మి వేసుఁగాక ॥ నీకు ॥

మదనరాగముతోడ మగనికాఁగిటనుండి
యెదిటివారినినిన్ను నెరిఁగేవటే
అదనుగాచుక రతికాసపడే యింతులకు
చదురపు తమకము చంపివేసుఁగాక ॥ నీకు ॥

శ్రీవేంకటేశ్వరుని చేతికి లోను సేసుక
మావంటివారి నీవు మరచేవకే
యీవేళనే మమ్మునిద్దరు మన్నించితివి
కైవసపుమదములు కారాదులొ(గాక. ॥ నీకు ॥ 110

దేసాక్షి

ఉపకారమింతేకాని వొరటుగాదు
కపటాలుమాని సతి(గా(గిలించవయ్యా ॥ పల్లవి ॥
మంకుగాదు చెలియ నీమనసు చూచేనంటా
వుంకువ సిగ్గులతోడ నూరకున్నది
సంకెగాదు నిన్ను( దనచన్నులు నాటించితేను
అంకె( గుమ్మెలయ్యీనంటా నట్టె మూసె( బయ్యెద ॥ ఉప ॥
తిట్టుగాదు నీగుణము తెలుసుకొనవలసి
బెట్టీమాటలనిన్ను( బెదవులను
అట్టు సేయదాపె నిన్నాఅడి( బెన(గకున్న
దిట్టతనము నేరక దిగేవంటాను ॥ ఉప ॥
గబ్బితనములుగాదు కా(గిలించి పట్టినిన్ను
తబ్బిబ్బుగాకుండ రతి(దనిపేనంటా
అబ్బురపు శ్రీవేంకటాధిప నిన్ను(గలసె
జొబ్బిల( బ్రేమము నీకు( జూపేనంటాను. ॥ ఉప ॥ 111

నారణి

ఏలగడించుకొనేవు యెక్కడాలేనిసుద్దులు
తాలిమి( బానుపుచేరి తమకించరాదా ॥ పల్లవి ॥
జంకెనచూపులచేత చలివాపె(గాకయుంతి
కొంకు(గొసరుల నిన్ను(గోపగించునా
వంకల చంద్రుల నించి వా(డివెట్టె(గాకనీకు
కంకిగా రతులలో ఘాత సేసునా ॥ ఏల ॥

నిట్టూర్పు గాలిచేత నిన్ను నేదదేర్చెఁగాక
ఇట్టిగొని వుంకించి కొసరవచ్చునా
బట్టబయలు మాటలపందిలిగాఁ బెట్టెఁగాక
నెట్టుకొన్న తిట్లకో నేరమెంచునా ॥ ఏల ॥
చిగురుఁజేతులచేత జిగిఁగాఁగిలించెఁగాక
వొగరుఁబంతాల నిన్ను వొరయించునా
అగపడి శ్రీవేంకటాధిప కూడితివిట్టే
మొగమోడెఁగాక నీకుమోవిగంటిసేసునా. ॥ ఏల ॥ 112

ధన్నాసి

నేనేల కాఁగిలించేను నెంతనెవ్వతెనైనా
కానుకలాయమోహము కదుమెచ్చవలదా
మచ్చరములెల్ల మానె మనసొక్కటాయ నాకు
లచ్చనలు నీమోవిపై లలినుండఁగా
చొచ్చి యధరామృతము సొమ్ము పదిలముగాను
పచ్చిముద్రలు వెట్టె నీపని మెచ్చవలదా ॥ నేనే ॥
చింతలిన్నియునుఁ బాసె నెలవుల నవ్వువచ్చె
పొంతనుండి నీలోనే బుసకొట్టఁగా
దొంతినున్న వలపులు తూరుపెత్తేవేళలకు
అంతలో పొలివారించె నది మెచ్చవలదా ॥ నేనే ॥
చేతికి లోనాయ రతి నేస పిడికటవిండె
నీతల నన్ను శ్రీవేంకటేశ కూడఁగా
జాతితో నిద్దరమును చద్దికి వేఁడికిఁగాను
యేతులఁ దోడు గడించె నిది మెచ్చవలదా. ॥ నేనే ॥ 113

సాళంగనాట

ఇందరితో నేకతాలు యెందాఁకాను
మందలించి ఆతనికే మచ్చికలుచూపవే ॥ పల్లవి ॥

మోహమే నిజమైతే ముచ్చటలు నిజమే
సాహసము నిజమైతే జయమూ నిజమే
వూహా పోహలు సారె వువిదతో నేలే
కూహకములేల పతికొంగు వట్టి తియ్యవే ॥ ఇంద ॥

నయములు గలితేను ననుపులుఁగలవే
ప్రియములు గలిగితే పిలుపులుఁ గలవే
దయవుట్టఁ జెప్పియంపే తగువిన్నపములేలే
నియతి నాతని నీలోనికిఁ దియ్యరాదా ॥ ఇంద ॥

చనవులు దొరకితే సంతసాలు దొరకును
చెనకులు దొరకితే సిగ్గులు దొరకును
యెనసెను శ్రీవేంకటేశుఁడు విన్నింతలోనే
చనుమొనలనొత్తి బాసలు గొనరాదా. ॥ ఇంద ॥ 114

220-వ రేకు శంకరాభరణం

ఏల పెనఁగేవునాతో నిట్టె విన్నవించుమని
వేళలెరఁగక నీతో వివరించఁగాని ॥ పల్లవి ॥

ఆయాలు సోఁకిన మాటలవియే యితవుగాక
చాయపాటైనవెల్లా చవిపుట్టీనా
నీయెడ కాపె నేరుచు నేమూఁగొంతనేరుతు
వేయైనా నీవడుగక పెళ్లనాడఁగాని ॥ ఏల ॥

సొలసి సొలసి చూచే చూపులే వేడుకగాక
అలవోకలవి యెల్లా నాసరేఁచీనా
అలరి నిన్నాపె చూచు నావెనుక నేనుఁజూతు
బలిమి దెలియక నేఁ బచరించఁగాని ॥ ఏల ॥

గక్కనఁ గూడినయట్టి కలయికే మేలుగాక
తక్కక పెనఁగినవి తమినించీనా
యిక్కువ శ్రీవేంకటేశ యిద్దరము గూడితిమి
చెక్కులు నొక్కక నీపై చెయి వాఁచఁగాని. ॥ ఏల ॥ 115

### రామక్రియ

మాకేమి బుద్ధి చెప్పేవు మాటి మాటికి
జోకలతో నీవాపెకు చుట్టమవే కావా ॥ పల్లవి ॥
మక్కువ గలవాఁడవు మానిని వేఁడుకోరాదా
చెక్కుచేతితోడ లోనఁ జింతించీని
యెక్కువ తక్కువ మాటలిద్దరము నాడుకొంటే
చొక్కముగా నీవాపెకు చుట్టమవే కావా ॥ మాకే ॥
నగవులవాఁడవు నవ్వించరాదా ఆపెను
వగ విరహానఁ దలవంచు కున్నది
యెగసక్యాలు మాలోనెటువలెనుండినాను
సొగసి నీవాపెకు చుట్టమవే కావా ॥ మాకే ॥
అట్టె చెనకేవాఁడవాపె చెక్కు నొక్కరాదా
దట్టపు నీరతిఁగూడి దగ్గరున్నది
గుట్టున శ్రీవేంకటేశ కోరినన్నుఁ గూడితివి
చుట్టిచుట్టి తొల్లేపెకు చుట్టమవే కావా. ॥ మాకే ॥ 116

### ముఖారి

అంతదాననా నేను అనవెట్టఁదగుదునా
వింతవలపులు నాపై వేసితివి చాలదా ॥ పల్లవి ॥
వద్దనుండి మొక్కించేవు వనితలచే మొక్కులు
బద్దులు నీవి చాలవా పలుమారును
వొద్దికె నప్పటిఁగొన్ని వుపచారాలు వలెనా
తిద్దుబడి నోరుచుకో తిద్దితివి చాలదా ॥ అంత ॥
చెలులచే సారెసారె చేయివట్టి తీయించేవు
చలమునీది చాలదా సాదించను
మలసి మావల్లనీకు మందెమేళాలువలెనా
నిలువెల్లాఁ దరితీపే నించితివి చాలదా ॥ అంత ॥

అట్టె తెరవేయించేవు అందవారి చేతనెల్ల
రట్టులువివి చాలవా రాఁపుసేయను
దిట్టవై శ్రీవేంకటేశ తిరమై కలసితివి
మెట్టి పట్టుకొని నన్నుమించితివి చాలదా. అంత ॥ 117

కాంభోది

కొంత వోరచుకోరాదా కోపగించేమా
బంతినున్న మాగోరు బారచాఁచీనా ॥ పల్లవి ॥

పంతానకే పెనఁగేము పైపై నూరకే నిన్ను
చెంతనుండి యేమైనాఁ జేయవచ్చేమా
వంతులకే సొలసేము వారివీరివలె మరి
దొంతిఁబెట్టి వలపుల దొమ్మిసేసేమా ॥ కొంత ॥

ఆసలకే పిలిచేము అప్పటి విన్నిందులోనే
బాసగొని నీకొంగు పట్టుకుండేమా
వాసులకే నవ్వేము వన్నెల నీమేనుచూచి
వేసాలంటా నిన్నునిట్టే వెంగెమాడేమా ॥ కొంత ॥

సిగ్గులకే లోఁగేము చిత్తడి చెమటలను
కగ్గువెట్టికొని నిన్నుఁ గాఁకరేఁచేమా
విగ్గుల శ్రీవేంకటేశ నీవెనన్నుఁ గూడితివి
దగ్గరి వుండినదాన తడఁబడేనా. ॥ కొంత ॥ 118

నాదరామక్రియ

ఆతని భ్రమయించే (చవే?) వే అందనున్నాఁడు
యేతలునెమ్మెలుఁ జూపేవిప్పుదే మాతోనా ॥ పల్లవి॥

చన్నులు ఘనములైతే సాధించవే రమణుని
కన్నులు ఘనములైతే కాఁడి పారఁ జూడవే
యెన్న నీసింగారాలు యెవ్వరికిఁ జూపేవు
పన్నిన సవతివింతే పగటు మాతోనా ॥ ఆతని ॥

వలపు చిత్తాననుంచే వంచుకోవే నీవిభుని
పలుకుల నేర్పులుంచే బచరించవే
సొలపుల నీనటన చూచేవారిందెవ్వరే
చెలిమికత్తెలమింతే చేతలు మాతోనా ॥ ఆతని ॥

సిగ్గులు నెలవినుంచే శ్రీవేంకటేశు మంచవే
నిగ్గులు చెక్కులనుంచే నీటు చూపవే
యెగ్గులేక ఆతఁడే యిద్దరినేలెను నేఁడు
వెగ్గళించి మరినేటి వింతలు మాతోనా. ॥ ఆతని ॥ 119

## సామంతం

ఇంకా నీచిత్తము యేమనే నిన్ను
అంకెకు రావు సిగ్గులు ఆఱడాయ వలపు ॥ పల్లవి ॥

చలము సాదించరాదు చనువు మెరయరాదు
పిలిచి చన్నులంటేవు ప్రియముతోడ
కలకల నవ్వేవు కప్పురము చల్లేవు
చలివాయవు సిగ్గులు చండిపడె వలపు ॥ ఇంకా ॥

పేరుకొని దూరరాదు పెనఁగి మొక్కఁగరాదు
నారువోసేవు నామీఁద నయగారాలు
మేరమీరి చెనకేవు మెచ్చి విడెమిచ్చేవు
తీరవెంతైనా సిగ్గులు దిమ్మురేఁగె వలపు ॥ ఇంకా ॥

గక్కన జంకించరాదు కాయము మరవరాదు
యెక్కువ శ్రీవేంకటేశ యిట్టె కూడితి
దక్కి నాకు లోఁగేవు తమవెల్ల నిమిరేవు
తక్కువగావు సిగ్గులు తతిగొనె వలపు ॥ ఇంకా ॥ 120

221-వ రేకు

నిన్నటినుండిఁ జూచేను నీసరితలు
యెన్నికెకెక్కెదెల్లో యిందరిలో నేను ॥ పల్లవి ॥

చెంతలఁ జేరినవారిని చెక్కులు నొక్కేవు
    అంతనింతానుండ వారినాదరించేవు
    దొంతులు వెరిగి గొల్లదోమటాయ వలపు
    యెంతటి దాననయ్యేనో యిందరిలో నేను ॥ నిన్న ॥

మాటలాడినవారిని మనసులు గరఁచేవు
    మూటఁ జూచినవారినిఁ జొక్కించేవు
    వాటమై వరత వచ్చె వనితల కోరికలు
    యీటు వెట్టుకొన నేను యెవ్వరిఁ బోలుదును ॥ నిన్న ॥

కూడిన కాఁగిటివారి కొప్పులు దువ్వేవు
    మేడెపు రతులవారి మెప్పించేవు
    వాడుదేరె జవ్వనాలు వంతుల శ్రీవేంకటేశ
    యీడ నన్నుఁ గూడితివి యెంతభాగ్యమోనాది. ॥ నిన్న ॥ 121

మధ్యమావతి

ఇంకనేఁటి విచారాలు యెందాఁకారా
    అంకెపాటు తమకాలు లావుసేసెఁ గదరా ॥ పల్లవి ॥

పట్టరాదు నీవయసు పాయరాదు నీపొందు
    యెట్టూననరాదు నిన్ను నేమి సేతురా
    గుట్టువేఁచె మదనుఁడు గుమిగట్టెఁ గోరికలు
    అట్టయితి నీచేఁతలాఅడికెక్కెఁ గదరా ॥ ఇంక ॥

చెప్పరాదు నీమనసు చించరాదు నీవలపు
    యెప్పుడూ నేనొక్కజోడె యేమిసేతురా
    చొప్పులెత్తె పువ్వుటమ్ము సోలినిండెఁ బులకలు
    దప్పిగొంటి నీసుద్దుల తతి వచ్చెఁగదరా ॥ ఇంకా ॥

తుంచరాదు నీమదము దొబ్బరావు దినములు
    యించుకంతె నాసిగ్గు యేమిసేతురా
    కొంచక శ్రీవేంకటేశ కూడితివి నన్నువిట్టె
    పంచల నీమన్ననలు పాటమాయఁ గదరా. ॥ ఇంక ॥ 122

## పాడి

రేలే యెక్కడిసుద్ది రేమమాట వినవయ్యా
నాలితో రుక్మిణిఁ దెచ్చేనాఁడు లేదా నీకు ॥ పల్లవి ॥

చెలి నిన్నుఁ బిలువఁగ చెయివట్టి తియ్యఁగాను
సెలవి నవ్వులతోడ సిగ్గువడేవు
కొలఁదిమీరసీబుద్ది కొలనిలో గొల్లెతల
నలుగడఁ బైకొనేటినాఁడు లేదా నీకు ॥ రేలే ॥

పడతి మోవియ్యఁగాను బలిమి గోరనంటఁగ
అసరి తప్పించుకొనేవప్పటి నీవు
కదఁగి పదారువేలు కాఁగలించుకొనఁగాను
నదుమనే యీబుద్ది నాఁడు లేదా నీకు ॥ రేలే ॥

కొమ్మ నినుఁ గూడఁగాను కుచముల నొత్తఁగాను
దొమ్మి శ్రీవేంకటేశ యింక నలసేవు
యెమ్మెల భువియు సిరి (యుః) యిరువంకఁ బెండ్లాడఁగ
నమ్మికతో యీబుద్ది నాఁడు లేదా నీకు. ॥ రేలే ॥ 123

## వరాళి

ఇందవయ్య వీడెమిఁక నెరవులేవి
సందులేని కూరిమికి జగడము లేవి ॥ పల్లవి ॥

చిత్తములేకములైతే సిగ్గులెందు వెదకేది
కొత్తవలపులైతేను కొంకఁ జూచేది
పొత్తుల భోగములైతే పొద్దులు దెలియనేది
అత్తిన సంసారఫలమయి వుండుఁగాక ॥ ఇంద ॥

వాడికెలు గలిగితే వంచన సోదించనేది
వేడుకలు మించితేను వెలువలేవి
ఆడుకోలు మాటలకు నవుగాములు మరియేవి
యీడనే జన్మఫలము లీదేరుఁ గాక ॥ ఇంద ॥

కూటములు గలిగితే గురుతులు వెట్టనేది
వాటపు నవ్వులకును వరుసేది
మేటి శ్రీవేంకటేశుఁడ మించి నన్నుఁ గూడితివి
పాటించి జవ్వన భాగ్యఫలమంటుఁ గాక. ॥ ఇంద ॥ 124

శుద్ధవసంతం

ఇద్దరుఁ గదిసి కొంకనిఁక నేఁటికే
చద్దివేఁడి సరసాలు సరిచూడరాదా ॥ పల్లవి ॥
కదలించేవపునవునే గక్కున విభునితోడ
పెదవిమరఁగునను పెమమాటలు
వుదుటుఁ దమకమున నోపిక కలిగితేను
యెదుటి మరుసాముస కియ్యకొనరాదా ॥ ఇద్ద ॥
పన్ని వేసే వవునవునే పసరి యాతని మీఁద
కన్నురెప్ప మరఁగుల కాముబాణాలు
సన్నల మీలోనింత చనవులు గలిగితే
నున్నతపు రతికేలి నొరయఁగ రాదా ॥ ఇద్ద ॥
నెట్టన నొత్తేవేమే నీవు శ్రీవేంకటేశ్వరు
పుట్టిన పయ్యెదమాటు పూబంతుల
అట్టుగాఁ గూడితివి మిఱఁగ రాజసము మించి
తొట్టిన మదములను దొమ్మి సేయరాదా. ॥ ఇద్ద ॥ 125

కన్నడగౌళ

దిట్టనా నేనంత యేమి దేవరవన్నిటా నీవు
యెట్టైనా నెగ్గులెంచక యీడేర్పుమీ ॥ పల్లవి ॥
నయగారి మాటలెల్ల నమ్మితిఁ గనక యిట్టే
భయము విడిచినీతోఁ బలికే నేను
దయగలవు గనక తడఁబడక యేపొద్దు
ప్రియములు చెప్పి నిన్నుఁ బిలిచే నేను ॥ దిట్ట ॥

ముంచిన నీచేతలకు మోహించిన దాననై
పొంచి వుడిగేలు సేసి పొలసే నేను
కంచముపొత్తువాఁడవు గనక నీపాదాలకు
వంచనలేక యేల వడిమొక్కే నేను ॥ దిట్ట ॥
కూడిన వాఁడవు గాన కొంకక శ్రీవేంకటేశ
వేడుక నీతో నవ్వి వెలసే నేను
యీడు లేక మన్నించితి వి న్యుకొంటి నన్నిటికి
పాటితో నీయిచ్చకానఁ బరగితి నేను. ॥ దిట్ట ॥ 126

222-వ రేకు కేదారగౌళ

ఏమి నేరుచు కొంటివింతేసి నీవు
కామిను లీసుద్దివింటే కాఁకనిన్ను రేఁచరా ॥ పల్లవి ॥
కలసి మెలసి యిట్టే కాంత నిన్ను వేఁడుకోఁగా
అలసి వున్నాఁడనంటా నట్టె పీఁగేవు
వలచిన సతి గాఁగా వడిఁ గిందుపడెఁ గాక
పెలుచ వేరొక్కతయితే పెను అట్టు సేయదా ॥ ఏమి ॥
యిచ్చకములే సేసి యింతి నిన్నుఁ జెనకఁగా
కొచ్చకుమీ మేనంటా గుట్టు సేసేవు
నిచ్చ నీదేవులు గాఁగా నేరమెంచదాయఁ గాక
పచ్చిగా వేరొక్కతైతే బలిమెల్లాఁ జూపదా ॥ ఏమి ॥
కందువకు నిన్నుఁ బిలిచి కలికి నిన్నుఁ గూడఁగా
అందముగాఁ బరవశమైతిననేవు
యిందునె శ్రీవేంకటేశ యీకె నీవు గాఁగాఁ గాక
సందడి వేరొక్కతైతే చనవు మెరయదా. ॥ ఏమి ॥ 127

ఛాయానాట

ఆఁడుజాతెల్లానొక్కటే అందరికి నొక్కచాలే
వాఁడి తనగోరే అయితే వద్దనేవారెవ్వరు ॥ పల్లవి ॥

సిగ్గువడ్డ నిన్నుఁ జూచి చిత్తమెల్లా నీరాయ
అగ్గలమై నిన్ను నాదే యాపె మాటకు
కగ్గుదేర నీవు మున్ను కట్టుకొన్న బయిరూపము
వొగ్గి అడక పోవునా వోరుచుకో యిఁకను ॥ అఁడు ॥

తలవంచే నిన్నుఁజూచి దైలువారె నాచెమట
చెలరేఁగి ఆపె నిన్నుఁ జేసేచేఁతకు
యెలమి నీవేదుకకు యెత్తుకొన్న యెత్తుకోలు
తెలిసిన వాఁడవిఁక దించవచ్చునా ॥ అఁడు ॥

తేలగిలే నిన్నుఁ జూచి తెలివొందె నామొగము
కోలుముందై ఆపె నిన్నుఁ గూడఁగాను
యీలీల శ్రీవేంకటేశ యిటు నన్నుఁ గూడితివి
వేళకు వచ్చిన మేలు విడువఁగ వచ్చునా. ॥అఁడు॥ 128

పాడి

రారే యింకానతని రవ్వసేతురా
ధీరుఁడైనవానినంత తెమలించవచ్చునా ॥ పల్లవి ॥

నయగారి వానికిఁ గా నంటుతోడి సరసాలు
ప్రియునికిఁ గా మంచిప్రేమమెల్లాను
క్రియ గలవానికిఁ గా క్రిందిమీఁది విచారాలు
భయము లేనివానికి పట్టినదే పంతము ॥ రారే ॥

ఆసగలవానికిఁ గా అందరితో వినయాలు
బాసగల వానికిఁ గా పాలకూళ్ళు
వేసరని వానికిఁ గా విచ్చనవిడి నవ్వులు
దోసమొల్లనివానికి తోఁచినదే హితవు ॥ రారే ॥

పనిగల వానికిఁ గా పైపై తమకములు
యెనసిన వానికిఁ గా యేకాంతాలు
ఘన శ్రీవేంకటేశుఁడు గలసె నన్నింతలోనే
యెనలేక యీతనికి యెక్కినదే వయసు. ॥ రారే ॥ 129

## గౌళ

ఏలయ్య యింతేసి మమ్ము యిటు రట్టుసేసేవు
తాలిమితోడుత నీదయలోనివారము ॥ పల్లవి ॥
కనుఁగొన చూపులనే కరఁగించితివనేవు
వినయాలు చెప్పనీకు వింతవారమా
పెనఁగి మోవితేనెల పిలిచి విందువెట్టేవు
వెనకా ముందరా నీకు వినయాలవారమా ॥ ఏల ॥
సరుగ మంచముపైనాసలఁ గూచుండుమనేవు
సరుసకు రాను నీసరివారమా
యెరవుసేయక మాతో నేకతములాడేవు
అరసి నీకు బుద్ధిచెప్పేయంతేసివారమా ॥ ఏల ॥
కలసిన రతులెల్లా ఘనముగాఁ బొగడేవు
తొలుతనే నీకంటె దొడ్డవారమా
చెలఁగి శ్రీవేంకటేశ చేకొని కూడితివిట్టే
పొలసిన నీవంటి పోలికలవారమా. ॥ ఏల ॥ 130

## సాళంగనాట

పొంచి యేమి సేసినాను పుచ్చకాయలోర్చుఁ గాక
యెంచి వేలఁజూపితేను యితరములోర్చునా ॥ పల్లవి ॥
కన్నుల నొకతె నిన్ను కాఁతాళించి తిట్టితేను
వెన్నెలరేకు నవ్వులు వెదచల్లేవు
నిన్నువంటిచేఁతలు నేఁడు మాకు నున్నవా
వెన్నదీసినట్టి చల్ల వేఁడనెట్టివారము (?) ॥ పొంచి ॥
పొలసి సిగ్గుననాపె బొమ్మల నదలించితే
చెలరేఁగి చెలరేఁగి చెక్కునొక్కేవు
తలఁపులో నీవలె తాలిమి మాకున్నదా
వొలిసి యీలకూరకు నుప్పడిగేవారము ॥ పొంచి ॥

కడు వాఁడికుచములఁ గాఁగిలించి వొత్తితేను
జడియక ఆపెకిట్టే సంతసించేవు
కడఁగి శ్రీవేంకటేశ కలసితివిఁక నేము
వడియని మోవితేనె వారవట్టువారము. ॥ పొంచి ॥ 131

ముఖారి

అడుగరే చెలుఁలాల అంతేసి నేనెరఁగ
బడివాయఁడాసలకో పంతాలకునో ॥ పల్లవి ॥

నగవొక్కటేకాని ననిచి రెంటికి వచ్చు
జగడానకో లోలో సరసానకో
తగినట్టి బలుదొర తానేల మొక్కీనే
యెగసక్యాలకో మరి యింపులకునో ॥ అడు ॥

పిలుపొకటేకాని పెనఁగ రెంటికి వచ్చు
వలపులకో వట్టి వారకానకో
వెలలేని నేరుపరి వేఁడుకొననింత యాలే
తలఁపు దెలుసుకోనో దంటతనమో ॥ ॥అడు ॥

కూడినదొక్కటే కాని గురుతు రెంటికి వచ్చు
వేడుకలకో రతివేసాలకో
యీడనే శ్రీవేంకటేశుఁ డిన్నిటా నన్నునేలె
వాడికలకో విందువహి కెక్కనో. ॥ అడు ॥ 132

223-వ రేకు భైరవి

వలపుపచారాల వనితలము
వులుగులిగెత్తఁగాను (?) వోపుదువా నీవు ॥ పల్లవి ॥

నగవులే తెలుపులు నవ్వులలో సుద్దులయితే
పగటు మీరఁగనట్టే పంచవన్నెలు
చిగురుటధరమున చిందఁజొచ్చె నింతలోనే
వొగరువేసునో యేమో వోపుదువా నీవు ॥ వలపు ॥

మాటలే తేనెలు మాటలలో తేటలయితే
గాటమైన మిరియాలకంటేఁ గారాలు
వాటమై నాలికమీఁద వడిగొని వచ్చినవి
వూటలైన యీ యెంగిలికోవుదువా నీవు ॥ వలపు ॥
కలయికలే చల్లన కలయికలలోపల
వెలలేవి రతులెల్లా వేఁడివేఁడ్లు
యెలమి శ్రీవేంకటేశ యెనసితివి మాచేతి
వులివచ్చి చేఁతలకు నోవుదువా నీవు. ॥ వలపు ॥ 133

సామంతం

నీకే తెలుసునాపెకు నీకంటేఁ దెలుసు
వాకు విష్టారాల మీలో వంతువెట్టేవారమా ॥ పల్లవి ॥
సందడించి నీవయివింతి సణఁగులు చల్లఁగాను
విందువలె నీ వాపెను వేఁడుకోఁగాను
కందువచూడఁ గన్నులు గలవారమింతే నేము
చెంది మీతో సాకిర్లు చెప్పేటివారమా ॥ నీకే ॥
పంతమాడి నీకు చెలి పగటులు చూపఁగాను
యెంతకైనా నీవాపెతో నియ్యకోఁగాను
సంతలోని పనివలె సమ్మతించేవారమింతే
బంతిఁబెట్టి మిమ్ము నొదఁబరచేవారమా ॥ నీకే ॥
కాయమిచ్చి సతి నిన్ను కాఁగిటఁ గూడఁగాను
నీయంత శ్రీవేంకటేశ నీవు మెచ్చఁగా
పాయపు వలపు తొల్లే పాలువట్టేవారమింతే
నాయములు చెప్పి మిమ్ము నవ్వేటివారమా. ॥ నీకే ॥ 134

మాళవి గౌళ

విభుఁడు నీపై భక్తితో పేఁడె వున్నాఁడు
సభలో మాకెల్లా నీవు చనవియ్యవమ్మా ॥ పల్లవి ॥

చలము సాదించఁగాను జగడాలు దిద్దరాదు
నలువంకఁ దగవులే నడపవమ్మ
వెలయుచుఁ దిట్టఁగాను విన్నపాలు సేయరాదు
చలువైన శాంతానఁ జక్కఁగావమ్మా ॥ విభు ॥
సమ్మతించననఁగాను సందడి మాటాడరాదు
నిమ్మపండందుకొంటే నీవే నేనమ్మా
యెమ్మెలు నెరపఁగాను యియ్యకోలు సేయరాదు
వుమ్మడి మీఁదటెత్తులు వూహించవమ్మా ॥ విభు ॥
యింత సిగ్గువడఁగాను యెరుకలు సేయరాదు
వింతలు సేయక తెర వేయవమ్మ
చెంతలనే నిన్నుఁగూడె శ్రీవేంకటేశుఁడు లోలో
బంతినే మోవితీపులు పచారించవమ్మా. ॥ విభు ॥ 135

## లలిత

నాకే కాచుకుంటివా నడుమ నీవు
యీకతలెల్లా నేర్చి యెందు వోతివే ॥ పల్లవి ॥
చెంతల నాతనిమాటే చెల్లఁబెట్ట వచ్చేవు
యెంత తగవరివే యేమే నీవు
పంతపురమణుఁడూర బావయై రాఁగాను
యింతేసి బుద్దులు చెప్పకెందు వోతివే ॥ నాకే ॥
కూడఁగట్టి నాలోనిగుట్లే అడిగేవు
యేడకేడ నీనేర్పులేమే నీవు
నీడనున్న రమణుని నిందలిందరాడఁగాను
యీడ నీవుత్తరాలాడకెందు వోతివే ॥ నాకే ॥
కందువనాతని నన్నుఁ గాఁగిలించఁ జేసితివి
యిందుకా నీజాణతనాలేమే నీవు
అందపు శ్రీవెంకటేశుఁ డక్కడా నిక్కడా నేఁడు
యిందెను చేసిన చేఁతలెందు వోతివే. ॥ నాకే ॥ 136

మంగళకౌశిక

కానవచ్చెఁ గదే మీకు కాంతలాల
నాననిచ్చితేనే కొంత నయము వచ్చీని ॥ పల్లవి ॥

మనసులోపలి చింత మాటలోనే కానరాదా
మననేమి సోదించేవే మగఁడాతఁడు
కొనగొనలనే వస్త్ర గుట్టుననుండుటే మేలు
పనివడి పిసికితే పసురు వేసీని ॥ కాన ॥

ముంచిన వలపుతీపు మోవిమీఁదఁ గానరాదా
యెంచనేలే గుణాలు ప్రాణేశుఁ డాతఁడు
అంచలనిచ్చకమాడి ఆసలనుండుటే మేలు
కంచముపొత్తుకుఁబోతే కారాలు సోఁకీని ॥ కాన ॥

కాయము సోఁకినరతి కళలోఁ గానరాదా
యేయెడను శ్రీ వేంకటేశుఁడాతఁడు
పాయక కూడెనితఁడు పంతముగొనుటే మేలు
వాయఁబోతే కొనగోరు వాఁబాలు నేసీని (?). ॥ కాన ॥ 137

హిజ్జిజి

దానికేమి తప్పదింకా తానే నేను
కానుకలు పచరించ కాలమెల్లా వలెనా ॥ పల్లవి ॥

మాటలే మూటలాయ మంతనములాడఁగాను
యేఁటివే తనసుద్దులు యెందాఁకానే
పాటించి తా మగఁడైన ఫలమిది చాలదా
కూటమికిఁ గొసరఁగ కొలువులో వలెనా ॥ దాని ॥

చూపులే రూపులాయ చూడఁగాఁ జూడఁగాను
యేపునఁ దనయెమ్మెలు యెందాఁకానే
చేపట్టి తాఁ బెండ్లాడేచేఁత యిదే చాలదా
తీపులు పచరించను తెరలోనే వలెనా ॥ దాని ॥

నవ్వులే పువ్వులాయ నాపైఁ దనమోహమున
ఇవ్వరు నెరఁగనివా యెందాఁకానే
రవ్వగాఁ గూడె శ్రీ వెంకటరాయఁడిది చాలదా
వువ్విళ్ళూర సన్నసేయ వొద్దనిట్టే వలెనా. ॥ దాని ॥ 138

224-వ రేకు హిందోళవసంతం

చెల్లునయ్య నీవు నాకుఁ జేసే చేఁత
యెల్లవారిలోన నిది యెక్కుడా నాకు ॥ పల్లవి ॥

చనవిచ్చితివి నీవు చలము నే మానితి
యెనసి వేఁడుకొనేవు యెక్కుడా నాకు
పెనఁగితివిట్టే నేఁడు బిగువులు సడలితి
యినుమారు పంతమిచ్చేవెక్కుడా నాకు ॥ చెల్లు ॥

పయ్యద నీవంటితివి పనులకు లోనైతి
యియ్యరాని బాసయిచ్చే వెక్కుడా నాకు
నెయ్యము పైవేసితివి నీవే నేనైయుంటి
యెయ్యెడ చూచినా నవ్వేవెక్కుడా నాకు ॥ చెల్లు ॥

కందువ దెలిపితివి కాఁగిలించుకొంటె నిన్ను
యిందరూ మెచ్చ మన్నించే వెక్కుడా నాకు
కందర్పగురుఁడ శ్రీ వెంకటరాయ కూడితివి
యిందూ నందూనేలితివెక్కుడా నాకు. ॥ చెల్లు ॥ 139

శంకరాభరణం

ఇద్దరూ నిద్దరే మనమేమి చెప్పేదే
బద్దుగా దాపెను మెచ్చెఁ బ్రహ్లాదవరదుఁడు ॥ పల్లవి ॥

చక్కని మొకముచూపి సారెసారె మాటలాడి
చిక్కించెనాపె తొలుత చేరియాతని
మిక్కిలి మేలుదియై మేను చెమరించఁగాను
పక్కన నాపెను నవ్వెఁ బ్రహ్లాదవరదుఁడు ॥ ఇద్ద ॥

పీఁటమీఁదఁ గూచుండి ప్రియములు చెప్పి చెప్పి
దూఁటి చన్నులనొత్తెను తొలుతాతని
పాటించి యాతని మోవిపండు చూచి నోరూరఁగా
జాటగానాపెను నవ్వెఁ బ్రహ్లాదవరదుఁడు ॥ ఇద్ద ॥

కాఁగిలించుక యిందిర కన్నులవలపు చల్లి
ఆఁగెను శ్రీ వేంకటేశు నౌభళానను
చేఁగదేరఁ జొక్కియాపెఁ[1]జూచి అతఁడె తానై
పాఁగినరతుల నవ్వెఁ బ్రహ్లాదవరదుఁడు. ॥ ఇద్ద ॥ 140

సాళంగనాట

నడుమఁ జెమట భవనాశియేరు మీకునబ్బె
అడియాలముగ లోలోనందెఁగా మీవలపు ॥ పల్లవి ॥

యెదురఁ గొండపైనెక్కి యిందిర నీపైఁగుచము
లెదురుచాఁచి వొత్తెనేదకు నేద
కదిసి శ్రీ నరసింహ కాఁగలించితి వాపెను
అదన నిందుకు నందు నందెఁగా మీవలపు ॥ నడుమ ॥

యీడనుండి తన పాదమింతి నీతొడపైఁ జాఁచి
యీడుజోడుగాఁ గూచుండెనిచ్చ యెరిఁగి
వేడుక నీమోవినాపె విందుగా మోవంటితివి
అడానీడా దోఁటిగా నేఁడందెఁగా మీవలపు ॥ నడుమ ॥

నీనీడ ఆపెపైఁబారి నీపైనాపెనీడవారి
తానకమై రెంటా మీరు తగిలితిరి
పూని యహోబలమునఁ బొంచి శ్రీ వెంకటేశుఁడ
ఆనకమై రెంటాఁ బెంపైయందెఁగా మీవలపు. ॥ నడుమ ॥ 141

1. ఇందు యతిభంగము. లేక, 'చూచి' లోని చకారముతో యతి కలిపి తృప్తిపడవలెనా?

గౌళ

ఏమందునే పీనిమాయ లెన్నైనాఁ గలవు
కామించి నన్నునేలె కమ్మటీని చూడరే ॥ పల్లవి ॥

కొప్పున రాలీ విరులు గురుతులు చూడరే
చిప్పిలీఁ జెమటలివె చేరిచూడరే
వుప్పతిల్లే పులకలనున్నాఁడు చూడరే
కప్పీఁ బచ్చడము నాకు కమ్మటీనిఁ జూడరే ॥ ఏమం ॥

గందపుఁబేఁట్లు రాలీఁ గమ్మటీనిఁ జూడరే
చిందీ లేఁతనవ్వులు నెలవులఁ జూడరే
అందమైన బుసకొట్లవి గొన్నిజూడరే
అందుకొనీ నా చన్నులంతలోనే చూడరే ॥ ఏమం ॥

వాడుమోవియును వింతవాసనలూఁ జూడరే
వేడుకకాఁడై వచ్చి వేఁడుకొనీఁ జూడరే
వీడెమిచ్చీఁ గోన తిరువెంగళేశుఁడై వచ్చి
కూడెను శ్రీ వెంకటాద్రి కొండమీఁదఁ జూడరే. ॥ ఏమం ॥ 142

లలిత

వినవే విభునిమాట వింతదానవా
చెనకేటి వేళనింత సిగ్గులు వడుదురా ॥ పల్లవి ॥

యీసు లేని వాఁడతఁడు యిచ్చకురాలవు నీవు
తాసులవంటివే నీతలఁపు లెల్లా
నేస వెట్టినాఁడతఁడు చేయివట్టితివి నీవు
వాసులకు నీవుతల వంచుకొందురా ॥ వినవే ॥

సరసపు వాఁడతఁడు చాయకు వత్తువు నీవు
సరిబేసి వంటివే మీచనవులెల్లా
తెరవేసినాఁడతఁడు తెరమై నిలిచితివి
శిరసువంచుక నీవు చెక్కుచేతనుందురా ॥ వినవే ॥

శ్రీ వెంకటేశుఁడతఁడు శ్రీ మహాలక్ష్మివి నీవు
పూవు వాసనవంటివే బుద్ధులెల్లాను
భావించి కూడెనతఁడు పైకొంటి విట్టినీవు
తావుల రతుల నిట్టే తమకింతురా. ॥ వినవే ॥ 143

కన్నడగౌళ

ఇంత సేసినవాఁడవు యిది నేరవా
కాంత వున్నభావము కందువ రావయ్యా ॥ పల్లవి ॥

చెక్కుల కేఁతచిగురు చేతిలోఁ దామరపువ్వు
వొక్కపరే రెండూనబ్బెను విదకును
యెక్కడ యేసునో మరుఁడు యెవ్వరి మర్మమంటునో
చొక్కముగ నీసతిఁ జూతువు రావయ్యా ॥ ఇంత ॥

తెప్పల ముత్యాలవాన తేసులనే మీలయీఁత
అప్పుడే రెండూఁ గలిగెనంగనకును
తప్పులెవ్వరివల్లనో దైవికమెట్టున్నదో
చొప్పులీ పనితవల్లఁ జూతువు రావయ్యా ॥ ఇంత ॥

చిత్తములో నీరూపు చింతలు నీమీఁదను
హత్తెను రెండూ నిట్టే అతివకును
కొత్తగా శ్రీ వెంకటేశ కూడితివింతక ముందు
జొత్తుల చెమటచెలిఁ జూతువు రావయ్యా. ॥ ఇంత ॥ 144

225-వ రేకు నాట

నీతోను సరి దొంక నేనోపను
కాతరించినట్టి నీకమునన్నదానను ॥ పల్లవి ॥

చెక్కునొక్కి పేఁడుకొంటే నేదలెల్లాఁ దేరిచితి
మొక్కితిఁ జూమ్మీనీకు మొన్నమొన్ననే
తక్కరివిద్యలుయేమీఁ దలఁచకుమీ అయ్య
చిక్కఁగా వలచిన నీచేతిలోనిదానను ॥ నీతో ॥

పాదములు పట్టుకొంటి పంతములు నీకిచ్చితి
ఆదిగొన నే నవ్వితి నప్పు డప్పుడే
కాదుగూడదనకుమీ కాఁకలు నేయకుమయ్యా
యేదెసచూచినా నీకునింటిలోనిదానను ॥ నీతో ॥

యిచ్చకములు నేసితినియ్యకొంటి నన్నిటికి
కొచ్చి శ్రీ వెంకటేశ నేఁగూడితి నేఁడే
ఫచ్చినేఁతలెల్లాఁ జేసి పదరకుమీ అయ్యా
కచ్చుపెట్టుక వుండే నీ కాఁగిటిలోదానను. ॥ నీతో ॥ 145

రామక్రియ

ఊరకున్నదంటానేల వొరయఁగ వచ్చేవు
నేరుపులకెల్లానిది నెపమింతే కాక ॥ పల్లవి ॥

పట్టరాదు ముట్టరాదు పడఁతుల మోహము
గుట్టుదెలిసినదాఁకా గురిగాదు
అట్టిదివి నిన్నాపె యాఅడినేయ నోపునా
పట్టిన వ్రతముతోడి బలిమే కాక ॥ ఊర ॥

చెప్పరాదు చూపరాదు చెలుల కోరికలు
ముప్పిరి మాఁటాడుదాఁకా ముచ్చటాడదు
తప్పనివాఁడవు నీతో తారుకాణ కోపునా
తెప్పగా నీతో నవ్వేతెలివే కాక ॥ ఊర ॥

పాయరాదు తోయరాదు పడఁతుల సంగములు
చేయి మీఁదయినదాఁకా సిగ్గువడ (వీడ?) దు
యీయెడ శ్రీవేంకటేశ యింతి నీవురాన నిల్చె
వాయకు గర్వించేదా సలిగింతే కాక. ॥ ఊర ॥ 146

ఆహిరి

నే నేరుపవలెనా నెలఁతకు నివియల్లా
సావఁ బట్టుకోనేరదా సకియ నీమనసు ॥ పల్లవి ॥

నవ్వులనే నీవింత నాలిసేసేవాఁడవౌత
ఎవ్వరు నెఱఁగరా యెమ్మెలేఁటికి
నివ్వటిల్లఁ గైలాటాలు నేఁ బెట్టితిననేవింత
జవ్వని యాపెఱఁగదా చల్లని నీగుణము ॥ నేనే ॥

జంకెననే నీవప్పటి సందుకొనేవాఁడవౌత
పొంకాన వచ్చేదేకాదా పొద్దువొద్దుకు
సంకెదీర నిన్నాపెతో జగడాలు వెట్టితినా
అంకెల నాపెఱఁగదా అచ్చపు నీసాజము ॥ నేనే ॥

కందువనింతులఁ జూచి కలసేటి వాఁడవౌత
చందమయ్యేకాదా (?) సారె సారెకు
పొందితి శ్రీవెంకటేశ పొరుగున మమ్మిద్దరి
ముందర నాపెఱఁగదా ముచ్చట నీవలపు. ॥ నేనే ॥ 147

బౌళిరామక్రియ

నేరుపరులకునెల్లా నీవు నేసినదే పాడి
అరయఁ గడపరాయ అంతవాఁడవౌదువు ॥ పల్లవి ॥

కందువమాటలనే కంకణాలు గట్టికట్టి
సందడిఁ బెండ్లాడేవు చతురుఁడవు
చందమామగుటుకల సారెనవ్వి వావులెల్లా
అందలానఁ బెట్టుకొంటి వంతవాఁడవౌదువు ॥ నేరు ॥

పోరచి మోవితేనెలు పొదిగి తోడంటువెట్టి
సారెకు విందువెట్టేవు చతురుఁడవు
కోరి నిన్నుఁ జూచితే నాకొనచూపుల ముత్యాల
హారాలుగా వేసుకొనే వంతవాఁడవౌదువు ॥ నేరు ॥

వొల్లనే చేతులు చాఁచి వుడివోని వలపులు
చల్లి వుంకువలిచ్చేవు చతురుఁడవు
యెల్లగా శ్రీవెంకటాద్రినెనసి నావిన్నపాలు
అల్లంతనే వింటివంతవాఁడవౌదువు. ॥ నేరు ॥ 148

ధన్నాశి

సాము సేతువుగా నీవు సరుస రాముఁడవై
యీమగువనేరుపులు యివి చూడరాదా ॥ పల్లవి ॥

బొమ్మల విండ్లచేత పూఁచి చూపుల యమ్ముల
కుమ్మరించి చెలి నీపై గురులేసీని
సమ్మతించి యిరువంక చన్నుల కాంతులు సారెఁ
జిమ్ము పయ్యదలోఁ బుట్టి చెండ్లాడీని ॥ సాము ॥

గక్కన బిసకాండపు కరముల సన్నలను
అక్కజపు నీతోఁ గోలాటమాడీని
చెక్కుచెమట గోరులఁ జిందకుండా మీఁటుచు
చక్క బుట్టటకొమ్ములు సాదించీని ॥ సాము ॥

చిగురుమోవిమాటల చేకత్తుల పంతాలఁ
దగిలి నీపైనాపె దండ వెట్టీని
నగుతా శ్రీవెంకటేశ నంటున నీవు గూడితి
ఆగపడి నీగరిడినన్నిటా మించీని. ॥ సాము ॥ 149

ఆహిరి

ఏమయ్య యిందుకు నిన్నేమందును
కామించవలదా కైకొని నీవిపుడు ॥ పల్లవి ॥

గాలించి గాలించి కలికి మాటలాడఁగా
లాలించవలదా లలనఁ గొంత
పోలించి పోలించి పొగడఁగా నప్పటిని
పాలించవలదా పయికొని నీవిపుడు ॥ ఏమ ॥

సోదించి సోదించి సుద్దుల నిన్ను మెచ్చఁగా
ఆదరించఁగ వద్దా అన్నిటా నీవు
సాదించి సాదించి సరి నీతో నవ్వఁగా
మోదించవలదా మొదల నీవిపుడు ॥ ఏమ ॥

కరఁగించి కరఁగించి కాఁగిట నిన్నుఁ గూడఁగా
వీరయించవలదా వీందుల నేఁడు
సిరులుమింపఁగ మించ శ్రీవెంకటేశుఁడుగూడె (డుఁదకూడి?)
యిరవుకోవలదా యిచ్చకములిపుడు. ॥ ఏమ ॥ 150

226-వ రేకు మాళవిగౌళ

మాతోనింకానా మజ్ఞాతాయను మాకు (?)
చేతికి లోనైనమీఁదఁ జెప్పవలెనా ॥ పల్లవి ॥
ఇంగిలి సతుల నీవు సారెసారె నమ్మించఁగా
అంగడిఁ బడినవె నీ అన్నమాటలు
యెంగిలిగా నీమోవి యెవ్వరైనాఁ జేయఁగాను
ముంగిట మెరసెను నీముసిముసి నవ్వులు ॥ మాతో ॥
చేరి పదారువేలకు నేసలు నీవు వెట్టఁగా
ఆరీతిఁ బడెనవే నీ అన్నిచేఁతలు
కోరికలు మించినట్టి కొలనిసతులచేత
నీరువంక తుంగైనవి నీగుణాలు ॥ మాతో ॥
యింపుల రాచకూఁతురునెత్తుక నీవు రాఁగానే
సంపద మించినవి నీచతురతలు
ముంపున శ్రీవెంకటేశ ముందె నన్నుఁ గూడితివి
చెంపల నిలిచెను నీసిగ్గులెల్లాను. ॥ మాతో ॥ 151

భైరవి

చిత్తము రా నేవలెల్లఁ జేతువుగాక
కొత్తలా మీయిద్దరికిఁ గొంకనేలే యిఁకను ॥ పల్లవి ॥
వెలవి నవ్వునిండితే సిగ్గులేల పెంచేవే
నిలువున నవిరెండు నీవాళ్ళవే
వలపే పూవఁగాను వాసనలు మానునా
కొలువులో పతితోడఁ గొంకనేలే యిఁకను ॥ చిత్త ॥

తనువు చెమరించితే తలయాల దాఁచేవే
నినుపునవి రెండు నీవాళ్ళవే
మనసు గరఁగఁగాను మచ్చికలు మామనా
కొనితెచ్చేవా బుద్ది కొంకనేతే యింకను ॥ చిత్త ॥
మఱపు పైకొంటేను మాటలేల కొదికేవే
నెఱతనాలవి రెండూ నీవాళ్ళవే
చెఱితలమేలుమంగ శ్రీవెంకటేశుఁడు గూడె
గుఱియైన పనులకు కొంకనేలే యిఁకను. ॥ చిత్త ॥ 152

శంకరాభరణం

నేఁడె సుక్కురారము నెలఁతలాల
పోఁడిమి సేవసేయరే పుణుఁగుకాపు ॥పల్లవి ॥
పన్నీటి కాలువలు పారీనిఁజూడరే
అన్నిటాఁ గొండవంటి శ్రీహరిమీఁదను
యెన్నఁనభిషేకమంత్రాలిదె చెప్పేరు వినరే
తిన్నని పుణుగుకాపు దేవునికి నేఁడు ॥ నేఁడె ॥
రాలీని కప్పురరజమిదె చూడరే
నీలమేఘమువంటి యీ నీరజాక్షుపై
తాలిమితో జాలువారీ తట్టుపుణుఁగదిగోరే
వోలింపఁ బుణుఁగుకాపు పురుషోత్తమునికి ॥ నేఁడె ॥
అలమేలు మంగతోడి హారాలు నేవించరే
వెలయ ధరించెను శ్రీవెంకటేశుఁడు
పలువిందులారగించె బాగాలు యియ్యరే
చెలఁగీ పుణుఁగుకాపు శేషాద్రిపతికి. ॥ నేఁడె ॥ 153

సౌరాష్ట్రం

ఏఁటిదో నీచిత్తము నేమెఱఁగమయ్యా
పాఁటమైన వెల్లవిరివారమయ్యా ॥ పల్లవి ॥

సిగ్గువడితిమింతతో సెలవి నీవు నవ్వఁగా
యెగ్గొ తప్పొ యేమంటినో యెరఁగమయ్యా
దగ్గరి సేవ సేసితి తగినదొరవు నీవు
నిన్నలఁ గుచ్చితములు నేరమయ్యా ॥ ఏఁటి ॥

వెరగందితివింతలో వేఁడుకొనే నిన్నుఁజూచి
మొరఁగులిందేమున్నవో మొక్కేమయ్యా
పరిసీతు లోనయితి మంచిదేవరవు నీవు
మెరసి నీతోఁ బెనఁగ మేము నేరమయ్యా ॥ ఏఁటి ॥

చెమరించితిని నీవు చేరి నన్నుఁ గూడఁగాను
తమక మా తడఁబాటో తలఁచమయ్యా
అమర శ్రీవెంకటేశ అలమేల్మంగను నేను
అమరిన రతిసిద్ధమాడమయ్యా. ॥ ఏఁటి ॥ 154

మేఁచబౌళి

నీవారమిన్నిటాను నీకంటెనెక్కుడు లేరు
సేవలు సేసేము నీవు చిత్తగించవయ్యా ॥ పల్లవి ॥

సేసినచేఁతలు నీవే చెల్లఁబెట్టుదువు గాక
యీసరి మానేరుపులు యేమున్నవి
నేసపెట్టి రాజు వలచినదే దేవులందురు
రాసికెక్క నీసొమ్ము రక్షించుకోవయ్యా ॥ నీవా ॥

పట్టిన నీపంతమే బలుపు సేతువు గాక
యెట్టైన మాగుణములు యేమి చూచేవు
అట్టె పరుసమంటితేనదియే బంగారందురు
పెట్టని చోట్లఁ బెట్టి పెద్ద సెయ్యవయ్యా ॥ నీవా ॥

కూడిన నీకూటముచే గురులు సేతువు గాక
యీడనే మాయాసోదాలేమున్నవి
యేడను శ్రీవెంకటేశ యేలితేనే బంటందురు
పాడేటివారము నిన్ను బత్తి చేకోవయ్యా ॥ నీవా ॥ 155

ముఖారి

ఆయలవాటే చూచి అప్పటిమాతో నేఁడు
చాయలనీపని కెంత సాము సేసెనో ॥ పల్లవి ॥

వీడెమియ్యఁగలఁ గాక వీడెమిచ్చే చేతుల
తోడఁ దోడఁ బెనఁగఁగా దొబ్బఁగలనా
వోడక నిష్ఠూరానకొడిగట్టే సతులనుఁ
గూడి యేమి సేయించుకొని వచ్చెనో ॥ ఆయ ॥

మాటలాడఁగలఁ గాక మంచితనమైన నోట
తేటగా నవ్వేటి తన్నుఁ దిట్టఁగలనా
నీటున రాఁగతనాలు నెరపేటి కాంతలను
పాటించి కలసి యేమి భ్రమసినాఁడో ॥ ఆయ ॥

కౌఁగిలించఁగలఁ గాక కైకొన్న చేతుల గోళ్ళ
చేఁగదేర మొక్కఁగాను చిమ్మఁగలనా
వీఁగక శ్రీవెంకటాద్రి విభుఁడిట్టె నన్నుఁ గూడె
యేఁగి వచ్చి యేయింతులకిట్టె పంతమిచ్చెనో. ॥ ఆయ ॥ 156

227-వ రేకు నాదరామక్రియ

ఎప్పుడును నీమనసు యెరఁగని కల్ల లేదు
ముప్పిరిగొనేటి యీమోనమేలయ్యా ॥ పల్లవి ॥

వలపులు సరివచ్చె వనిత యిందుకు మెచ్చె
వెలినేల లోనికిఁక విచ్చేయరాదా
యెలమి సరిబేసికి యిదె సుద్ది నిన్ననేల
నిలువు నివ్వెరగులు నీకేలయ్యా ॥ ఎప్పు ॥

మాటలు తారుకాణాయ మగువకుఁ బ్రియమాయ
మాటికి నవ్వఁగనేల మన్నించరాదా
తేటలుగా నీవిటాతే తెలిపీఁ జెలులకెల్ల
యీటుతోడి తుచ్చితాలు యిఁకనేలయ్యా ॥ ఎప్పు ॥

రతిఁ దమకము నిండె రమణిభాగ్యము పండె
కతలేల పంతములు గైకొనరాదా
యితవై శ్రీవెంకటేశ యింతినిట్టె కూడితివి
మతకరి తరితీపు మరియేలయ్యా. ॥ ఎప్పు ॥ 157

కాంభోది

వట్టి పంతములనేల వసివాడువాడ నీకు
నెట్టన నీవాఁడనని నిలుచుండరాదా ॥ పల్లవి ॥
కలికిచూపులు నీకుఁ గలువరేకులె కాక
వెలినుండి యింతలోనే వెట్టలయ్యీనా
పొలసిన విరహానఁ బొరలేవు యీడనుండి
వలచి వచ్చితినంటా వద్దికి రారాదా ॥ వట్టి ॥
కామిని నవ్వులు నీకుఁ గప్పురవిడేలే కాక
చే ముంచి మరివేరే చేఁదయ్యీనా
ఆమని యాసలతోడ నసురుసురయ్యేవిట్టే
దోమటిమోవితేనెలు తొడుకఁగరాదా ॥ వట్టి ॥
కాంతమాటలు నీకుఁ గట్టిన ముడుపు గాక
చింతల నింతలోననే చిల్లరయ్యీనా
యింతట శ్రీవెంకటేశ యెనసితి విందుమంతే
పొంతకు వచ్చినందుకు పూఁచి మొక్కరాదా. ॥ వట్టి ॥ 158

లలిత

ఎఱఁగమైతిమయ్య (మమ్మ?) యిన్నాళ్ళను
కఱకరిఁ బెట్టఁగోరే కాతరీఁడా తాను ॥ పల్లవి ॥
పొందులిట్టే రేఁచఁగాను పొత్తులు వేడుకలాయ
సందదించఁగా వలపు చవులాయను
యిందాఁకాఁ దనమన నెవ్వరిదై వుండెనే
ముందు వెనక లెంచని మొక్కలీఁడా తామ ॥ ఎఱఁగ ॥

కాయము గిలిగించఁగా గక్కన నవ్వులు వుట్టె
చేయి చేతనంటఁగాను చెమరించెను
పాయపుమదమెవ్వతె పంచనుండెనే యిన్నాళ్ళు
చాయఁల సన్నెరఁగని జడ్డువాఁడా తాను ॥ ఎఱఁగ ॥
గక్కన వేఁగూడఁగాను కళలు మోమున నిండె
నొక్కుచు మోవియ్యఁగాను నోరూరెను
యిక్కువ శ్రీవెంకటేశుఁడెంత భ్రమసి వుండెనే
యెక్కువ నాతో రమించె నిచ్చకుఁడా తాను. ॥ ఎఱఁగ ॥ 159

నాగవరాళి

ఇంటికి రావయ్యా యిఁకనేఁటికి
కంటగించఁ దొల్లింటికత వెన్నిలేవు ॥ పల్లవి ॥
కావరించి యెట్టుండినాఁ గడు మంచివాఁడవే
నీవేమేమాడినాను నిజమరిచే
కైవసపు వనితలు కల్లలు గావులు నిన్ను
ఆవటించి వూరకైనా నాడుదురుగాని ॥ ఇంటి ॥
నేనేటి నీచేఁతలెల్లా చేరువపుణ్యాలే
నీ సుద్దులు విన్నవల్లా నీతితోడివే
పాసినట్టి మగువలు పట్టలేక వయసులు
వేసరి నిన్నుఁ దిట్టుతా వీఁగుదురు గాని ॥ ఇంటి ॥
కలసిన నీరతులు కందువ వుచితములే
సులభాన నీవు నాకుఁ జుట్టమవే
యెలమి శ్రీవెంకటేశ యెరవుల వనితలు
చలమరివని నిన్ను సాదింతురు గాని. ॥ ఇంటి ॥ 160

మేచబౌళి

ఎప్పుడు నీవు వచ్చినా నేమాయను చన
విప్పించుకొనేఁగాక యేమాయను ॥ పల్లవి ॥

నీకు నెలవైనదాన నీచేతిలోనిదాన
యేకడ నేనే నుండినాను యేమాయను
ఆకు మడిచిచ్చేదాన ఆయాలు సోఁకినదాన
యేకొలఁది నుండినాను యేమాయను ॥ ఎప్పుడు ॥

వంతువరుసల దాన వలచివుండిన దాన
యెంత విరహాన నున్నా నేమాయను
చింత నీకెక్కినదాన చిగురుఁగోరికదాన
యింత నీవు పెనఁగితే నేమాయను ॥ ఎప్పుడు ॥

మనసు నమ్మినదాన మానము నీకైనదాన
యెనసి నిన్ను మెచ్చితే నేమాయను
తనిసితి నీకూటమిఁ దగు శ్రీ వేంకటేశ్వర
యినుమడించి నవ్వితే నేమాయను. ॥ ఎప్పుడు ॥ 161

ముఖారి

మిక్కిలి కళదేరేవు మేలుగా నీవు
చక్కని సరసానకు జాణవుగా నీవు ॥ పల్లవి ॥

యెప్పుడూను వింతలేదు యేసతుల యడాటాన
మెప్పించుకోనేర్తువు మేలుగా నీవు
చిప్పిల నవ్వు నవ్వితేను సిగ్గువడవేమిటాను
చెప్పరాని మహిమలు నేతువుగా నీవు ॥ మిక్కిలి ॥

అంగళ్ళ ముంగిళ్ళ నల్లారుముద్దు చూపేవు
మెంగతనాలు నీసొమ్ము మేలుగా నీవు
సంగడి నేఁ జెనకితే సమ్మతించే వెందుకైనా
జంగిలి రతులకు వేసరవుగా నీవు ॥ మిక్కిలి ॥

పిలిచితేఁ బలికేవు భేదము లేచేమిటాను
మెలకువగల వింత మేలుగా నీవు
అలరి శ్రీవెంకటేశ అంటితేనే కూడితివి
కలపుకోలన్నిటాను కలవుగా నీవు. ॥ మిక్కిలి ॥ 162

228-వ రేకు శ్రీరాగం

బంగారువంటిదాన పచ్చివిటుఁడవు నీవు
యెంగిలి నీమాటవింటి నేమిసేతురా ॥ పల్లవి ॥

కందువగు నీమేను కాఁగిలించఁగానె నామై
చందముగ నీమేనిలచ్చనలంటెను
చిందరవందరలైన జీడిపంటిది వలపు
యిందులోనే కానవచ్చె నేమిసేతురా ॥ బంగారు ॥

మొక్కితి నీపాదాలకు ముందర మొక్కినవారి
యెక్కడో కస్తూరిబొట్టు యిదె నన్నంటె
మొక్కలాన ముయికిని ముయివంటిది వలపు
యిక్కడనే కానవచ్చె నేమిసేతురా ॥ బంగారు ॥

బాగాలు నీకిచ్చితేను పాఁగిన నీతమ్ములము
పోఁగులై తోడుత నాపుక్కిలి నిండె
బాగుగా శ్రీవెంకటేశ పంటవంటిది వలపు
యీగతినే కానవచ్చెనేమిసేతురా. ॥ బంగారు ॥ 163

దేసాళం

నీకు బాఁతే చెలులము నీగుణ మిట్టిది గాక
యీకొలఁది నీభావాలేమని నుతింతును ॥ పల్లవి ॥

చెప్పినట్టే చేసేవు చేరి నేనెంత నీవెంత
అప్పసము నీ వలపేమని నుతింతు
చిప్పలఁ గొంగు వట్టితే చేతికి లోనై వచ్చేవు
యెప్పుడూ నీ కృపారసమేమని నుతింతును ॥ నీకు ॥

ఆడినట్టే ఆడేవు ఆతుమ నన్నుఁ జేసుక
ఆడిన నీ సౌలభ్యమేమని నుతింతు
పీడెము చేతికిచ్చితే వేడుక నందుకొనేవు
యీడ నీ మంచితనము యేమని నుతింతును ॥ నీకు ॥

కోరినట్టెల్లాఁ జూచేవు కొంకు గొసరెల్లా మాని
ఆరీతిఁ జుట్టరికమేమని నుతింతు
సారపు శ్రీ వేంకటేశ చనవిచ్చి కలసితి
యేరా నీ రతికేలి నేమని నుతింతు ౨. ॥ నీకు ॥ 164

భైరవి

కానవచ్చె నన్నియును గలసుద్దులపుడు
నీ నేరుపులేర్పడీ లోనికి నేఁగరాదా ॥ పల్లవి ॥

చలము నీతోనేల సారె సారెనాపెకు
పలుకు బెంబడినే పచ్చినేసీని
అలవోకమాటలాపెనాడితివి దానికేమి
నెలవుల రతికి లోనికి నేఁగరాదా ॥ కాన ॥

కోపగించ నీతోనేల కొసరుచునాపెకు
తీపుల బెంబడినే దిమ్మురేఁచీని
చూపులనే రాజసము చూపితివందుకేమి
నీపనులు దెలిసి లోనికి నేఁగరాదా ॥ కాన ॥

విచ్చిచెప్ప నీతోనేల వేరేవేరే యాపెకు
మెచ్చుల కాఁగిటిలోనే మెప్పించీని
కొచ్చి శ్రీ వేంకటేశుఁడ కూడితివి అందుకేమి
నిచ్చఁబెండ్లాయను లోనికి నేఁగరాదా. ॥ కాన ॥ 165

భూపాళం

చవులు నేసుక నీవు సారెసారెకు
అవసరములతోడ నారగించవయ్యా ॥ పల్లవి ॥

మాటలమూటల చద్ది మనసులో చిలుపాలు
యేఁటినేసి విందువెట్టీ నింతి నీకును
పాటలపంచదారలు పచ్చిమోవితేనెలు నీ
యాటలాయ నేఁడిట్టే ఆరగించవయ్యా ॥ చవులు ॥

జంకెనల కారాలు చవుల సాకములు
లంకెల విందులు వెట్టీ లలన నీకు
పొంకపుఁ జూపులంబళ్ళు పొరినవ్వుల పచ్చళ్ళు
అంకెలాయ నేఁడిట్టే యరగించవయ్యా ॥ చవులు ॥

కరజపు వినయాలు కాఁగిటి తిబువ్వాలు
సిరులతో విందువెట్టీ శ్రీసతి నీకు
గరిమ శ్రీ వెంకటేశ కలసితి రిద్దరును
అరుదాయ నేఁడిట్టే అరగించవయ్యా. ॥ చవులు ॥ 166

కాంబోది

ఎరవుగా నీవు నన్ను నందరివలెఁ జూచేవు
దొరతనమే కాక దొమ్మి సేసేనా ॥ పల్లవి ॥

వలపు నీపైఁ జల్లి వానికిఁ బెనగేఁ గాక
చెలులతో జగడాలు సేసేదాననా
పలుకుల బువ్వాలబంతికి వచ్చేఁ గాక
అలుకలు మీద మాటలాడేదాననా ॥ ఎరవు ॥

యింగితమెరిఁగి నిన్ను నింటికిఁ బిలిచేఁ గాక
కొంగువట్టి తీసి యింత కొచ్చేదాననా
పొంగుచు నీవద్దనుండి బుద్ధి చెప్పేదానఁ గాక
సంగతి దెలియకింత సాదించేదాననా ॥ ఎరవు ॥

కప్పురము నోరికిచ్చి కావాలు రేఁచితిఁ గాక
చిప్పిల నీమోవి గంటిసేసేదాననా
ముప్పిరి శ్రీ వెంకటేశ మంచి నన్నుఁ గూడితివి
అప్పసపుదానఁగాక అటువంటిదాననా. ॥ ఎరవు ॥ 167

సాళంగనాట

పేరు కుచ్చి యాతనితో పిలిపించుకోవలెనా
చేరి పీడెమియ్యఁగదే సిగ్గులింకా నేఁటికి ॥ పల్లవి ॥

సరి నీవు నవ్వితేనే సరసానఁ బైకొంట
యిరవుగాఁ జూచితేనే యియ్యకొనుట
గరిమ మాటాడితేనే కంకణము గట్టుకొంట
సరుగ రావే యేల జాగు సేసేవు ॥ పేరు ॥

చేరి తిట్టినప్పుడే చేఁతలు లోనౌట
సారెఁ బయ్యద మూయుటే చవి రేఁచుట
కోరఁగా నానవెట్టుట గోరికొనకు లోనౌట
కూరిమి చేకొని రావే గుట్టింతచూపక ॥ పేరు ॥

యెదురెదురనుంటేనే యిచ్చల నేసవెట్టుట
యిదె చెక్కుచేయంటితే నింపు చల్లుట
అదన శ్రీ వేంకటేశుఁడాతఁడు తా నిన్నుఁగూడె
చెదరకిట్లు రావే చెప్పింపుకొనక. ॥ పేరు ॥ 168

229-వ రేకు దేవగాంధారి

ఆయమంటి మోవితీపులానఁగ రాదా
వోయమ్మ వద్దనున్నాఁడు వూరకుండ నేఁటికే ॥ పల్లవి ॥

చెక్కు నొక్కఁ బొద్దులేదా నేదదేరఁ బొద్దులేదా
గుక్కక పతిఁ గాఁగిటఁ గూడఁగ రాదా
వెక్కసపు విరహాన విసిగితివిందాఁక
యిక్కడికే పతి వచ్చె నిఁకనేలే కొసరు ॥ ఆయ ॥

నవ్వు నవ్వ వేళలేదా నమ్మికకు వేళలేదో
పువ్వువలెఁ గాఁగిటను పొదుగరాదా
దవ్వుల నున్నాఁడంటా తమకించితివిందాఁక
యివ్వల నీ గుబ్బలంటె నిఁక జాగువలెనా ॥ ఆయ ॥

మాటాడఁ దతిలేదా మనసియ్యఁ దతిలేదా
గాఁటముగ దెరవేసి కలయరాదా
యేఁట వెట్టి శ్రీ వెంకటేశుఁడిదె నిన్నుఁగూడె
యీటుగానే మన్నించె నిఁక నెదురేదే. ॥ ఆయ ॥ 169

దేశాక్షి

మర్మము నీవె యెఱిఁగి మన్నింతువుగాక నన్ను
ధర్మమా నీకునాకుఁ దారుకాణలయ్యా ॥ పల్లవి ॥
పల్లదపు నామాటకు భావించేయర్థము నీవు
చల్లని నామనసుకు సాక్షివి నీవు
వెల్లముగా నామోములో తేటలకళలు నీవు
చెల్లఁబో యింకా విచ్చిచెప్పనేఁటికయ్యా ॥ మర్మ ॥
చెప్పరాని నాచేఁతకు నెలవినవ్వులు నీవు
వొప్పు నావయసునించే వాడివి నీవు
ముప్పిరి నాచక్కఁదనమున కద్దమవు నీవు
చిప్పిల నింకా విచ్చిచెప్పనేఁటికయ్యా ॥ మర్మ ॥
గట్టి నా చన్నులమీఁది ఘనహారమవు నీవు
పట్టిన నావ్రతానకు ఫలము నీవు
యిట్టె శ్రీవెంకటేశ యెనసితివింత నన్ను
చిట్టకాననిఁక విచ్చిచెప్పనేఁటికయ్యా. ॥ మర్మ ॥ 170

వరాళి

శిరసుండ మోకాలికి నేసలు వెల్లిన యట్లు
మురిపేన చెలికత్తె మొగమేమి చూచేవే ॥ పల్లవి ॥
చెంతలఁ బిలువఁగాను చెలి వూరకుండానపు
పంతము దప్పిన యట్టే పలుకఁగాను
వంతుతో నీ రమణుఁడు వద్ద నిట్టే వుండఁగాను
మంతనానఁ జెలులచే మాటలాడించేవే ॥ శిర ॥
కొనగోరఁ జెనకఁగాను గుట్టుసేసుకొనేపిద
ననుపున నాఁటినట్టే నవ్వఁగాను
యెనసి యాతఁడు నీయెదుటనే వుండగాఁను
చనవిచ్చి చెలులను సాకిరి గోరేవే ॥ శిర ॥

పున్నఁ గాఁగిలించితే నొంటినే సిగ్గువడేవు
చన్నులు గుంగినట్టి సరినొత్తఁగా
ఒన్నిటా శ్రీ వేంకటేశుఁడాదరించి నిన్నుఁగూడె
చెన్నుఁడంటానితనిఁ జెలితో మెచ్చేవే. ॥ ౪౮ ॥ 171

వరాళి

కక్కూరితితనమేల కడదాఁకాను
అక్కరతో నింత నిజమాడి బదుకరాదా ॥ పల్లవి ॥

శిరసుపై తలఁబాలు చెలిచేతిలోనున్నవి
యెరవుగ నాతో నీవు యేలబొంకేవు
విరతినిందుకుఁ గాను నీతోనేల అలిగేను
అరుదుగ నీవు నిజమాడి బదుకరాదా ॥ కక్కూ ॥

నిన్ననొత్తిన చన్నులు నెలఁతరొమ్మునవవే
యిన్నిటా నీవు నాతోనేల బొంకేవు
సన్నల నిన్నుఁదిట్టుచు సాదించేనా నేనేమి
అన్నిటాను యిట్టే నిజమాడి బదుకరాదా ॥ కక్కూ ॥

నీయధరముపై తేనె నెలఁతపుక్కిలి నింతె
యీయెడనెవ్వరున్నారు యేల బొంకేవు
చేయిచ్చి యలమేల్మంగ శ్రీవేంకటేశుఁడ కూడే
వాయింతినే నేను నిజమాడి బదుకరాదా. ॥ కక్కూ ॥ 172

శుద్ధదేశి

ఎప్పుడూను నీవోజలిటువంటివి
తప్పక ఆసతి నీకుఁ దక్కువా యేమైనాను ॥ పల్లవి ॥

పడఁతి లోలోసిగ్గు వచ్చినవ్వే వెక్కుఁగాక
అడిగితేఁ జెప్పునా ఆదియేఁటిది
కడలేని మగవాని కాతరము జూడిట్టిదే
గడుసుఁదనాననింతిఁ గాకు సేయఁ జూచును ॥ ఎప్పు ॥

చెలియతమకమెల్లా చెమటలై కారఁగాక
వెలిఁబెట్టవచ్చునా వేఁడుకొనేవు
మలసేటి జాణని మతకములిట్టివే
చలివాపి సతులనాసలురేఁచఁ జూచును ॥ ఎప్పు ॥

అంగనరతులచొక్కు ఆతుమలో నుండుఁగాక
సంగడించితేనంటునా సారె నీకును
యింగితాన శ్రీవేంకటేశ నీకూటమిగల్గె
రంగుగ నీబోఁటిమేలు రచ్చఁబెట్టఁ జూచును. ॥ ఎప్పు ॥ 173

మాళవశ్రీ

మఱియేఁటి సుద్దులు మమ్మేమడిగేవు నీవు
మెఱసి మీయిక్కవలు మించెను దోమట్లై ॥ వల్లవి ॥

యింతిని నీవు చూచితే నింగితాకారమెరిఁగి
చింతతోడఁ దలవంచి సిగ్గువడెను
వింతగానందుకు నీవు వెడనవ్వు నవ్వితివి
వొంతనే కమ్మర నాకె బొమ్మల జంకించెను ॥ మఱి ॥

పడఁతిని దగ్గరితే భావమెల్లాఁ దెలుసుక
చిడుముడి తమకానఁ జెమరించెను
బడినే అందుకుఁ బూవుటంతి నీవు వేసితివి
వొడిఁ బెట్టుకొని యాకె వుద్దండాన మొక్కెను ॥ మఱి ॥

అంగనఁ గాఁగిలించితే అయములట్టే కరఁగె
సంగతిగాఁ బవళించె శయ్యమీఁదను
అంగవించి శ్రీవెంకటాధిప నీవు గూడితివి
వుంగరములాకెవేళ(ళ్ళ?)నొగి మార్పులాడెను. ॥ మఱి ॥ 174

230-వ రేకు సామంతం

ఏమని భావింతు నిన్ను నెంతని సంతోసింతు
శ్రీమంతుఁడ నన్నుదిద్దే చేఁతోయిది ॥ పల్లవి ॥

కాంతుఁడ నేనెంతాడినా గక్కదలవు నీవు
యెంత రాతిగుండెవాఁడ వేమి చెప్పేది
కాంతుఁడవో గట్టువాయిజాణతనమో యిట్టె
మంతుకెక్కించే నామీఁది మన్ననో యిది ॥ ఏమ ॥

దిట్టనై నేజంకించితే తెమలవేమిటా నీవు
యెట్టి చలపాదివాఁడ వేమి చెప్పేది
గుట్టు నీకింతగలదో గుణము చందివడెనో
గట్టిగా నన్నిదేర్చే కరుణో యిది ॥ ఏమ ॥

బిగ్గె నేఁగాఁగిలించితే బెగడవేమిటా నీవు
యెగ్గులెంతెంచవివాఁడ వేమి చెప్పేది
సిగ్గరితనమో నేఁడు శ్రీవెంకటేశ నీనవ్వో
కగ్గులేకేలితివి నాకన్నవరమో యిది. ॥ ఏమ ॥ 175

శుద్ధవసంతం

చెప్పకున్న దోసము చేఁతలెరిఁగినవారు
కప్పిన సంతోసాలఁ గందువలెరఁగరు ॥ పల్లవి ॥

కన్నెలాల మీరిద్దరు కాఁగిలించేరు చుట్టాలై
పిన్నలు చన్నులొత్తినే పెరిగేపొద్దు
మున్నాడి యొక్కరొక్కరు మొక్కలాడేరప్పటివి
కన్నచో గోళ్ళుదాఁకినే కదువాఁడిపొద్దు ॥ చెప్ప ॥

దిట్టలై ముచ్చటలుగా తీపులు మాటలాడేరు
యిట్టె తేనెగారీ నిప్పలెర్లించే (?) పొద్దు
చెట్టపట్టాలు వట్టేరు చేరి పిరుఁదులురాయ
బిటబియలయ్యీ మరుబంట్లు వారేపొద్దు ॥ చెప్ప ॥

బంతినే మీరిద్దరును పాదుగాఁ గూచుండేరు
గుంతలయ్యీఁ బరపెల్లాఁ గూడేటిపొద్దు
యింతలో శ్రీవేంకటేశుఁడెనవె విన్ననూ నన్నూ
రంతుగా మాచేనాడించే రాజసమీపొద్దు. ॥ చెప్ప ॥ 176

## కాంబోది

ఎట్టు నేసినాఁ జేయుమిక నాతఁడల్లవాడే
పట్టరాని వ్రతముతో పానుపుపై నే ॥ పల్లవి ॥

కప్పురపుమోవి నీవు కాంతునికిఁ జూపఁగాను
దప్పిదేరీ నాతఁడదే దప్పులనుండే
చెప్పరానిచేఁతలు చేరి నీవు నేయఁగాను
చిప్పిలీ నీరతులను చిత్తములోనే ॥ ఎట్టు ॥

చన్నులఁ బయ్యద నీవు జారఁదోయఁగా నతఁడు
కన్నుల పండుగనేసీఁ గడనుండే
వెన్నెలనవ్వులు నీవు వెదచల్లఁగాఁ జూచి
మిన్నక మోమునవెల్లా మించీని కళలు ॥ ఎట్టు ॥

చివ్వన దగ్గరి నీవు శ్రీ వేంకటేశుఁ గూడఁగా
జవ్వనాన ఫలమంది సరుసనుండె
రవ్వగా సరసము నీరపముగా నాడఁగాను
బువ్వపువిందులు చేత భోగించీ నిపుడు. ॥ ఎట్టు ॥ 177

## పాడి

చూడ నిట్టున్నాఁడవు సోదించి చూచితేను
మాడకు వేగురిఁదెచ్చే మతకమెరఁగను ॥ పల్లవి ॥

తగిలి యెవ్వతెమైనాఁ దప్పక నిన్నుఁ జూచితే
జిగురంటినట్టేకాక చేరి పాసీనా
మగువ భ్రమయించును మగవాని నందురు
మగువల మించితివి మహిమ వెరఁగను ॥ చూడ ॥

నీఁటుకత్తె యెవ్వతైనా నీతోను మాటాడితే
వేఁటమేకమౌఁగాక వేరె పాసీనా
మాఁటల పందిలివెట్టు మానిని యందురుగాని
మాఁటల గుఱ్ఱుగట్టి మము నింత నేసేవు ॥ చూడ ॥

పొలసితే నీ ముందరఁ దొరాక యెవ్వరైనా
వలలకు లోనేకాక వశిఁ ధాసీనా
యిల లక్ష్మీ శ్రీ వేంకటేశ నీ వురమెక్కెను
మలసి నా వురమెక్కి మన్నించు వెరఁగను. ॥ చూడ ॥ 178

సాళంగ.

మొగమోటమున నీకు మొక్కే నేను
తగవులఁబెట్టుకొని దగ్గర నున్నాఁడవు ॥ పల్లవి ॥

తెరువుగల మగువ విన్నుఁ బిలిపించితేను
వోరుపుగలిగినాపె వొద్దఁ గూచుండె
మేర ఎరి నవ్వనాపె మెలుఁతను దూరరాదు
నీసువంకతుంగవల్లె నీవున్నాఁడవు ॥ మొగ ॥

చన్నులు గొప్పలైనాపె గక్కన సన్న వేసితే
చన్నులు పిన్నలైనాపె చల్లె వల్లపు
నిన్నుఁ జైకొనఁగరాదు నెలఁతఁ బొమ్మనరాదు
అన్నిటా రొంపికంబమవై నీవున్నాఁడవు ॥ మొగ ॥

ఆయాలు సోఁకించినాపె అట్టె నిన్నుఁ గూడితేను
మాయలు నేరిచినాపె మరిఁ గూడెను
యీయెడ శ్రీ వెంకటేశ యిద్దరి మిమ్మనరాదు
పాయక నా వురముపై పంతావనున్నాఁడవు. ॥ మొగ ॥ 179

మెంచబౌళి

ఎవ్వరు బుద్దిచెప్పేరు యిద్దరికి మీకు నిఁక
అవ్వల నివ్వల నీవే ఆదరించు మీపెను ॥ పల్లవి ॥

ముచ్చరపు సతులతో మారుమలతువుగాక
యిచ్చకపు సతితోడ వింతగలదా
తచ్చి నీకు కుంచవేసి తలవంచుకున్నదాపె
నచ్చి నీవైతే మోనావ గుట్టుననున్నాఁడవు ॥ ఎవ్వ ॥

పంతపు వనితలనె పైపై సాదింతువుగాక
చింతించే నీవద్దిచెలిఁ జిమ్మి రేఁతురా
మంతనాన విడెమిచ్చి మానాన మణఁగినాపె
రంతుల నీపై తేను రాజసముచూపేవు ॥ ఎవ్వ ॥
వేసాల మగువలతో విఱ్ఱవీఁగుదువుగాక
ఆసపడ్డకాంత నింత అలయింతురా
పాసిన కాఁకలుదీర పాదములొత్తీనాపె
శ్రీసతిఁ గూడితివి శ్రీ వెంకటేశుఁడవు. ॥ ఎవ్వ ॥ 180.

231-వ రేకు కన్నడగౌళ

ఎవ్వరి నేమడిగేవు యేమని చెప్పేము నేము
జవ్వనపు నీ పంతము సంగడినేవున్నది ॥ పల్లవి ॥
పడఁతి మాటలలోని భావము దెలుసుకొంటే
ఆదరిన నీ మోహమందేవున్నది
తడఁబడే మతిలోని తలఁపు దెలుసుకొంటే
విడువని నీ నేర్పు వెనకనేవున్నది ॥ ఎవ్వ ॥
అంగన నవ్వునవ్విన ఆయము దెలుసుకొంటే
అంగవించే నీ భోగ మందేవున్నది
సంగడినాడే సరసములే తెలుసుకొంటే
చెంగటి జాణతనాలు నీ చేతిలోనేవున్నవి ॥ ఎవ్వ ॥
యింతి కౌఁగిలించుకొన్న యితవు దెలుసుకొంటే
అంతటివేడుక నీ యాత్మనున్నది
పంతుల శ్రీ వెంకటేశ వనితఁ గూడితివిట్టే
మంతనాలన్నియు నీ మర్మములోనున్నవి. ॥ ఎవ్వ ॥ 181

రామక్రియ

ఇంక నేమిసేయఁగల మింతకంటే రావయ్య
అంకెల మా యింటిలోని కానపడ్డవారము ॥ పల్లవి ॥

అంగన లేమిటివారు ఆయము నీ చేమన్నది
సంగతెరిఁగి నడపే సరవి నీది
వుంగిటిగాఁ గోపగింతు మొకమారు నవ్వుదుము
యెంగిలిమోవి బత్తేల నేలుకొన్నవారము ॥ ఇంక ॥

పడఁతు లెంతటివారు భావము నీ నేర్పినది
విడువక భోగించే వేడుక నీది
చిడుముడి జంకింతుము చెక్కులొత్తెనొక్కుదుము
తొడసోఁకిన జీతాలదొమ్మి పొఁజువారము ॥ ఇంక ॥

పవిత లెందలివారు వలపు నీ వసముది
నమపుగాఁగూడిన యీ నటన నీది
కొనగోరంటింతుము మొక్కుదుము శ్రీ వెంకటేశ
వొనరిన నీ రతుల వూడిగపువారము. ॥ ఇంక ॥ 182

ఆహిరి

మావివినింతే నేను మన్నించవలదా
యేనాట నావల్ల గుణఖీపాటి చాలదా ॥ పల్లవి ॥

తనువు నీకప్పగించి తమకాన భోగించఁగా
మననేమి సోధించేవు మరియూనన్ను
ఘనులకు విమ్మపందు కానుకగాఁ బెట్టితేనే
తనివొంది పదవులు తామే యొసఁగుదురు ॥ మావి ॥

చూపులు నీపైవిలిపి సుద్దులు నేఁ జెప్పఁగాను
తీపు లేమి వెదకేవు దిష్టించి నన్ను
యేపుమీరిన దొరలు యేపాటినుతించినాను
పైపై నందుకులోనై పమ్మి కరఁగుదురు ॥ మావి ॥

అన్నిరతులకులోనై అట్టె చొక్కించఁగాను
చన్నులేల గోరఁదేవు సారెకు నన్ను
యిన్నిటా శ్రీ వెంకటేశ యీ కతలు నీచెలుల
కెన్నికతో నానతిమ్మా యిట్టే విన్నమెత్తురు. ॥ మావి ॥ 183

మధ్యమావతి

ఇట్టె (నే?) నీసవెట్టి నీవు యేమనేవా నీవ్వులు
బట్టగుత్తకైనవారు ఫలమందుకుందురా ॥ పల్లవి ॥

యేలుకొన్నవాఁడవు చన్నెల దిగవిడిచేవు
చేలకొంగువట్టి యింత నేతువుగాక
బాలకి యెంత సిగ్గువడినాను నీకేమి
కూలిచ్చినవారు పనిగొనక విడుతురా ॥ ఇట్టె ॥

మాటలాడినవాఁడవు మన్నించి నేలపొయ్యేవు
వాటముగా నియిచ్చుక త్తువుగాక
నీటుతోడ వేడుకకు నిందించితే నీకేమి
గూఁటనున్నపక్షి చేతవేఁటాడ లోఁగేరా ॥ ఇట్టె ॥

కూడినవాఁడవు నామై గోరూఁదకేల చిక్కేవు
మేడెపురతిఁ జొక్కించి మీఁటువుగాక
నీడనె శ్రీ వెంకటేశ నే నలసితే నీకేమి
వాడుఁజేన వానగురిసి వరదవారించునా ॥ ఇట్టె ॥ 18

కన్నడగౌళ

హత్తి రాజసపువాఁడ వయినాఁగాని
చిత్తమువచ్చినయట్టు నేతువుగాని ॥ పల్లవి ॥

చనవు గలిగేనంటా సారె సారె మాటలాడె
విని విని నీవేమి వేసరకుమీ
మనసునఁ గలదెల్లా మరిదాఁచనే నీకు
మునుకొన్న సతులకు ముచ్చట స్వభావము ॥ హత్తి ॥

నిండిన మందెమేళాన నీతో సరసమాడేను
అండనే అందుకు లోనై అలయకుమీ
వుండిన దున్నట్టేకాని వూరకే కల్పించనోప
నిందు గరికెలాడితే నిజమునిష్ఠూరము ॥ హత్తి ॥

గాతరాన నిన్ను నిట్టే కాఁగిలించక కూడితి
నాతమకములుచూచి నవ్వేవు సుమీ
ఘాతల శ్రీ వెంకటేశ కైకొంటివి నిన్ను దూర
రాతిరిఁబగలునుండి రతులఁ జొక్కితివి. ॥ హత్తి ॥ 185

దేసాళం

అవునే యింతేసి నేసేవపుడే నీవు
చవులు నేసి యిచ్చేది జవ్వనమే కాదా ॥ పల్లవి ॥

సిగ్గువడ్డవారికిని చెక్కిటి చేయే మరఁగు
దగ్గరి రాఁగదవే ఆతఁడు విర్చ్చని
కగ్గులేక నీవంటి కన్నెలేకారా పతిని
యెగ్గులుఁ దప్పులుసోఁక నెలయించేవారు అవు

నెలవి నవ్వేవారికి చేతిమొక్కులే మరఁగు
తలఁగకుండఁగదే ఆతఁడు ముట్టిని
మొలచిన నీవంటి ముగ్ధలేకారా పతిని
తెలిపి రతికిఁదీసి తెమలిఁచేవారు ॥ అవు ॥

కాఁగిటఁగూడేవారికి కనురెప్పలే మరఁగు
వీఁగకువే కూడెను శ్రీ వెంకటేశుఁడు
మాఁగినమోవి నీవంటి మానాపతులేకారా
రాఁగలై యీతనిఁ బొంది రవ్వకెక్కినారు. ॥ అవు ॥ 186

232-వ రేకు సాళంగనాట

ఇన్నాళ్ళు నెరఁగమైతి మిదివో తాను
పన్నుక వూరక వాదఁబరచీఁ దాను ॥ పల్లవి ॥

తలఁపే తెలిసితేను తాఁ దానే కదవే
నలువంక నూరకే నవ్వీఁ దాను
వెలియల్లాఁ జూచితేను వెల్లవిరి గదవే
పిలిచి నాతో నానపెటుకొనీఁ దాను ॥ ఇన్నా ॥

అడుగఁబోతే సుద్దులు అంతా మేలేకదవే
కొడిమె లెంచేనంటేఁ గొంకీఁ దాను
చిదుముడి మొక్కితేను సిగ్గురేఁగీఁ గదవే
బిడిబిడి మీఁదటికి బాసచేసీఁ దాను ॥ఇన్నా॥

కన్నుల నేఁ జూచితేనే గట్టియాయఁ గదవే
యిన్నిటా శ్రీవెంకటేశుఁ డెనసెఁ దాను
విన్న వినికెల్లా నేఁడు వేడుకలే కదవే
మన్ననలు నాకిచ్చి మచ్చికాయఁ దాను. ॥ఇన్నా॥ 191

ముఖారి

ఇందుకుఁగాఁ బ్రతివాదాలేలే విభునితోడ
పందెమువలె గెలుపు పైపైనేవుండును ॥పల్లవి॥

మచ్చికసేసీ నతఁడు మారుమాటాడకువే
కుచ్చిపట్టి కాఁగిలించికూడె నిన్నును
వచ్చిరాని పందెమువంటిదే యీవలపెల్లా
కొచ్చి లోలోఁ దలఁపించుకొంటాఁ దానుండును. ॥ఇందు॥

వెక్కలునొక్కి నతఁడు వెమరించీ తిట్టకువే
పక్కన విట్టికాఁగిటఁబట్టీ నిన్నును
చక్కెరబొమ్మవంటిది చవిగొంటే నీవలపు
యెక్కుడఁ జిక్కించుకొన్నా వింతాఁ దీపైవుండును ॥ఇందు॥

యేలెను శ్రీవెంకటేశుఁ డెగ్గులేమీ నెంచకువే
లాలించె రతులఁ జెక్కులాగుల నిన్ను
పాలజలధివంటిది పచరించిన వలపు
వేళ నెంతవాడినాను వెలితిగాకుండును. ॥ఇందు॥ 188

రామక్రియ

ఏమనునో దగ్గరఁబో యీవేళ నేఁ జెనకితే
కామించి కామాంధకారావనున్నాఁడు ॥పల్లవి॥

నవ్వు నవ్వనోప నానాలికాఁడు రమణుఁడు
అవ్వల నేమనునో యనీకాక
దివ్వెత్తుఁ బొద్దుదాఁకా తిరిగివచ్చి యింటిలో
వువ్విళ్ళూరుచు నసురుసురై వున్నాఁడు ॥ ఏమ ॥

పంతమాడనేర నాపల్లటీఁడు నాయకుఁడు
అంతరంగము దెలిసె ననీకాక
బంతుల చుట్టాలకెల్లా పనులెల్లా జేసివచ్చి
అంతటఁ బానుపుమీఁద నలసివున్నాఁడు ॥ ఏమ ॥

కమ్మి చూడనోప నాగబ్బిశ్రీవెంకటేశుఁడు
అమ్మలాల నన్నుఁ గూడే ననీకాక
ఇమ్మతించి సతులతో సా ములు సేసివచ్చి
కుమ్మరింపు సిగ్గులతో గుట్టుననున్నాఁడు. ॥ ఏమ ॥ 189

సౌరాష్ట్రం

నామర్మమిట్టిది యిఁక నీమర్మమానతీరా
యీమేరఁజూచినవారి కెంతబంటోయిఁకను ॥ పల్లవి ॥

మక్కువ నీతో నేను మాటలాడినంతలోనే
పుక్కిటిబంటె (టా?)యరా పూఁచి వలపు
చెక్కుల చెమటలెల్లా చెరువుల వానలాయ
యిక్కడ నన్నుఁ జూచి నీకెంతబంటో యిఁకను ॥ నామ ॥

కన్నుల నీరూపుచూచి కరఁగి గుండెలుమోఁచి
చన్నులబంటె(టా?)యరా సరివలపు
వున్నతిఁ మోవితేనియ లువ్విళ్లూరఁగఁ జొచ్చె
యిన్నిటా నా జోడైతి వెంతబంటోయిఁకను ॥ నామ ॥

కలసి నీవద్ద నేను గట్టిపీఁటపైఁ గూచుండి
నొసలబంటియాయరా యిమ్ములవలపు
కులికి శ్రీవెంకటేశ కూడితివి వయోమద
మెలమి మడుగులుబ్బె నెంతబంటోయిఁకను. ॥ నామ ॥ 190

కాంబోదమలహరి

ఇన్నాళ్లనెఱఁగనైతి మింతేసిసుద్దులు
విన్నవి రాఁగారాఁగా వెల్లవిరులాయను ॥ పల్లవి ॥

యింతనాన నీతోను మాటలు నేనాడినవి
యింతులెల్లా నాడుకొనే రిదేమయ్యా
వింతల నీవింతేసి సిగ్గులు విడిచితేను
కాంతలు నీతో పొందుగావించుటే నేరమి ॥ ఇన్నా ॥

అతివేళ నామేనరచించిన నీచేఁతలు
సతులెల్లా సోదించేరు సారెసారెకు
యితవై నీవాడికకు యింతేసి వెరవకున్న
హితులాడిగాలు వేయనేఁటికి నీయెడకు ॥ ఇన్నా ॥

ససుపున నీవు నేను నవ్వీననవ్వులకును
వనితలెల్లా మెచ్చేరు వద్దనున్నట్టే
యెనసితివి శ్రీవెంకటేశ నన్నింతేసిగాను
చనవరులకును మన్ననతియాయ నిపుడు. ॥ ఇన్నా ॥ 191

ఖారి

జిగురువంటివాఁడవు చెలులంగటే విడువవు
అగపడి యింటివారు అన్నంతాఁ గలిగెను ॥ పల్లవి ॥

చిక్కని నీమాటలకే చెమరించె మ(మే?)నెల్లా
తక్కిన చేఁతలు వింటే తలఁపెట్టానో
అక్కజపు నీవినయ మాయనాయఁ దనిసితి
మొక్కేవన్నా విడువవు మొలవట్టేవిపుడు ॥ జిగు ॥

పెడ నీ నవ్వులకే వెరగందె నిలువెల్లా
అదరి నీవద్దనుంటే నాస యెంతౌనో
మిడిమాలపు నీమెచ్చు మేలుమేలు కైకొంటి
వడి నోపనన్నాఁ బోవు వచ్చి కాఁగిలించేవు ॥ జిగు ॥

కన్నుల నీచూపులకే గరివడఁ బులకించె
చన్నుల నిన్నొత్తితేను చవి యేరితో
పన్నిన శ్రీవెంకటేశ బాపు బాపు కూడితివి
సన్న నేసినాఁ గొంకవు సారె మన్నించేవు. ॥ జిగు ॥ 192

233-5 నేరు శంకరాభరణం

నేరుపరి విన్నిటాను నీకు నే లోను
కారముగాదు కప్రము కానీవయ్యా ॥ పల్లవి ॥
పలుక నేరిచితేను బయలెల్లాఁ బందిలి
చలము సాదించితే శశియేరవి
యెలమి నీమాటలకు నెదురాడగలనా
కలసి కాఁకలించేవు కానీవయ్యయిఁక ను ॥ నేరు ॥
పేసరక నిలిచితే వేఁవైనఁ జబువే
రాసి దంచదొరకొంటే రాయేపింకి
ఆసపడి నీ వున్నందు కడ్డ మాడఁగలనా
కై నేసుక నన్నంటేవు కానీవయ్యా ॥ నేరు ॥
గారవించి కూడితేను కాఁగిలే చెమటనీరు
గోర గీరఁబోతేను గుంతేయేను
సారపు శ్రీవెంకటేశ సన్న నేయఁగలనా
కారణానఁ గూడితివి కానీవయ్యా. ॥ నేరు ॥ 193

నాట

ఎఁటికి దగ్గరేవయ్యా యిదేమి నీవు
మోఁటునసుందానఁ జన్నుమొనలు దాఁకీని ॥ పల్లవి ॥
పచ్చని చీరగట్టిన బలుదొరనంటానే
కుచ్చుల పీలిచుంగుల కొంగువట్టేవు
దిచ్చరి చెంచువారికి దేవరకు నేమిపని
ముచ్చట లాడఁగఁ జన్నుమొనలు నాఁటీని ॥ ఏఁటి ॥

రొమ్మునఁ బూసగల పురుటు నాయఁడనంటానే
బిమ్మరపోవుచు మాపై నొరగేవు
దొమ్ముల మేసువారికి దొడ్డవారి [illegible]ఁటిమాట
ముమ్మాటికి విను చన్నుమొనలు దాఁకీని || ఏఁటి ||

వెక్కసపుకొండపై శ్రీ వెంకటేశుఁడనంటానే
కక్కసించికూడి మమ్ముఁ గాఁగిలించేవు
తక్కక మంకువారికిఁ దగు గొల్లఁడ నీపొందు
మొక్కలీఁడ నాచన్నుమొనలు దాఁకీని. || ఏఁటి || 194

భైరవి

మఱి యేమిసేసునే మంచివే యన్నిపనులు
వెలిపులెల్లాఁ దీర వేఁడుకొనీఁగాక || పల్లవి ||

ఆసగలిగినవాఁడు ఆతఁడు నీయడకును
వేసరునా మీఁద మీఁద వేఁడుకేకాక
రాసికెక్క నంతేసి రతి నలయింతువట
మోసపోయీనా నీకు మొక్కీఁగాక || మఱి ||

పైపై వలచినవాఁడు పంతపు నీచేతలకు
కోపగించునా మరిఁ గోరేదేకాక
తీపుమోవితేనెలిచ్చి తెలిపి చొక్కింతువట
వోపననినా నిన్ను వొడఁబరచీఁగాక || మఱి ||

కాఁగిటఁ గూడినవాఁడు కడు నీ[illegible]లకు
లోఁగీనా యెంతైనా లోఁగొనీఁగాక
చేఁగదేరఁ గూడితివి శ్రీ వెంకటేశ్వరునట
దాఁగీనా నీయింపులకుఁ దమకించీఁగాక. || మఱి || 195

శ్రీరాగం

అలయఁగఁ బొద్దులేదా అప్పటినీకు
చలివాసె లేవయ్య జాగులెందాఁకాను || పల్లవి ||

అంగమెల్లఁ జెమరించె నట్టే గందము గరఁగె
సింగారించుకొన్న కొప్పు చీఁదరరేఁగె
యెంగిలి వాయఁగ నీకు నిదే జలకమువట్టె
సంగతిగా లేవయ్య జాగులెందాఁకాను ॥ అల ॥

పులకలు గడునిండె బుసకొట్లు చెలఁగె
తెలుపెక్కి కనుచూపు తేటవారెను
బలుపుసత్తువరాను పాలునేయిఁదెచ్చితిని
సళుపక లేవయ్య జాగులెందాఁకాను ॥ అల ॥

మోమునఁ గళలుముంచె మోవిపై చేఁతలుదాఁగె
నాముతో శ్రీవెంకటేశ నన్నుఁ గూడితి
చేముట్టిచ్చే మాటుమంచు చెనకుల నాతోపొందు
జామాయను లేవయ్య జాగులెందాఁకాను. ॥ అల ॥ 196

## సామంతం

ఆసతి మరఁగువాఁడ వన్నిటా నీవు
మోసపోక నీవాపె ముదులదేరాదా ॥ పల్లవి ॥

చేపట్టేవు నీకు నేఁ జెప్పినట్టు సేసేఁగాని
ఆపె నడిగి రారాదా ఆమాటే
దూపిలేవు నీచేఁతకుఁ దొరలకుందాననంటా
చాపలాన నీవాపెను సమ్మతింపించరాదా ॥ ఆస ॥

పైకొనేవు నీకు నేఁ బనులుసేసేఁగాని
ఆకాంతఁ దోడితేరాదా అప్పణగాను
కాకరిపై దూరేవు గక్కన విడెమీనంటా
పోకులఁబోక నీవాపెఁ బూఁటవెట్టరాదా ॥ ఆస ॥

పూవులవేసేవు నీకు పొందై వుండేఁగాని
ఆవనితఁ గూడరాదా అప్పుడే ముందే
శ్రీవెంకటేశ నన్నుఁ జెందితివి ఆలనంటా
కావించే(చా?)పెకుఁ జెల్లెలిఁగా నన్నుఁ జేయరాదా. ॥ ఆస ॥ 197

గౌళ

ఎవ్వరికిఁ గలదయ్య యిటువంటి నేరుపు
దవ్వులనుండఁగా నీవు తావులిచ్చేవు ॥ పల్లవి ॥

వెలఁదు లెవ్వరిఁగన్నా వింతలేదుగాన నీకు
సులభాననే దొరకుఁ జుట్టరికము
మలసి చల్లలమ్మక మఁడనుండిరాఁగానే
కలపుకోలుఁదనానఁ గాఁగిలించేవు ॥ ఎవ్వ ॥

అంగనలఁ గంటే వావులట్టే నీకు దొరకుఁగా
చెంగటనే చెట్టువఁ జేటఁదేసి
ముంగిటనే పాలుగాఁచి మూలఁ దోడంటువెట్టఁగా
సంగతిగా నప్పుడే మంచమువంచేవు ॥ ఎవ్వ ॥

పొరుగు సతులుండితే పొరచి వేడకలాఁగా
దొరకొలుదానికిఁ బొందులు దాఁతే
యిరవై శ్రీవెంకటేశ యిటు నన్నుఁ గూడితివి
తెరవేసి వఁష్టల తీపుచల్లేవు. ॥ ఎవ్వ ॥ 198

234-వ రేకు కేదారగౌళ

ఎందువోయితి విందాఁకా యెక్కడనుంటె నీనేర్పు
బందెకు నప్పుడాతని పట్టుకుండవలదా ॥ పల్లవి ॥

నేనాతనితో నవ్వితే నీకేలే చింత
నాననిచ్చి నీవూఁ గొంత నవ్వరాదా
సానఁబెట్టె(ట్టి?)తఁడు చూపు జళిపించేయపుడు
మానుపరాదా నీమగని సన్నలను ॥ ఎందు ॥

చెక్కాతని నేనొక్కితే చిమిడేవదేమే
చిక్కనిచ్చి నీవూఁ జేఁత సేయరాదా
మక్కువ నాతఁడు నామర్మమంటేయపుడు
నిక్కి కోపగించరాదా నీపతినెమ్మెలను ॥ ఎందు ॥

కలసితే నీవితని గద్దించే వెవ్వతవే
వలసినప్పుడు నీవూ వంచుకోరాదా
తెలుపి శ్రీవెంకటేశుఁ దెలయించేయపుడు
వలపించి నీవిభుని వంకలొత్తరాదా. ॥ ఎందు ॥ 199

## సాళంగం

నీయితవు దెలియక నే వేగిరపడరాదు
యీయెడ నీయాలనై యింటనే వుందానను ॥ పల్లవి ॥

సారె నేనప్పైన [illegible] చలువో వేఁడో
ఆరీతి నీమతిఁ గల[illegible]వయ్యా
ఏరుకొద్ది తామరనై ఏటఁ బొందుసేసేను
పేరబెట్టితేవలపు పిండఁతేనిప్పటి ॥ నీయి ॥

పలికేటి నామాట పలచనో చిక్కనో
అలరి నీకుఁ దోచినట్టానతీవయ్యా
బలిమికొద్ది పంతానఁ బట్టి నిన్నుఁ బెనఁగేను
వలచినవలపులు వచ్చినంతేలాభము ॥ నీయి ॥

కూడినట్టి నాకూటమి కొసరో పిసరో
ఆడినంతా నియ్యకొనే నానతీవయ్యా
వేడుక శ్రీవెంకటేశ వెన్నకొద్దినెయ్యి
తోడరాఁగా వలపులు తూరినంతేవాకిలి. ॥ నీయి ॥ 200

## సామంతం

వలెఁగా యివిగొన్ని వట్టివేసాలు
అలసితివన్నిటాను ఆయనాయలేవే ॥ పల్లవి ॥

చిక్కని చెమటలకే సిగ్గులు వడేవు నీవు
మెక్కువనిట్టూర్పులకు నేమి నేసేవే
నెక్కొన్న రతిచిన్నెలు నీతలనే వేగనటే
ముక్కునబంటి భోగించే ముగుదువా నీవు ॥ వలె ॥

అలకల చెదరకు వట్టే సిరసు వంచేవు
మెలమిఁ గన్నులతేట లెందుఁబెట్టేవే
నెలకొన్న యీవన్నెలు నీవల్లనే వచ్చెనటే
కలగంపగాఁ గలసే కన్నెవానీవు ॥ వలె ॥

బొట్టు చెదరినందుకు పొంచి తెరలువేసేవు
యిట్టె నీమోము కళలెట్టు దాఁచేవే
నెట్టన శ్రీవెంకటేశు నీవేకూడితివటే
పటము గట్టక పొందే బాలవా నీవు. ॥ వలె ॥ 201

ఆహిరి

తప్పులెంచవని విన్ను దగ్గరితి నిటుగాక
వొప్పగించే బీరాల కోపుదునా నేను ॥ పల్లవి ॥

చిక్కని నీనవ్వులకు చేసేటి చేఁతలకు
మెక్కువగా సింతేసి మోహించితిఁగాక
తక్కుల నీగుట్లకు తచ్చన సన్నలకు
వొక్కమాఁటే యీపనులకోపుదునా నేను ॥ తప్పు ॥

కన్నుల నీమెక్కులకు కరుణారసానకు
కన్నెనయ్యే నీకు తాళి గట్టితిఁగాక
మిన్నక నీమేకులకు మేరలు మీరుటకు
వున్నతి నీరాఁపులకు నోపుదునా నేను ॥ తప్పు ॥

కలిసితివి రతికిఁ గడలేని మన్ననకు
పిలిచి నీకే నేస వెట్టితిఁగాక
మెలమి శ్రీవెంకటేశ యిట్టి నీవినయాలకు
వొళవుగా సిగ్గువడ నోపుదునా నేను. ॥ తప్పు ॥ 202

మాళవిగౌళ

ఇంక నెంతగాఁగలదో యింతివల్ల నీకు
సంతుఁజక్రాలచేతుల సరుసకువచ్చెను ॥ పల్లవి ॥

నల్లగలువలవంటి నాతిచూపు నీమైనంటి
వల్లినాయ్ము నిలువెల్లా నాథుఁడ నీకు
వెల్లువైన వలపులు వేడుకల నీపైనోఁకె
వెల్లియేరు పాదముతోఁ విభుఁడవు నైతివి ॥ ఇంక ॥

బంగారువంటి రూపుపడఁతి పొందు సేయఁగ
బంగరుదట్టిగురుతుపతివైతివి
సంగతిగాఁ దామరలసరవిపాలు మోఁచి
అంగజగురుఁడ జలజాక్షుఁడవైతివి ॥ ఇంక ॥

వేవేలుమాటలనేర్పు వెలఁది కాఁగిటఁగూడి
వేవేలు పేళ్ళు గలిగె వెన్నుఁడ నీకు
భావించఁ గొండలవంటి బలు కుచములునాఁటి
శ్రీ వెంకటేశుఁడవై సిరుల నొంటితివి. ॥ ఇంక ॥ 203

భైరవి

సంగతి గానిపని నాకిరున్నారా
అంగడిచి విడెమీఁగా నదేమంటిఁగాక ॥ పల్లవి ॥

సమ్మతించినమాటకు జగడములున్నావా
దొమ్మి సేసి యంటఁగానె దూరేఁగాక
యిమ్ముల నేరమంటే యిప్పుడే లేదనేనా
అమ్మరో యిల్లుచొరఁగా నదేమంటిఁగాక ॥ సంగ ॥

చుట్టరికము గలితే సూడువట్టవచ్చేనా
వెట్టికిఁ బైకొనఁగాను వేసరేఁగాక
గట్టిగానె నవ్వితేను కాదని తొలఁగేనా
అట్టె సందుకొనగాను అదేమంటిఁగాక ॥ సంగ ॥

తొలుతనె చెప్పితేను తొలమని తోసేనా
బలిమిఁ బెనఁగఁగాను పదరేఁగాక
యెలిమి శ్రీ వెంకటేశుఁ డిన్నిటా నన్నుఁగూడెను
అలయించఁగా రతుల నదేమంటిఁగాక. ॥ సంగ ॥ 204

౩౫-వ రేకు బౌళిరామక్రియ

కూరిమి సిగ్గులు తెగి కొంకనేఁటికి
యేరీతికైనా నీవు యియ్యకొనవయ్యా ॥ పల్లవి ॥

పట్టినదే వ్రతము పడఁతులకుఁ జలము
అట్టె పతులకుఁ జేయకపోరాదు
అట్టిది యాపె మోవిచూఱలకు నాసపడేవు
యెట్టైనఁ జేయనీ నీవియ్యకొనవయ్యా ॥ కూరి ॥

ఆడినదేమాటా అంగనలు పంతమున
నాడోడికయినా వినకపోరాదు
తోడనే మేలు యాపె తొలఁగనేవు నీవు
యేడసుద్దికైనా నీవియ్యకొనవయ్యా ॥ కూరి ॥

తలఁచినదే పొద్దు తరుణుల కాఁ[illegible]
వలపులు ముదిరెను వద్దనరాదు
బలువాపెది శ్రీవెంకటపతివి నిన్నుఁగూడె
యెలమి నన్నిటికి నీవియ్యకొనవయ్యా. ॥ కూరి ॥ 205

పాడి

ఒట్టువెట్టుకొంటే నేమి వొద్దు దోసములేదనె
వట్టిచింతఁ బొరలక వద్దికి రారాదా ॥ పల్లవి ॥

మలసేయప్పటివేళ మాటమాటజగడాల
అలిగి లేచిపోయితే నందుకేమి
వెలినుండి నీవేల విరహానఁ బొరలేవు
చలమొద్దు నావద్దికి సరుగ రారాదా ॥ ఒట్టు ॥

నినుఁ జూచి నవ్వితేను నిజము నెరపెనంటా
గునిసి యల్లంతనే కూచుంటివి
మనసు పట్టఁగలేక మరియేల పొరలేవు
చనవు సేసుక నామంచానకు రారాదా ॥ ఒట్టు ॥

వేడుక యీరతి నీవె వేళమె ముందుగరఁగి
తోడనె సిగ్గులఁబొంది దూరుకొనేవు
యీడకేతెంచి శ్రీ వెంకటేశ నన్నుఁగూడితివి
మాడమాడ పంతములా మరి ము రారాదా. ॥ ఒట్టు ॥ 206

## భైరవి

మూసినముత్యాలవంటి ముద్దరాండ్లము
యీసరిబేసికి నీతో నెదురాడఁగలమా ॥ పల్లవి ॥

బలిమేలనేయను పలుకకుండినవారి
అలిగేటివారులేరా ఆఁడువారు
చలపట్టి మాటలాడ జాణలులేరా వూరిలో
యెలమి నీతో నేము యెదురాడఁగలమా ॥ మూసి ॥

సిరసేలయెత్తను సిగ్గువడివున్నవారి
జరసేటివారులేరా సారెనింతులు
దొరనై పనులుగొన తొత్తులు బంట్లులేరా
యిరవై నీతో నేము యెదురాడఁగలమా ॥ మూసి ॥

కొంగులేలపట్టను గుట్టుననుండినవారి
కంగివున్నవారులేరా కామినులు
రంగుగ శ్రీ వెంకటేశ రతి నన్నుఁగూడితివి
యింగితాన నీతో నేము యెదురాడఁగలమా. ॥ మూసి ॥ 207

## కాంభోది

పుట్టుభోగిజవరాలు పొలఁతి యిది
పట్టెమంచముమీఁదటఁ బవళించేదెపుడు ॥ పల్లవి ॥

కందువ నీకిందాఁకా గతులు చెప్పనేపట్టె
యెందాఁకా వేగించు నింతి నీతోను
అందముగ నిలుచుండి ఆకుమడిచియ్యఁబట్టె
కుందణపు గద్దెమీఁదఁ గూచుండేదెపుడు ॥ పుట్టు ॥

పూదిగాలు వేసి నీవొద్దనుండ నేపట్టె
యేదగాఁ గొలువు నేసు నెదుట నీకు
పాదితోఁ బందెము వేసి పగడసాలాడఁ బట్టె
అడనే వరపుమీఁద నలపారే దెపుడు ॥ పుట్టు ॥

గక్కన నీవు గూడఁగా కన్నుల జంకించఁబట్టె
యెక్కడగా సన్న నేసు నింతేసి నీకు
చక్కని శ్రీవెంకటేశ సమ్మతించుకొనఁబట్టె
వొక్క మలగుపై నొరగుండి నవ్వేదెపుడు. ॥ పుట్టు ॥ 208

సామంతం

అట్టె కానీవయ్య నేము నట్లానె నేనేము
గట్టియైన సతులకుగాని నీవు లోఁగవు ॥ పల్లవి ॥

కామించి నీవాకిలి గాచుక నేనుండఁగాను
నా మొగము చూచి నీకు నగవురాదా
వేమరుఁ బంతములాడి వెసఁ బనులఁ గాపించే
గామిడి గొల్లెతలకుఁగాని నీవు లోఁగవు ॥ అట్టె ॥

యేపొద్దును నీరూపే యెగదిగఁజూడఁగాను
నాపొంత నేవుండి నీకు నగవురాదా
చేపట్టి మానాలుచూడ చెట్టెక్కించి వేళలు
కాపించే గొల్లెతలకుఁగాని నీవులోఁగవు ॥ అట్టె ॥

యెనసి నీకాఁగిటిలో యేపొద్దూ నేనుండఁగాను
ననుపైతే నీకింతేసి నగవురాదా
మును శ్రీవెంకటేశ యమునలోనాటలాడించే
ఘనమై గొల్లెతలకుఁగాని నీవు లోఁగవు. ॥ అట్టె ॥ 209

గుజ్జరి

అప్పుడే గెలిచితివా ఆపె వూరకుండితేనే
తప్పులు నీమీదివెల్లా దాఁచుకిట్టేవున్నది ॥ పల్లవి ॥

పలుకనేరదుగాని భావములోనిచేత
బెళకకుండా నట్టె పెట్టుకున్నది
అలుగకున్నదిగాని అనువువచ్చినదాఁకా
చలములు యేకతాన సాదించనున్నది ॥ అప్ప ॥

జంకించకున్నదిగాని జగడాలు కొనగోళ్ళ
యింకనెప్పుడోయని మీఁదెత్తుకున్నది
కొంకి తిట్టదేకాని గురియైన రతిదాఁకా
పొంకపు బూతుమాటలఁ బూఁచుకున్నది ॥ అప్ప ॥

సుట్టువిడువదుగాని కొసరుల మొక్కులెల్లా
దట్టమై నీపాదాలకు దాఁచుకున్నది
యిట్టె శ్రీవెంకటేశ యెనసితివిందాఁకా
అట్టెవున్నది చేతలపుఁ లడుగఁగనున్నది. ॥ అప్ప ॥ 210

236-వ రేకు పాడి

ఇంచుకుఁగా నెవ్వరూ మరేమిసేసేరు
మందెమేళమోపకున్న మరియూ మొక్కేను ॥ పల్లవి ॥

చనవు గలుగఁగానె చవిగాక వలపులు
మనసు లెరవులైతే మరిచప్పనే
యెనసితివంటా నిన్ను నిట్టె తిట్టితిఁగాక
పెనచి యెగ్గుపట్టితే బెరసి మొక్కేను ॥ ఇందు ॥

నగఁగానె సరసాన నయమెక్కుఁ దీపులు
సొగయకుండితేఁ దమచూపులేవెట్టి
తగిలితివంటా నీముందల నేముట్టితిఁగాక
బిగువింతగలిగితే పిలిచి మొక్కేను ॥ ఇందు ॥

మెఱసి కూచుండగానె మేకొను కూటములు
గుఱుతులు సోఁకకున్న కూడదువావి
నెఱి శ్రీవెంకటేశ మన్నించఁగా గూడితిఁగాక
తఱి నలసితినంటే దగ్గరి మొక్కేను. ॥ ఇందు ॥ 211

శ్రీరాగం

మిక్కుటపు సరసాలు మించి మొగచాటయ్యీ
దక్కినట్టి కాఁపురానఁ దనిసివున్నారము ॥ పల్లవి ॥

కొలువుపతిమెలెల్లా గోడచేరువులెకాక
కలయిక రతులకుఁ గారణమేమి
వల డేల గొంగువట్టి వద్దనరే రమణుని
తలఁగక కన్నులనే తనిసివున్నారము ॥ మిక్కు ॥

తోడునీడ సతులెల్లా తోలుబొమ్మలెకాక
వేడుక కూటములకు వెలవెట్టేరా
చూడకు వనరె వొత్తి సొలవులనాయకుని
తాడువడ్డ ఆనలనే తనిసివున్నారము ॥ మిక్కు ॥

సిగ్గువడ్డ కాంతలెల్లా చిత్తరురూపులెకాక
దగ్గరి చేఁతలుసేయ ఏమయాటలా
యెగ్గమై శ్రీ వెంకటేశు నన్నిటా మీతుమెచ్చరే
తగ్గక నేఁడిట్టెకూడె తనిసివున్నారము. ॥ మిక్కు ॥ 212

లలిత

ఏలపంతాలాడేవు యింతితోను
తాలు గరగించే నిన్ను అట్టునేయవచ్చునా ॥ పల్లవి ॥

మాటలు దూరఁగలేక మగువ గోర నొత్తితే
నాఁటెనంటా నీవేల సన్నలఁ దిట్టేవు
చాటిచెప్పె నింతేకాక సాదుఁగొయ్యతనమున
జూటుఁ దనమున నిన్ను సూడువట్టవచ్చెనా ॥ ఏల ॥

బొమ్మల జంకించలేక పువ్వుల వేసితేను
తమ్మిమోము దాఁకెనంటాఁ దట్టేవు రొమ్ము
చిమ్మి నవ్వితేనె మాయసిగ్గుతోడి చిత్తమున
అమ్మరో నీతోడి చయ్యాటలకువచ్చెనా ॥ ఏల ॥

సరిపించఁగలేక వెసనిన్నుఁగూడితేను
నేనకొప్పు జారెనంటాఁ జెలరేఁగేవు
ఆసల శ్రీవెంకటేశ ఆపె నీవు నొక్కటే
దాసలు నీవిచ్చినవి ఏచారించవచ్చెనా. ॥ ఏల ॥ 213

రీతిగౌళ

కతలు పూవకపూచె కావకకాచె
రతుల మెప్పించేఁగాని రారాదా లోనికి ॥ పల్లవి ॥

చింతలేదు వింతలేదు చెక్కుచేతితో నేను
పొంత నీరూపే తలపోనేనదే
మంతనాన నీవేల మాటలనే తనిపేవు
రంతులుసేయక యింక రారాదా లోనికి ॥ కత ॥

వాడాలేదు పీడాలేదు వచ్చేవ్వంటా నీరాకకు
తోడనే యెదురుచూచే తొల్లఁగకిదే
షేడగా నాకు నిట్టె యిచ్చకాలాడేవు నీ
రాడువచ్చి ముంతచొచ్చె రారాదా లోనికి ॥ కత ॥

ఘానులేదు రేసులేదు యిపుడునీవుగూడఁగా
ఆసల వలపుదేరే నన్నిటానిదే
సేసవెట్టేదెందాఁకా శ్రీవెంకటేశ నీవు
రాసికెక్కితివిన్నిటా రారాదా లోనికి. ॥ కత ॥ 214

ఆహిరి

ఏమినేసినాఁ జేయనీ యియ్యకొనవే
వేమరు నింతగలదా విభునితోను ॥ పల్లవి ॥

వచ్చినట్టె వచ్చితేను వలపేపో సుఖము
హెచ్చి మాటలాడితే నెరఁగఁగావి
కుచ్చివట్టి నాయకుఁడు కొంగువట్టి తియ్యఁగాను
పచ్చిగానుఁ బెనఁగేవు పాసివుండఁ గలవా ॥ ఏమి ॥

చెప్పినట్టు సేసితేను చిత్తమేపో చుట్టము
యెప్పుడూ నొద్దారమైతే నెరఁగఁగాని
వొప్పుగా నాయకుఁడు వొడఁబరచఁగా నీవు
తప్పులెంచే వప్పటిని తాలిమికిఁ గలవా ॥ ఏమి ॥
మెట్టినట్టె మెట్టితేను మీకు మీకే పెండ్లి
యిట్టె సిగ్గులు వడితే నెరఁగఁగాని
వొట్టుక శ్రీవెంకటేశుఁ డొనగూడె నిన్నును
గుట్టుతోడ నవ్వేవు గురి నేయఁ గలవా. ॥ ఏమి ॥ 215

శుదవసంతం

నవతి మచ్చరమున సతులదూరితి నేను
పవళించనేల నీకుఁ బంతమిచ్చేమయ్యా ॥ పల్లవి ॥
నిన్ను నంటినట్టివారు నీయంతవారు
యెన్నియైనా నేము వెంగే లేలాడేము
చిన్నఁబోవ నీకేల చిత్తమురాకున్నఁ గన
పన్నివారిమారు నీకుఁ బంతమిచ్చేమయ్యా ॥ సవ ॥
నీవూడిగములవారు నీకంటె ఘనులు
వేవేలకు వారినేల వేసరించేము
నీవు వాదనేలందుకు నేఁడుగావలసితేను
భావించి వారికి నీకు బంతమిచ్చేమయ్యా ॥ సవ ॥
నీసరిభోగపువారు నీవారు మాకును
వీసమంత పనికేల వేరు నేనేము
యీసుదీర శ్రీ వెంకటేశ మమ్ముఁగూడితివి
బాసతో నీ కింతైతే పంతమిచ్చేమయ్యా. ॥ సవ ॥ 216

287-వ రేకు

నాదరామక్రియ

ఎచటనుండివచ్చితి వెదురుచూచితి నీకు
రచనమన్నించి నన్ను రవ్వగాఁజేసితివి ॥ పల్లవి ॥

కొండలరాయఁడ నన్నుఁ గోరి వలపించితివి
నిండు నాతలపోఁతలు నీకె కలవు
దండి విరహము రేఁచి తడవేలసేసితివి
అండనే నాచిరుఁజెమటది నీకె కలవు ॥ ఎచ ॥

కోనేటివిభుఁడ నన్ను గురుతుగానేలితివి
నేనెట్లనుండినాను నీకె కలవు
అనుకొని యింతేసి ఆసలనె పెట్టితివి
పూనిన పులకమోపులు నీకె కలవు ॥ ఎచ ॥

శ్రీవెంకటేశుఁడ నన్ను నేసవెట్టి కూడితివి
నీవద్ద నలసినది నీకె కలవు
కైవసము చేసుకొని కందువఁ జొక్కించితివి
యీవిధాల నేభోగించే దిది నీకె కలవు. ॥ ఎచ ॥ 217

ముఖారి

కప్పురవిడెమియ్యఁగాఁ గాదనరాదు
తప్పులేదు నీయందు తగిలితి నిన్నును ॥ పల్లవి ॥

చెచ్చెర నీవు చేసినచేఁతలు వింటి నీవిందు
వచ్చెనని చెప్పఁగా వద్దనరాదు
యిచ్చకములాడేవారి నిటు రమ్మందురుగాన
విచ్చేయుమా యింటికిట్టె వింటిమి నీమాఁటలు ॥ కప్పు ॥

చెంగట నీసతిఁగంటి సిగ్గువడి అంతలో నా
కొంగువట్టఁగా నిన్నుఁ గోపించరాదు
ముంగిట వేఁడుకొంటేను మొగమోడుదురుగాన
అంగవించె రావయ్య అలుకలు దేరెను ॥ కప్పు ॥

మెచ్చుకొంటి నీగుణాలు యిందరూఁజూడఁగా నా
కంచముపొత్తుకు రాఁగాఁ గాదనరాదు
అంచెల శ్రీవెంకటేశ అట్టె నన్నేలితిగాన
యించుకించుకె నవ్వేను యియ్యకొంటినుద్దులు. ॥ కప్పు ॥ 218

## రామక్రియ

ఏఁటికి విచారమిఁక నాకు
కూటములే నను గురిసేసీని ॥ పల్లవి ॥

యేపున నేనేమి నెఱఁగకుండినా
నీపయి తలఁపులు నేర్పీని
మాపుదాఁక మైమఱచివుండినా
దాపగు వలపులు తలపించీని ॥ ఏఁటి ॥

అసురుసురయి నేనటు కనుచొక్కిన
కొసరి కలలు మేల్కొలిపీని
ముసరుసిగ్గులై మోనాననుండిన
పస నీపదములె పాడించీని ॥ ఏఁటి ॥

అలమితి రతి నేనలసినాను నీ
తెలిమోవి దప్పిదేర్చీని
యెలమిని శ్రీవెంకటేశ నాకదమ
గలిగినా నీదయగాచీ నన్నును. ॥ ఏఁటి ॥ 219

## శంకరాభరణం

ఊడిగాలు నేసుకొంటా నుండనీవయ్యా
దాడివెట్టినిన్నుఁ బట్టేదాన నీకుఁబ్రియమా ॥ పల్లవి ॥

చెప్పినట్టె యేపనైనాఁ జేయఁగాఁ గొంగు వట్టేవు
వుప్పటించె యీపనైతె నోపఁగలనా
ముప్పిరిగొన్నసతులు ముయ్యాదువారున్నారు
తప్పులు నిన్నుఁ బట్టేటి దానను నేఁబ్రియమా ॥ ఊడి ॥

లోనైనీకు నుండఁగాను లోనింటికిఁ బిలిచేవు
కోనల నిందుకు నియ్యకొనఁగలనా
రావిపోని మూలలను రాజీవాసాలున్నవారు
తానకమై మారుకొనేదాన నీకుఁబ్రియమా ॥ ఊడి ॥

గందము నీకుఁ బూయఁగాఁ గాఁగిలించి కూడితివి
అందుకొని యింత అలయఁగఁ గలనా
యిందుకే శ్రీ వెంకటేశ యిదే గోపికలున్నారు
చందువంటి రాజసపుదాన నీకుఁ బ్రియమా. ॥ ఊఁడి ॥ 220

ముఖారి

సిగ్గువడ నీకేల చింతలేలా
తగ్గు మొగ్గులేని నీకు తలవంచ నేఁటికి ॥ పల్లవి ॥
విన్న కన్న సుద్దులెల్లా వెల్లవిరి సేసేనంటే
కన్నుల జంకించి చూచి కాఁతాళించేవు
అన్నినీమొకదాకిరి నాతుమలోఁ బెట్టుకొంటే
చిన్ని నెలవుల నాకు చిరునవ్వయి ముంచెను ॥సిగ్గు॥
నానాటికి నీగుణాలు నానించి కడిగేనంటే
కోనల ముంజేయివట్టి గోరనొత్తేవు
పాని నీపై మచ్చరము పండ్లఁ బెట్టుకుందితేను
మోనాస వాండ్లెక్కి నీమోవిమీఁద నిండెను ॥ సిగ్గు ॥
సొరిది నీమనసిది సోదించి మెచ్చేనంటే
కరఁగి కరఁగి యట్టే గారవించేవు
గరిమ శ్రీ వెంకటేశ కలసితి మొక్కేనంటే
తరితీపులై చేతికి తలఁబ్రాలై నిండెను. ॥ సిగ్గు ॥ 221

దేసాళం

చిలుత నవ్వులేల సిగ్గులు వడఁగనేల
గుబేఁ దలరాయిసేసుకొంద మిఁకలేవయ్యా ॥ పల్లవి ॥
చెప్పఁబోతేఁ బసలేవు చేసిన నీచేఁతలివి
యిప్పటి చీఁకటితప్పు లివియేకాని
వుప్పటించి యాడకుండా వూరివారికెల్లాను
చప్పుడుజాగంటవేసి చాటుదములేవయ్యా ॥ చిలు ॥

నవ్వఁబోతేఁ బసలేదు నడవడి లోననెల్లా
పువ్వుల కురూపిదానిఁ బొందుటేకాని
రవ్వ నిన్నుఁ జేయకుండా రచ్చలోని వారికెల్లా
అవ్వల రేకలువ్రాసి అంపుదము లేవయ్యా ॥ చి ॥
పట్టఁబోతేఁ బసలేదు పైపై నీనేరమి
పొట్టి చీరలుదీసిన దొక్కటేకాని
నెట్టన శ్రీ వెంకటేశ నీవు నన్నేలితివి నీ
చుట్టాలకు గురినేసి చూపుదములేవయ్యా. ॥ చి ॥ 222

238-వ రేకు బౌళి

నీతోనేల దూతికకు నిష్ఠూరము
ఆతరుణి వచ్చి మరి అన్నిఁజూచుకొనీని ॥ పల్లవి ॥
యిప్పుడేలకోపించేవు యింతితో నొకమాఁటు
చెప్పుమన్న మాఁటలాపె చెప్పెఁగాక
తప్పులేదు నీయందనీ దానికైనా సంతోసించు
ముప్పిరిగాఁ గలవెల్లా ముందరనయ్యాని ॥ నీతో ॥
గద్దించనేల నీకు కామినిని వేళచూడ
వద్దికిఁ బొమ్మనగాఁను వచ్చెఁగాక
సుద్దుల నీకులోనయ్యా చుట్టము జేసుకోయిఁక
తిద్దుకొనేవారు గత్తే తేరీఁ దగవులు ॥ నీతో ॥
వాదులాటలేల నీకు వనిత నీగుణమిట్టె
సోదించి రమ్మనఁగాను సోదించెఁగాక
యీదెసఁ గూడితివి నీవింతలో శ్రీవెంకటేశ
పోదిగా నాపెఁగూడె పొసఁగె నీపొందులు. ॥ నీతో ॥ 223

పాడి

వట్టి వలపులుచల్లి వనితలఁ గొసరేవు
పట్టకు నీవంతేసి బలిమేల వొట్టేవు ॥ పల్లవి ॥

చిక్కని తేనెలవంటి చెలియమాటలె నీకు
చెక్కుచేతి చింతలకు జిగురై యుండె
యెక్కడి నెవ్వతెయైనా నేల నీమనసు వచ్చి
చక్కనూరకుండవయ్య సటలేల సేసేవు ॥ వట్టి ॥

వల్లెతాడువంటి వనితచూపులు నీకు
వుల్లముకోరికలకు నురులై నిల్చె
యెల్లకాంతలుండినాను యేల నీవు మెచ్చేవు
బెల్లించకువయ్య లేనిప్రియాలేల చెప్పేవు ॥ వట్టి ॥

కంధువ చక్కెరవంటి కాంత కెమ్మోవి నీకు
మందులై నీకాఁగిటికి మరులుగొల్పె
యిందరి శ్రీవెంకటేశ యిటు నన్నుఁ గూడితివి
చందాలు సేయకువయ్య చవులేల చూపేవు. ॥ వట్టి ॥ 224

కన్నడగౌళ

మంచివాఁడె నావిభుఁడు మగువలాల
వంచుకోవలసి తానె వలపించెఁగాకా ॥ పల్లవి ॥

మొగముచూచినవాఁడు మొదలఁ దానె కదవె
నగవురాఁగా వెనక నవ్వితిఁగాని
యెగసక్యపుదాననా యిందరు నెరఁగకుండ
అగడు సేయవలసి అవీనింతెకాకా ॥ మంచి ॥

కాఁగిలించుకొన్నవాఁడు గట్టిగఁ దానె కదవె
పాఁగిన మచ్చాలు మరి పట్టితిఁగాని
రాఁగతనముదాననా రాసికెక్కిన్నాళ్లాయ
వేఁగుసేసి మోచిదించ వింతసేసీఁగాకా ॥ మంచి ॥

చేరి కూడినట్టివాఁడు శ్రీవెంకటేశుఁడె కదె
ఆరయ నేనిపుడు నంటితిఁగాని
భీరములదాననా పెండ్లి నేఁడెలయ
సారెసారె వేఁడుకొంటా చనవిచ్చీఁగాకా. ॥ మంచి ॥ 225

వరాళి

వేడుకకాఁడవు నీకు వెరపేలయ్యా
పాడిదప్పక యిచ్చేవు పంతాలేలయ్యా ॥ పల్లవి ॥
కావరించి వేగినంతా కలిగిన పనులెల్లా
వేవేలుఁ జేసివచ్చి వెరపేలయ్యా
వోవరిలో నాచేంకి వొంటిఁజిక్కి యిప్పుడిట్టై
వోవలబెట్టైనంటా వొట్లేలయ్యా ॥ వేడు ॥
అంది పొంది వాడలోన అందరి యిండ్లనెల్లా
విందులారగించి వచ్చి వెరపేలయ్యా
బందెఁజిక్కినట్టు మాపరుపుపైఁ బవళించి
సందడిలో వారి వీరి సాకిరులేలయ్యా ॥ వేడు ॥
అచ్చముగా నన్నుఁ గూడి అన్నిటా శ్రీవెంకటేశ
విచ్చనవిడాయ నింక వెరపేలయ్యా
మచ్చెము చిక్కెను నీమనసు నామీఁదను
వొచ్చెములెల్లాఁ దీరె నొదఁబొట్లేలయ్యా. ॥ వేడు ॥ 226

దేసాళం

ఆడుకోకు నీకునీవే అంతేసి పంతాలు
జాడతోడ మరినవె చాలునయ్య యిఁకను ॥ పల్లవి ॥
నిగమములై తేను నిలువఁ బెట్టేవాడవు
మగువలతోఁ గల్లమాటలాడేవా
అగడై అసురకాంతలందుకు సాకిరున్నారు
జగతి సత్యము లవె చాలునయ్యా యిఁకను ॥ ఆడు ॥
పెరిమ యజ్ఞభాగాలు పెద్దవై ఆరగించేవు
అరిది వెన్నలు ముచ్చి లారగించేవా
యిరవై గొల్లెతలెల్లా నిందుకు సాకిరున్నారు
సరి నట్టి విశ్వాసాలె చాలునయ్య యిఁకను ॥ ఆడు ॥

జమళి నవ్వితా నాకు చాఁచె హస్తాలు నీవి
కొమరెలనంటి యెత్తుకొని వచ్చేవా
సమరతి రుకుమిణి సాకిరి శ్రీవెంకటేశ
సముకమైతిమి బొంకుచాలునయ్య యిఁకను. ॥ అకు ॥ 227

దేవగాంధారి

ఎట్టున్నదో నీచిత్తము యెరఁగ విన్నవించేను
గుట్టున నేనుండితేను కోపముగాదుసుమ్మీ ॥ పల్లవి ॥
యెగ్గులేక పతితోడ నెటువంటి వేళనైనా
సిగ్గే మూలధనము చెలులకును
వొగ్గి నీవు సారె సారె నొడివట్టి తియ్యఁగాను
దగ్గర రానైతి నిది తప్పుగాదుసుమ్మీ ॥ ఎట్టు ॥
యివ్వల మగవారితోనె మాటలాడినాను
నవ్వే మూలధనము నాతులకును
మవ్వపు సరసమున మానము వోఁకనాడఁగా
రవ్వగాఁ గేరితి నిది రాఁపుగాదుసుమ్మీ ॥ ఎట్టు ॥
సారెఁ గొప్పంటిన ప్రాణసఖునితోఁ జెనకఁగ
వోరుపె మూలధనము వువిదలకు
కోరిక శ్రీవెంకటేశ కూడి నన్ను మెచ్చఁగాను
ధీరతనుండితి నంతదిట్టఁగానుసుమ్మీ. ॥ ఎట్టు ॥ 228

239-వ రేకు హిందోళవసంతం

ఆయనాయ నుండవయ్య అన్నియుఁగంటిమి నేము
చేయి చేతఁ బట్టియ్యఁగా సిగ్గువడవలదా ॥ పల్లవి ॥
నిగ్గుల నీవంటివారు నిజమాడి బతుకఁగా
కగ్గినవేళల నేము కల్లలాడేమా
బగ్గన నంటివి నీవు బమ్మచారి నంటాను
వెగ్గళించి పదారువేలు సతులుండఁగా ॥ ఆయ ॥

పలుమారు నీవె యింత పంతము లాడుకోఁగా
కెలన నేమిఁక మరి కిందువడేమా
వొలసి విఱ్ఱవీఁగేవు పురుషోత్తముఁడనంటా
వొలిసి లకిమమ్మ నీవురమెక్కివుండఁగా ॥ ఆయ ॥
పైపై శ్రీ వెంకటేశ పాదము నీవు చాఁచఁగా
యేపున మొక్కేవారమిప్పుడు నేమా
దాపుగ నన్నుఁగూడి ధర్మాలు బోధించేవు
ఫూపై యెత్తుకవచ్చిన రుకుమిణివుండఁగా. ॥ ఆయ ॥ 229

భైరవి

ఊరకే గడించుకొనీ వొక్కటొక్కటే తాను
మారుకొంటినంటాఁ దానే మతకానఁ జూచీనే ॥ పల్లవి ॥
తనివిదీరక వెనుతగిలితే నాయకుఁడు
యెనసి నే నమ్మనంటా నెగ్గుపట్టీనే
చనవు చేసుక మరి సరిఁ గొంగువట్టితేను
పెనఁగి పోనియ్యనంటా పెక్కులాడీనే ॥ ఊర ॥
చుట్టముఁజేసుక తన్ను సుద్దులెల్లా నడిగితే
పెట్టుకుండె నెపాలంటా బీరాలెంచీనే
వొట్టిన యాసలతోడ వొళ్ళు గాఁగిలించుకొంటే
అట్టె బలిమినేసితినంటా దూరీనే ॥ ఊర ॥
కంముప రతికేళికి గడియ నేఁ బెట్టితేను
యిందరి నంటనీనంటా నింత సేసీనే
అందపు శ్రీవెంకటేశుఁ డప్పటిఁ దన్నుఁగూడితి(తే?)
పొంపుల భ్రమించెనంటా పూఁచి నవ్వీనే. ॥ ఊర ॥ 230

సామంతం

మీలోనే కలిముదిరి మేడి దాయను
జాలివీర నెటువలె సరసమాడేవే ॥ పల్లవి ॥

కప్పురమువంటి నవ్వు కారీని నెలవుల
గొప్పగొప్పకన్నులను కోపమేఁటికే
కుప్పె సవరపుపతిఁ గొప్పువట్టి తీసితివి
దెప్పరపు చేఁతెట్లాఁ దీయుచుకొనేవే ॥ మీలో ॥
పుట్టి తేనెవంటి మాటలూరీని పెదవుల
తిట్టులు నాలికె నెట్టు దీకొలిపేవే
పట్టి బంగారుపాదుక బలిమి మేనసూఁడి(ది?)తి
యిట్టి పంతమాతనికి నెట్టుదిద్దేవే ॥ మీలో ॥
రీతి జిరుగువంటిది రేకలు నీమేన నివే
జాతిచన్నులనెట్టొత్తి ఆట్టునేసేవే
యీతల శ్రీవెంకటేశు నెనసితి వింతలోనే
నీతితో యిప్పుడెట్లా నీవు మొక్కేవే. ॥ మీలో ॥ 231

## సౌరాష్ట్రం

ఇదివో నీదొరతన మేఁటిదయ్యా
అదనాయ నేనేమైనా నాడఁజెల్లునయ్యా ॥ పల్లవి ॥
నాదిక్కుచూచీ నాపె నవ్వి తలవంచేవు
యీదెస నీ జాణతన మేఁటిదయ్యా
ఆదిగో నాపె దూతికనై వచ్చితి నీవద్దికి
పాదుగా నన్నింతసేసి పరాకైతివేమయ్యా ॥ ఇది ॥
మచ్చాలువేసీ నాపె మాటలాడేవు నీవైతే
యిచ్చట నీ జాణతన మేఁటిదయ్యా
నెచ్చెలింటికి రమ్మంటే నీవు నన్ను ముట్టితివి
అచ్చలాన గుట్టునేసేవదేమయ్యా ॥ ఇది ॥
వెల్లవిరిసేసీ నాపె వింత నీ జాణతనాలు
యిల్లిదె శ్రీవెంకటేశ యేఁటిదయ్యా
తొల్లె యాపెఁగూడి జెల్లెల నన్నూఁగూడితి
వుల్లసాన మెచ్చేవు నీ వుపమిదేమయ్యా. ॥ ఇది ॥ 232

రామక్రియ

చలము రేఁగేదెల్లా సవతుల కింతేకాక
నెలకొనె నాతఁడిదే నెరవేరెనే ॥ పల్లవి ॥

ఘాతల నందరితోఁడ కడు నవ్వులు నవ్వేవు
చేతికి లోనాయఁ బతి చెల్లులేవే
పోతరించి యప్పటి విప్పుడు మారుమలసేవు
నీతితో నాతఁడుమేలు నీకె మేలే ॥ చల ॥

చెనకుచుఁ బగటుతో చెలరేఁగి వుందానవు
అనువాయ నీ బోగట (డ?) లాలేవే
కనుపన్నఁ జెలులతో కమ్మర మాటాడేవు
చనవు నీకాతఁడిచ్చె జయము చేకొంటివే ॥ చల ॥

తావున నాకును మంచితనములు నెరపేవు
శ్రీ వెంకటేశుఁడే బుద్ధిచెప్పిలేవే
వేవేలకు రాజసాన విఱ్ఱవీఁగే వన్నిటాను
కైవసమాయ నాతఁడె ఘనురాలవౌదువే. ॥ చల ॥ 233

నాదరామక్రియ

నిచ్చలు సేవలుసేసి నేనే వేసరితి
అచ్చలానఁ దనకంటే అలసితిని ॥ పల్లవి ॥

కన్నుల కాఁకలుదీర కప్పురము చరమవే
యెన్నిక నెవ్వతెకో యెదురుచూచె
సన్నలుచేసిన చేయి సకియరో పిసుకవే
పన్ని సారె వంచి వంచి బడలినాఁడు ॥ నిచ్చ ॥

పెదవికిఁ బదనురాఁ బిలిచి పన్నీరీవే
కదిసి యెవ్వతెకో కతలు చెప్పె
పొదిగినమేనఁ దట్టుపునుఁగయినాఁ బూయవే
మదనగరిడి సదమదమైనాఁడు ॥ నిచ్చ ॥

వురముమీఁదికి నిచ్చె వుపచారాలు సేయవే
మెరసి చన్నుమోపు మోఁచినాఁడు
యురపై శ్రీ వెంకటేశుఁ డెనసె నాకాఁగిట
మరిగించి నన్నిట్లా మన్నించినాఁడు. ॥ నిచ్చ ॥ 234

240-వ రేకు దేసాక్షి

కానీవయ్య దానికేమి కర్తవు నీవు
తానకమైతిమి యింకా దండనుండేమయ్యా ॥ పల్లవి ॥

చతురుఁడ వన్నిటాను సముకాన నున్నదాన
రతికిఁ బిలువవంటా రవ్వసేసేనా
గతి నీవె మాకు మరి కాఁతాళించి సేసేదేమి
తతివచ్చినందాఁక దండనుండేమయ్యా ॥ కానీ ॥

నేరుపరి వన్నిటాను నీకుఁ గట్టితి నేఁ దాళి
చేరి మాటాడకున్నాఁ జెచ్చెరఁ దిట్టేనా
కోరినకోరిక నీవు గుంపించి సేసేదేమి
తారుకాణైనదాఁకా నీదండనుండేమయ్యా ॥ కానీ ॥

బలువుఁడ వన్నిటాను పట్టితి వ్రతము నీకు
అలయఁ గూడితి విఁక నొఁగాదనేనా
యిల శ్రీ వెంకటేశుఁడ వెప్పుడూఁ జేసేదేమి
తలఁపు నిలుపు దాఁకా దండనుండేమయ్యా. ॥ కానీ ॥ 235

నారణి

ఇల్లాండ్లెరిఁగిరా యింతేసి సోదించ
కల్లలు నిజాలు సేయఁ గడకూ నేరుతువు ॥ పల్లవి ॥

చెప్పరాని కూరిమితో చేరి నావద్దనుందువు
యెప్పుడో ఆపె యింటికి నేఁగి వత్తువు
చొప్పులు నీమేన నవె చూపి చెప్పరాదు మ్మాయ
నెప్పున నీవాళ్లి కల్ల నీవె యెరుఁగుదువు ॥ ఇల్లా ॥

అరిది నాపొత్తున నీవారగించె వుండుదువు
సరినాపె విందెప్పుడో చవి చూతువు
సరవులె అట్టున్నవి చాటిచెప్ప గురిలేదు
నిరతపు నీసుద్దులు నీవె యెరుఁగుదువు ॥ ఇల్లా ॥
శ్రీ వెంకటేశ నన్నె చేకొని కూడుండుదువు
యేవేళనో కాఁగి లాపె కెరవిత్తువు
భావనలె యింతెకాని పచారించరాదు మరి
నీవిధములన్నియును నీవె యెరుఁగుదువు. ॥ ఇల్లా ॥ 236

లలిత

ఏడఁజూచినా నీకు నేమి బాఁతి
ఆడానీడాఁ దిరుగఁగా నగ్గువాయ వలపు ॥ పల్లవి ॥
చెంగావిమోవి నీది నెలవి నవ్వులు నావి
యెంగిలి పొత్తులపతి వేమనేమయ్య
కొంగు వట్టేవేల నీవు కొనవేలు నేఁ బట్టఁగా
జంగిలి సతులకెల్లా చవుకాయ వలపు ॥ ఏడ ॥
చెక్కుల రేకలు నీవి సిగ్గుల రాసులు నావి
యెక్కిరింత పతివైతి వేమనేమయ్య
కక్కసించేవు రతికి కడుఁదమకించే నేను
చక్కని యింతుల మీఁద జాజరాయ వలపు ॥ ఏడ ॥
గుట్టుతో నలపు నీది కూడిన కాఁగిలి నాది
యిట్టి శ్రీవెంకటపతి వేమనేమయ్య
పట్టేవు నాకుచములు పయ్యద నేఁగప్పఁగాను
జట్టిగొన్న మొక్కులకు సందెఁడాయ వలపు. ॥ ఏడ ॥ 237

కేదారగౌళ

నీకంటె వేగిరము నిందు నావేడుకలివి
కైకొనేఁగాని పయ్యద గప్పనియ్యవయ్యా ॥ పల్లవి ॥

చెప్పినట్టు సేసేఁగాని చెక్కు నొక్కవియ్యవయ్య
అ(అః)ప్పుడె నవ్వేఁగాని మోవాననీవయ్య
దప్పులు దేరిచేఁగాని తమ్మల మిడనీవయ్య
గుప్పేగాఁని వలపులు గోరొత్తనీవయ్య ॥ నీకం ॥

సమ్మతించి వుండేఁగాని చన్నుల నొత్తనీవయ్య
తెమ్మగా మొక్కేఁగాని తిట్టనీవయ్య
కుమ్మరించేఁగాని మేలు కొప్పువట్టనీవయ్య
చిమ్మేఁగాని సిగ్గులెల్లాఁ జెనకనీవయ్యా ॥ నీకం ॥

యెదురు మాటాడఁగాని యేకతము వినవయ్య
అదను చెప్పేఁగాని అంటనీవయ్య
పొదిగేఁగాని అలసి బుసకొట్టనీవయ్య
యిదివో శ్రీవెంకటేశ యెనసితివయ్యా. ॥ నీకం ॥ 238

## కాంభోది

ఇంతేసి సేసేదెల్లా నిందు కొరకా
పంతము నెరపఁబోయి భ్రమసేవు నీవును ॥ పల్లవి ॥

చనుఁగవ దాఁకించేవు సారెఁ బాదపువేలను
గునుకుచు నీపల్లకి గొలిచిరాఁగా
తనువెల్లఁ జెమరించి తప్పక నిన్నుఁ జూచితే
కనుఁగొనలతేటలఁ గరగేవు నీవును ॥ ఇంతే ॥

కుచ్చులపై నుమిసేవు కోరి నీతమ్మరసము
నెచ్చెలిచేకాళాఁజి నేఁబట్టఁగా
ముచ్చటతో సిగ్గువడి మోవ నిన్నుఁ దిట్టితే
అచ్చుమోవఁ బరవస మందేవు నీవును ॥ ఇంతే ॥

చెక్కు మోవినంటించేవు చేవదేరిన యాసతో
కక్కసించి నీపూడిగాలు సేయఁగా
అక్కుపై శ్రీవెంకటేశ అలమేల్మంగను నేను
గక్కనసే యలసేవు కలయుచు నీవును. ॥ ఇంతే ॥ 239

బౌళి

కప్పురమిచ్చితే నీకుఁ గారమాయనా
యిప్పుడు నీభాగ్యానకు నేమిసేసునే. ॥ పల్లవి ॥

చెలిమిచేసేవేళ చెక్కునొక్కి వేఁడుకొంటే
అలిగి విభునిఁ దిట్టే వదేమె నీవు
కొలఁదిమీరి తప్పి కొనగోరు దాఁకితేను
యెలమి నింతలో నితఁడేమి సేసునే ॥ కప్పు ॥

చేరి బుద్ధిచెప్పేవేళ చెవిలో మాటాడితేను
ఆరయఁ దప్పక చూచే వదేమె నీవు
మారులేక అవియె నీమర్మములు సోఁకితేను
యీరీతి నింకా నితఁడేమి సేసునే ॥ కప్పు ॥

మోవితేనె విందువేళ మొనపల్లు సోఁకితేను
ఆవల చూచి నవ్వేవు అదేమె నీవు
నీవె అలమేల్మంగవు నిన్నేలె శ్రీవెంకటేశుఁ
డీవేళను ఆయ నాతఁడేమి సేసునే. ॥ కప్పు ॥ 240

241-వ రేకు సామంతం

వింత లాపెవద్దనుండి వినీఁ గాని
యింతయు మాతో నానతియ్యవయ్య నీవు ॥ పల్లవి ॥

చెప్పినట్టే సేసి తెలిసిగ్గువడి వున్నదింతె
అప్పుడె మెచ్చెఁజుమ్మీ ఆపె నిన్ను
కప్పురగంధి మతిలోఁగలమాట నేమాడేము
చెప్పేమాటలు మాతోనె చెప్పవయ్య నీవు ॥ వింత ॥

మన్నించితి వన్నిటాను మనసు వచ్చేవున్నది
కన్నులనె మొక్కెఁజుమ్మీ కాంత నీకు
సన్నలు సేసినవెల్లా సరిసేము దెలిపేము
యిన్నియు మాకుత్తరము లియ్యవయ్య నీవు ॥ వింత ॥

కాఁగిటఁ గూడితి విదె కైకొనె నలమేల్మంగ
అఁగి వురమెక్కెఁజుమ్మీ ఆపె నిన్నంటి
పేఁగమ్ము శ్రీవెంకటేశ విన్నవించే మిఁక నీతో
వోఁగు వోఁగుఁ బొంద మమ్ముఁ బొందించుమీనీవు. ॥వింత ॥241

పాడి

దేవుఁడు దేవియు నదె తెరదియ్యరె
పూవులదండలు దీసి పువ్వులియ్యవే ॥ పల్లవి ॥
కన్నుల నిద్దురదేర గక్కన మేలుకొని
వున్నతి మొకాలు చూచే రొకరొకరు
పన్నీ రందియ్యరె పావడలు నందియ్యరె
గన్ననఁ గాళాంజి దగ్గరఁ బట్టరే ॥ దేవు ॥
నగవులు నగుకొంటా నంటున లేచి కూచిండి
వొగిఁ గురులు దిద్దే రొకరొకరు
తగ నద్దాలు చూపరె తతితో డాగాలియ్యరె
వొగరుదేరఁ గస్తూరి వుండ లియ్యరే ॥ దేవు ॥
బిగ్గెఁ గాఁగిలించుకొంటా ప్రియములె ఆడుకొంటా
వొగ్గిరి రతులకును వొకరొకరు
అగ్గమై శ్రీవెంకటేశుఁ డలమేలుమంగాఁ గూడి
వెగ్గళించే రలపార విసరరే యిపుడు. ॥ దేవు ॥ 242

రామక్రియ

గడుసుఁదన మేఁటికి కలికి మోనమటే
తడవకున్న దిట్టతన మిదియనఁడా ॥ పల్లవి ॥
పంతమాడరాదుగాక పతితోడ సతికిని
అంతరంగమైనఁ గొంత ఆనతీరాదా
మంతుకెక్కి వద్దనుండి మారుత్తరాలియ్య విదే
కాంతుఁడు నీకిదియెల్లా గర్వముగాఁ జూడఁడా ॥ గడు ॥

తిట్టరాదుగా కతనిఁ దేరిచూచి నీకింతేసి
తెట్టెలుగా మొక్కఁగాను దీవించరాదా
చెట్టవట్టి పెనఁగఁగాఁ జెప్పఁగదే వినయాలు
గుట్టుతోడ నుండితేను కుచ్చిత మిదనఁడా ॥ గదు ॥
బాధించరాదుగాక బడి శ్రీవెంకటేశ్వరుఁ
బాదుగాను మెచ్చి మెచ్చి పాడరాదా
యీదెస నలమేల్మంగ వెనసితి వితని
పోదితో నిటుగాకున్న పొరపొచ్చ మెంచఁడా. ॥ గదు ॥ 243

దేసాళం

అన్నిటికిఁ గలవట అందుకులేవా నీవు
నిన్ను నీవె యెంచుకొంటే నేరవా యీపనులు ॥ పల్లవి ॥
నవ్వులకు నొకమాట నంటున నీతో నాడితే
యివ్వల నందుకుఁగాను యెగ్గుపట్టేవు
రవ్వైనవాఁడవుగావా రాజవుగావా మున్నే
అవ్వల నెంచిచూచితే నందుకునుఁ దగవా ॥ అన్ని ॥
చెలిమితో నొకమాఁటు చెక్కుచేత నూఁదితేను
కలఁగి నీలోనీవే కాఁతాళించేవు
వలపు నీసొమ్ముగాదా వాడికవాఁడవుగావా
అలవాటు నీకులేదా అందుకునుఁ దగవా ॥ అన్ని ॥
చనవుల నొకమాఁటు చన్నుల నేనొత్తితేను
కొనచూపులనే చూచి కూడితి విట్టే
విను శ్రీ వెంకటాద్రి గోవిందుఁడవు నీవుగావా
అనిపించుకో మాచే నందుకునుఁ దగవా. ॥ అన్ని ॥ 244

శుద్ధదేసి

కాఁతాళించి వున్నది నీకడ సుద్దులెల్లా విని
చేఁతలేమీఁ జూపక చేరి వూరకుండుమీ ॥ పల్లవి ॥

వనిత నీచిత్తము రావలసి యిందాఁకాను
  వొనర నన్నిమాఁటలు నోరిచేఁగాని
చెనకి నీవె యిఁక చేతులెత్తి మొక్కినాను
  కొనచూపుటలుగులఁ గుచ్చి యెత్తుఁ జుమ్మీ ॥ కాఁతా ॥

అతివ నిన్ను మెప్పించె అందుకొర కిందాఁకాను
  చతురత మోనములు జరపేఁగాని
యితవుగా నీవె యిఁక నిచ్చకము లాడినాను
  రతిరాజు గుఱ్ఱాల నోరనే తోలుఁజుమ్మీ ॥ కాఁతా ॥

చెలి నీవు గూడిన యీసిగ్గున నిందాఁకాను
  మొలకనవ్వులు లోలో మొరఁగేఁగాని
నెలవై శ్రీవెంకటేశ నీవె యెంతవేఁడుకొన్నా
  తలిరు మోవిపైని ముద్రలు వెట్టుజుఁమ్మీ. ॥ కాఁతా ॥ 245

సాళంగం

మేమొక జాడవారము మీరలేము మీమాటలు
  ఆమాటలు నెరపితే నందరికి సమ్మతా ॥ పల్లవి ॥

పోఁడిమి నాశాంతాలు పొగడేవు సారె సారె
  నాఁడె నీవిచ్చిన బుద్ధి నాకుఁ గద్దుగా
కోఁడి నన్ను లోనుసేసుకొని నీయిచ్చఁ దిరిగి
  ఆఁడుజాతి కిదేచాలు అంటె వారోరుతురా ॥ మేమొ ॥

పిలిచి నన్నిందరిలో పెద్దరికము సేసేవు
  తొలుతె చేపట్టితిగా తూరి రక్షించ
యిల నన్నొడఁ బరచి యిందరినిఁ బెండ్లాడి
  పొలమెల్లా నిట్టె చుట్టుకొంటె వారోరుతురా ॥ మేమొ ॥

కూడి నన్ను నారతులె గురుతులు సేసాదేవు
  జోడు గద్దుగా నిన్నుఁ జూపి చెప్పను
యీడనె శ్రీవెంకటేశ యేలితివి నన్ని(న్ను?)నూటి
  వాడకెల్లా నేర్పెనంటె వారిందు కోరుతురా. ॥ మేమొ ॥ 246

242-వ రేకు సాళంగనాట

ఆడ నీడ నుండఁగా విన్ననేఁగాక
కూడి యిట్టె వుండితేను కోపగించేనా ॥ పల్లవి ॥

నా మొగము చూడుమా నగితేనె కానవచ్చీ
నీ మనసులోననున్న నిజముఁ గల్లా
యేమతకములు నేల యింతేసి ఆనలేల
నామంచముమీఁద నుంటే నమ్మ నే ననేనా ॥ ఆడ ॥

ముమ్మారునాడుమామాట మొదలనే తెలిసెను
కమ్మిన నీచేఁతల కపటాలెల్లా
సమ్మతించు మననేల చలము సాధించనేల
యిమ్ముల మాయిచ్చనుంటే యీసడించేనా ॥ ఆడ ॥

కాఁగిలించుకుండుమాకాఁక లోనెముంచుకొని
ఆఁగి పెదవి దడిపె ఆసలెల్లాను
పీఁగనేల యిఁకను శ్రీవెంకటేశ కూడితివి
పాఁగి యిట్టె నెలకొంటె బాసలాడిగేనా. ॥ ఆడ ॥ 247

వరాళి

ఆసపడ్డవారికి నలమట నేయకిఁక
రాసికెక్క మన్నించి రక్షించవయ్యా ॥ పల్లవి ॥

ఏ మొగము చూచి చెలి నిట్టూర్పు నిగుడించె
యేమో అడుగవయ్య యేకతానను
సామువార నెలవినె నవ్వులు లోలోనదాఁచీ
దీమసాన తలఁపెల్లాఁ దెలుసుకోవయ్య ॥ ఆస ॥

చేతికి విడెమిచ్చి చెమరించీ మేనెల్లా
యేతున నేమడిగెనో యియ్యవయ్య
ఆతుమలోఁ గోరి కోరి అట్టె నివ్వెరగందీ
కాతరాన నట్లానె కానిమ్మనవయ్య ॥ ఆస ॥

చగ్గరఁ గూచుండి యడె తలవంచీ సిగ్గువడి
వెగ్గళించ కేఁకఁ దెరవేయవయ్య
కగ్గక శ్రీవెంకటేశ కాఁగిట నిన్నింతి గూడె
వొగ్గినరతులకు నీ వొడిగట్టవయ్యా. ॥ ఆస ॥ 248

ఆహిరి

విచ్చి చెప్పె నిదె నీకు వివరముగా నేఁడు
మెచ్చెలి నిన్నిటికిని నేనేగురి సుమ్మీ ॥ పల్లవి ॥
అంగవించి నీతో మాటలాడక యిట్టెవున్నది
అంగన చిత్తము దెలియఁగఁ గలవా
యెంగిలిమోవితోడ నేమిమాటలాడినాను
పంగించె యెంతైనా నంటుపాయదంటాఁ జుమ్మీ ॥ విచ్చి ॥
తరుణి యెదుటనె తలవంచుక వున్నది
వెరవున నీపెను నవ్వించఁ గలవా
సరసము లాడితేను జంగిలి కనుపులోనఁ
దొరలితేనది గనుదోసమనీ సుమ్మీ ॥ విచ్చి ॥
కామిని శ్రీవెంకటేశ కాఁగిటఁ గలసె నేఁడు
చేముంచి ఆకారణము చెప్పఁ గలవా
వాములై యెవ్వతెకైనా వయసు మీఁదువోతేను
దీమసాన నిన్నే నిందింతురంటాఁ జుమ్మీ. ॥ విచ్చి ॥ 249

శుద్ధవసంతం

అందుకెపో నిన్ననేది అన్నిటా నేను
యెందుకైనా వెరవవు యెప్పుడూ నీవూ ॥ పల్లవి ॥
నివ్వటిల్ల నాకైతె నిన్నుఁ జూచినప్పుడెల్లా
నవ్వులె గనమాయ నానాటికి
జవ్వనపువాఁడవు సవరనివాఁడవు
రవ్వలకు వెరవవు రచ్చలనెల్లాను ॥ అందు ॥

తాటించి నిన్ను నేను దగ్గరిన యప్పుడెల్లా
మాటలె గనమాయ మరి నోరికి
నీటుతోడివాఁడవు నేర్పరివాఁడవు
యేటికైనా వెరనవు యీడా నాడను ॥ అందు ॥
అంకెల నిన్నుఁ గాఁగిట నలమిన యప్పుడెల్లా
జంకెనలె మిగిలెను సారె సారెకు
పొంకపు శ్రీవెంకటేశ పురుషోత్తముఁడవు
లంకెలకు వెరవవు లలనలయెడను. ॥ అందు ॥ 250

నాదరామక్రియ

ఇంకా నేమిగావలె నిట్టె ఆనతీవయ్య
జంకించఁగాని నీసలిగె చూపేను ॥ పల్లవి ॥
మతకము నేరఁగాని మంతనాన నీతోను
చతురత మిగులఁ గొసర నేరుతు
బతిమాలనోపఁగాని పంతపు నీరతివేళ
నితవై నీచెప్పినట్టు యేమైనాఁ జేసేను ॥ ఇంకా ॥
వాదించరాఁగాని వన్నెలుమెరసి నీతో
ఆదిగొని సరసము లాడవచ్చేను
సాదించవద్దుగాని చల్లని నీకాఁగిటిలో
సాదువలె నీకతలు సమ్మతించేను ॥ ఇంకా ॥
కోపగించఁగాని నిన్నుఁ గూరిమి శ్రీవెంకటేశ
కాఁపురము సేసి నీపక్కనె వుండేను
యేపున బింకము లేల యిట్టె నన్నుఁ గూడితివి
తీపుల మోవిమాటలఁ దేనె వూసేను. ॥ ఇంకా ॥ 251

ముఖారి

పదరకువె యింకాఁ బనిగలదు
కదియుట నిన్ను నాపై కాఁతాళముగాదా ॥ పల్లవి ॥

కన్నుల నవ్వితే నేమె కాఁకలఁ జల్లితే నేమె
వన్నెల మాయింటికి రావలెఁగా తానూ
యెన్నితేపు వానియెమ్మె లెవ్వరుండిరో వద్దను
నిన్ను నాతఁడేమనినా నన్ను నంటగాదా ॥ పద ॥

సేసలు వెట్టితే నేమె చేతులు ముట్టితే నేమె
వాసుల నామోము చూడవలెఁగా తానూ
వేసాలు నెరపనీవె వీడెపు మదమో యేమో
బాసికము నీకిచ్చిన పని నాకేకాదా ॥ పద ॥

ఆడ నిన్నంటితే నేమె అట్టె తావచ్చితే నేమె
వాడుమోము నాకుఁ జూపవలెఁగా తానూ
యీడనె శ్రీవెంకటేశుఁ డెనసెఁ గదవె నన్ను
వేడుకలక్కడివి నాతోడి తమేకాదా. ॥ పద ॥ 252

243-వ రేకు శ్రీరాగం

తొల్లిటి సుద్దులకుఁగా దూర నేఁటికి
పల్లదా లన్నియునాడి పంతమిచ్చెఁ జాలును ॥ పల్లవి ॥

చెక్కునబెట్టిన చేయి సేసపెట్టినట్టి చేయి
వొక్కటెకాదా మన నొందు రెండాయ
నిక్కి తానేమి సేసునె నేఁడు నాభాగ్యముగాక
మొక్కితి ననవె తానె మొకమోడె నాకును ॥ తొల్లి ॥

అప్పుడు నవ్విన మోము అలిగిన మారుమోము
యెప్పటిదెకాదా యించుమించాయ
తప్పులు తనందునేవె దైవము చేఁతలుగాక
కప్పురము గానుకీవె కరుణించె నన్నును ॥ తొల్లి ॥

కొంచి పెనఁగిన మేను గొబ్బునఁ గూడిన మేను
యెంచఁగ నిదియెకాదా యీడుజోడాయ
వంచనేలె శ్రీవెంకటేశ్వరుఁడు తా ననుఁ గూడె
మంచివె పనులనవె మన్నించె నన్నును. ॥ తొల్లి ॥ 253

## పాడి

తాఁకనేల వంగనేల తలఁచుకో యిఁకనైనా
సోఁకోరిచితేఁ బనులు చొప్పడఁగుఁగా ॥ పల్లవి ॥

పల్లదము లాడఁగానె పంతము లియ్యవలెనె
అల్లదివో విఘడ నేఁ డాఁడు వారికి
మొల్లమి నీపాటిబుద్ధి మునుపనె కలిగితె
వొల్లనె దొరతనాన నుండవచ్చుఁగా ॥ తాఁక ॥

చేతులు పైఁజాఁచఁగాను సిగ్గులు వడవలెనె
యేతువ లెత్తాడించుక యిందరిలోన
నీతి విచారించుకొని నెమ్మది గుట్టుననుంటె
రీతితోఁ బెద్దరికము రేఁచుకొనవచ్చుఁగా ॥ తాఁక ॥

కాఁగిలించుకొనఁగానె కైవసము గావలెనె
మాఁగిన మోవితేనెల మమ్ముటోఁటికి
చేఁగదేరఁ గూడితివి శ్రీవెంకటేశ నేఁడు
నాఁగువ్వార మీఁద మీఁద నవ్వవచ్చుఁగా. ॥ తాఁక ॥ 254

## సామంతం

రాఁగదె పాయము రచ్చలఁ బెట్టక
కాఁగక మీఁగడ గట్టీ నటవే ॥ పల్లవి ॥

వలచిన రమణికి వడిఁ బతితోడుత
మెలమిని పంతము లేమిటికే
కలయికలకె మరి కాచుకుండఁగా
చెలరేఁగీ యతని చిత్తముగాకా ॥ రాఁగ ॥

వొగ్గి వనుపుతో నుండిన కాంతకు
యెగ్గులు దప్పులు నేమిటికే
సిగ్గుతోఁ బ్రియము చెప్పేఁగఁ జెప్పఁగ
విగ్గునఁ దా మన్నించీగాకా ॥ రాఁగ ॥

తదిసెను శ్రీ వెంకటపతితో నీకు
యెదురు మాటలిఁక నేమిటికే
పదరక వురమున బలుసుకుండఁగా
ముదములు పైపై ముంచీఁగాకా. ॥ రాఁగ ॥ 255

శంకరాభరణం

పదఁతలు సేసినట్టి భాగ్యముకొద్ది ॥ పల్లవి ॥
వుడివోనియట్టి మొన్నే వుద్యోగాలవాఁడవు

కొత్త కొత్త సింగారాల కొనబుకాఁడవు నీవు
బత్తి వాకరిమీఁదనె పాటించేవా
యిత్తల గొల్లెతలు నాఁడెట్టు వేగించిరో నీతో ॥ పద ॥
మత్తిలి నీవైతే వేయి మనసులవాఁడవు

పొద్దు వొద్దు వేడుకల బూమెలవాఁడవు నీవు
సుద్దు లింతెకాక వొక్కచోటనుండేవా
వుద్దండాలు రాచకూఁతు లోరిచి యెట్టుండిరో ॥ పద ॥
గద్దరివై వూరూరి కాఁపురాలవాఁడవు

నిచ్చ నిచ్చఁ బోదిసేసె నేరుపువాఁడవు నీవు
యిచ్చకుఁడవై వొక్క రింటనుండేవా
మచ్చిక శ్రీ వెంకటేశ మన్నించి నన్నూఁ గూడితి
ముచ్చటతో నందరికి మోహించేవాఁడవు. ॥ పద ॥ 256

మధ్యమావతి

తమకించి రమణుఁడు తరిగాచుకున్నవాఁడు ॥ పల్లవి ॥
సమరతి వుపరతి సాము సేసేదెపుడే

చెనకిన చెనకులు సిగ్గులకె కొలఁదాయ
మనసిచ్చి మీలోని మాటలెపుడే
కొనచూపు లన్నియును కోరికకె మొదలాయ ॥ తమ ॥
చవిచ్చి మోవితేనె చవిగొనేదెపుడే

నగినట్టి నగవులు ననుపులకెపట్టె
పొగరువలపు సూడఁబోనేదెపుడే
జిగిమించు వేడుకలు సింగారించనేపట్టె
అగపడ్డ కాఁగిటికి అయమీఁకనెపుడే ॥ తమ ॥
కూడిన మీకూటముల గురుతు మేనులనిండె
సూడుఁబాడుఁ బంతాల నించుటయెపుడే
యీడ శ్రీ వెంకటేశు మీ యిచ్చకములె నిండీ
వీడెపు మెచ్చులు మెచ్చేవేళయెపుడే. ॥ తమ ॥ 257

ఆహిరి

ఆనతీవయ్యా యింకా ననుమానా లేఁటికి
యేనెపాలు లేకున్న నిటువలెఁ జేసునా ॥ పల్లవి ॥
వసివాఁడు జూపులు వంచి నిన్నుఁ గొసరుచు
ననుపుసుద్ధియ్యాఁ జెలి అది యేఁటికి
మొసఁగి యిందాఁకా మీరు యేకతానను వుంటిరి
కనుగొను రతులలోఁ గడమ యేమాయనో ॥ ఆన ॥
తలవంచుకొని నీతో తమకపు మాటలాడి
సొలయుచు నింతి మొక్కి పొలగిలీని
చలివాయ నిందాఁకా సరసము లాడితిరి
చలముతో మతికేమి సమ్మతిగాదాయనో ॥ ఆన ॥
సన్నలనె జంకించి జవ్వనపు మదమున
చన్నులెనిన అటుమాపి సాదించీని
యిన్నిటా శ్రీవెంకటేశ యెనసితి రిద్దరును
పన్నిన మీపంతముల బలిమి యెంతాయనో. ॥ ఆన ॥ 258

241-వ రేకు

దేసాక్షి

ఇద్దరికిఁ దగు తగు నీఁక నెన్నఁడూ
కొద్దిలేని పొంతనాలు గూడె మీకు నిపుడు ॥ పల్లవి ॥

పచ్చని మోవిచిగురు పందిలివెట్టె మాటల
దిచ్చరి సిగ్గుల నించి తెరగట్టెను
పెచ్చువలపులఁ దానె పెండ్లికూతురై వున్నది
రచ్చసేసే వెందాఁకా రావయ్య లోనికి ॥ ఇష్ట ॥

పెలుచుఁ దమకమున పెండ్లిపీఁట వెట్టుకొని
సెలవి నవ్వుల వించె సేసపాలు
కలికి కన్నుల నెగడె కుడు (కాటు?) కపెట్టెను
చలువగా నీకరుణ చల్లవయ్య సతికి ॥ ఇష్ట ॥

పానుపు మీఁదికిఁ దీసె పాణిగ్రహణమున
నానారతులఁ జేసె నాగవెల్లి
మోనాన శ్రీవెంకటేశ మోవిబువ్వాలు దొడికె
ఆనిన వేడుకలనె అందవయ్య వియ్యము. ॥ ఇష్ట ॥ 259

సాళంగనాట

పొద్దువోని వానికిట్టె బుద్ధి చెప్పవే
వుద్దండాలు చూపి మోపి వూరడించెనే ॥ పల్లవి ॥

చదురులాడి యాతఁడు సాటెకు నేరుతునంటా
వదరుఁదనములనె వాదించెనే
పదరి యందుకు నేను పైకొని కొంగుపట్టితే
సదరము సేసుకొని సాదించెనే ॥ పొద్దు ॥

చలివాపి యింతలోనె సంగడి నిలువఁబెట్టి
పొలతులఁ దెచ్చి నాతోఁ బోలించెనే
తెలిసి అప్పటి నేను దీకొని నిలిచితేను
సొలపుల సొక్కించి సోలించీనే ॥ పొద్దు ॥

ఆరయ శ్రీవెంకటేశుఁ డాయములంటి నన్ను
కోరి తన కాఁగిటిలోఁ గూడించీనే
తేరిచూచి యీవేళ తేనెమోవి యానితేను
ఆరితేరి మారుమాట లాడించీనే. ॥ పొద్దు ॥ 260

## సామంతం

అడుగరే విభు నివె యైతేఁ గనక
  విడువక మాయింటికి విచ్చేయు మనవే ॥ పల్లవి ॥

పెలుచుమాటలలోని ప్రియములు
  మేలమి నెవ్వరికైనా యితవవునా
  కలదింతే మావాళ్ళ కపురులు
  పలుమారు తనకేవి బాఁతియయ్యీనా ॥ అడు ॥

బిగువురాజసముల పిలుపులు
  జగముల దొరలకు చవివుట్టీనా
  తగు ధన మిదియే దాఁపురమూ
  అగపడె యిదినేఁడు అనువయ్యీనా ॥ అడు ॥

బింకపురతులలోని పెనఁగులు
  మంకుచందాలవారికి మర్మమంటీనా
  పొంకాన నన్నుఁ గూడె శ్రీవెంకటేశుఁడు
  అంకేలాయ తనకిది లావయ్యీనా. ॥ అడు ॥ 261

## ధన్నాసి

ఎప్పుడు నీహారమె నేమిదె వద్దనున్నారము
  అప్పగించే నందరిని అన్నిటా మన్నించుమీ ॥ పల్లవి ॥

వరుసకు వంతుకును వచ్చినవారె యిందరు
  సరుసఁ బెట్టుకో నీవు చల్లఁగా నేఁడు
  తరవాతి పనులకు తగు గొల్లెతలు వారె
  మరుగకు మింకా నీ మనసునను ॥ ఎప్పు ॥

ఆసల బాసలవారు అదె పెండ్లికూఁతురులు
  నేసుకో యింకా నీవు చేయి మీఁదుగా
  రాసికి మీఁదమిక్కిలి రాకాసి సతులున్నారు
  మోసమోక యేలుకో నీ మోహమునను ॥ ఎప్పు ॥

వాడికె వేడుకవారె వలచివున్నా రిందరు
కూడవయ్య కాఁగిటను గురుతులుగా
యీడనె శ్రీవెంకటేశ యెనసితి నిదె నేను
యీడువెట్టి మెరయించు మిన్నిటా నీవు. ॥ ఎప్పు ॥ 262

తెలుఁగుఁ గాంభోది

ఇంకా నింకా రమణుఁడు యేమనీనె
వంక లొత్తఁబోతేను వాసివుట్టీ నాకు ॥ పల్లవి ॥

చనవు తానిచ్చినది చలముతో మాఁటాడితి
పెనఁగఁ బోయితే మరి పిరివీకులె
తనమాఁట నామాఁట తరుణు లెరుఁగుదురు
ననిచి తడవఁబోతే నవ్వువచ్చీ నాకు ॥ ఇంకా ॥

సమ్మతించినదె తాను సరసము నేనాడితి
కమ్మరఁ గమ్మర నయితే కసిగాళ్లై
నెమ్మనము లిద్దరివి నిండుక అట్టె వున్నవి
పమ్మి కొసరఁగఁబోతే పచ్చిదోఁచీ నాకు ॥ ఇంకా ॥

నేరిపె నన్నియుఁ దా నెయ్యమున నేఁగూడితి
తారుకాణించఁగఁ బోతే తగులాయమె
యీరీతి శ్రీవెంకటేశుఁ డిన్నిటాను నన్ను నేలె
చేరి చెనకఁగఁబోతే సిగ్గువచ్చీ నాకు. ॥ ఇంకా ॥ 263

కేదారగౌళ

ఎనసిన యాకెతో నీకింత యేఁటికి
వెనుకొని నావెంటనె విచ్చేయవయ్యా ॥ పల్లవి ॥

పలికినట్లనెపో పంతము
చలిమి బలిమిగల సతులకు
తలఁచినయట్లనె తగులము
వలపులు నెలకొన్నవారికెల్లాను ॥ ఎన ॥

చేసినవెల్లాఁ జెల్లు చేఁతలు
బాసలు నమ్మినయట్టి పడఁతులకు
ఆసపడిన కోరిక లబ్బినపుడె
నేసవట్టుకుండినట్టి చెలులకును ॥ ఎన ॥
చూచినట్లనెవచ్చు సూటులు
యేచి కూడిన మీపంటిద్దరికిని
పేచేత శ్రీవెంకటేశ చెలి యలమేల్మంగ
లాచి నట్లనె మించె లావణ్యాలు. ॥ ఎన ॥ 264

245-వ రేకు శ్రీరాగం

చెప్పినట్టు నేయకున్న చిన్నఁబోరాదు
కప్పురగందులకెల్లాఁ గల దిదె చాలు ॥ పల్లవి ॥
చనవు లేనిచోటి జగడాలు
పెనఁగఁబోతే వట్టి పిరివీకులు
కనుకొని మాటాడరె కాంతలు
వనితల కిందరికి వాసితోడి బతుకు ॥ చెప్పి ॥
అందియు నందనిచోటి యాసలు
సందడిఁ బెనఁగఁబోతే సటవటలు
పొందులు దెలుసుకోరె పొలఁతులు
చెందిన యింతుల కెల్ల సిగ్గు మూలధనము ॥ చెప్పి ॥
అలసిన రతిలోని యలుకలు
చలపట్టఁబోతేను సదమదము
కలసె నన్నిదె శ్రీవెంకటవిభుఁడు
లలనలకెల్లా నీలాగులెపో లంకెలు. ॥ చెప్పి ॥ 265

కాంభోది

ఏమయ్యా నే మంతేసి యెఱఁగనివారమా
కామించితే నీమాట కాదనఁగఁ దరమా ॥ పల్లవి ॥

సలిగెంత గలిగినా సరస మాడుటెకాక
మెలఁగి నీకంటె మితిమీరవచ్చునా
వలపు మిక్కిలియైతె వసమై చొక్కుటగాక
కలఁచి కలఁచి నిన్నుఁ గక్కసించఁదగునా ॥ ఏమ ॥

నగవెంత దఱచైన నసుపై యుండుటగాక
మిగులా మందెమేళాల మించనగునా
మొగమెంత చూచినా మొక్కుటె మొక్కుటగాక
యెగసక్యాలకు నిన్ను యేఁపఁదీరునా ॥ ఏమ ॥

నీవెంత మన్నించినా నిన్నిట్టె కూడుటగాక
చేవదేర నిన్నుఁ బచ్చిసేయఁగూడునా
యీవేళ శ్రీవెంకటేశ యేలితి విటు నన్ను
ఆపటించి నిన్ను రతి నలయించఁజెల్లునా. ॥ ఏమ ॥ 266

## సామంతం

అప్పటి కాఁతాళాన నందుముగాక
తిప్పఁబోతే నీగుణాలు తీరౌనా మాకు ॥ పల్లవి ॥

నేరుపుననాడె కల్ల నిజమువలెనెవుండు
యేరుపరచేమంటె యెటువచ్చును
నీరచనల నీవును నిలువుసూరువందు
తారుకాణించే మంటె తరమా మాకు ॥ అప్ప ॥

దరిచేరి దండాలు తనవద్దనెవుండు
సరవికి దిద్దేమంటె చాయకురావు
వెరసి మెయిగురుతులు వేయినేసు నొక్కొక్కటి
వారసి వెలవెట్టఁగ నోపికేది మాకు ॥ అప్ప ॥

ప్రేమపు మోవితేనెలు పెదవిమీఁదనెవుండు
చేముట్టి వడ్డించఁబోతె చిరునవ్వులు
గామిడి శ్రీవెంకటేశ కలసితి విటు నన్ను
దోమటి దొడికేమంటె దొడ్డా మాకు. ॥ అప్ప ॥ 267

మాళవిగౌళ

విన్నపము లింత విన్నవించవలెనా
సన్నకు మేలే నీవు జరపఁగవలదా ॥ పల్లవి ॥

మాటలకు గురియాయ మనసులో మర్మములు
తేటల తెల్లములాయ తెలిఁగన్నులు
యేఁటికి జాగులు సేసే విచ్చట నచ్చటనుండి
ఆఁటదాని అసురుసురంత సేసవలెనా ॥ విన్న ॥

చెక్కుమీఁది చేయాయ చిప్పిలుఁ దమకమెల్ల
మొక్కులాయ విరహము ముంచిన యాస
తక్కులఁ బెట్టఁగనేల తరితీపు నేరుచుక
చక్కని కోమలాంగిజాలి సేసవలెనా ॥ విన్న ॥

నవ్వులకు మొదలాయ ననుపులోపలిసిగ్గు
రవ్వలకుఁ జోటాయ రతి చిహ్నాలు
యివ్వల శ్రీ వెంకటేశ యింతి నిట్టె కూడితివి
జవ్వని నలయించి(చనీకు?)న చలమింతవలెనా. ॥విన్న॥ 268

వరాళి

వలపు నీకువంటిది వాదరాదు
తలఁపు మాకిద్దరికె తారుకాణై వుండును ॥ పల్లవి ॥

మలసి ఆతఁడాడిన మాటలు నాతోఁ జెప్పి
చలము రేఁచకురె సతులాల
తెలిసితి నేఁ దొల్లె తేనె(లె?) పొన్నాకుమీఁ దిదె
మెలఁగి నేఁడు గొత్తలు మీకింతె కాని ॥ వల ॥

యిదివో విభుని నన్ను నెదురుకట్లఁ జూపి
మదము వెంచకురె మగువలాల
పదరి పిండిదేరెనుఁ బంటిలోని రసములు
అదనెరఁగక మీరు అలసేరుగాని ॥ వల ॥

గక్కన శ్రీవెంకటేశు కాఁగిటిలో నన్నుఁగూర్చి
పక్కన నవ్వకురె పడఁతులాల
చిక్కెను నాకుఁ దొల్లె చెరకుపండినపండు
పెక్కుమారులు మీరు పెనఁగేరుగాని. ॥ వల ॥ 269

దేసాళం

బుద్ధిమంతుఁడ వౌదువు పూఁచి బతుకఁ గలవు
వొద్దికతో నాకిపు డొక్క మనసాయను ॥ పల్లవి ॥

యేతులు నెరపవచ్చు నెమ్మెలాడుకొనవచ్చు
నాతోడి నవ్వులె నయమా నీకు
ఆతలివారైతె నిన్ను నన్నిటాఁ గాకు సేతురు
చేతికి లోనయినవారిఁ జెనకితే మేలుగా ॥ బుద్ధి ॥

బాసలు సేయంగవచ్చు పలుమారు బొంకవచ్చు
ఆసలు మాతోడిపొందు అనువా నీకు
వోసపోని వారయితె ముయికి మయి సేతురు
వాసి మానాపతులనె వంచుకొంటేఁ జెల్లునా ॥ బుద్ధి ॥

గుట్టుసేసుకొనవచ్చు కూరిమి గొసరవచ్చు
యిట్టి మాకూటములె యితవా నీకు
అట్టుసేతు రిందరు నాఁడి శ్రీవెంకటేశ
మట్టుతోడి వారినె మన్నించితేఁ దగుఁగా. ॥ బుద్ధి ॥ 270

కు శంకరాభరణం

ంచు కొమ్మనవే వేడుక నింకాఁ దానె
చి మాతో నేల పలుక వచ్చినే ॥ పల్లవి ॥

ాలు వేగిరపడకవుంటె
బయలు తెలిసితేను

పంతనాలె పొంతనాలు పనులెల్లా నియ్యకొంటె
చింతలే మనోరథాలు సేసుకొంటేను
వింతలే ననుపు లవును వేసినట్టె వేసితేను
యెంతసేసి నన్నుఁదాను యేమిబోధించీవే ॥ విచా ॥

వెగటులే పగటులు వెరపులులేకున్న
తెగువలే నగవులు దిద్దుకొంటేను
తగు శ్రీ వెంకటేశుఁడు తమకించి నన్నుఁగూడె
యెగసక్కెలిఁకలేవు యేమి బోధించీనే. ॥ విచా ॥ 271

వరాళి

గుట్టుతోడిదాన నేను కొపరనేల
దిట్టతనమె నాది తెలుసుకొనవయ్యా ॥ పల్లవి ॥

పెక్కుమాట లాడఁగాను ప్రియుఁడ నీతో నేను
వొక్కటి హితవౌను వేరొక్కటిగాదు
చక్కటులు నీవాఁడితే సారెకు వినేఁగాని
అక్కరతో మారుమాట లడుగకువయ్యా ॥ గుట్టు ॥

సారె నీతో నవ్వఁగాను చప్పనవునో వుప్పనవునో
తేరకొనని మనసు తిద్దుకోరాదు
కేరి నీవు నవ్వితేను కిమ్ములఁ జూచేఁగాని
ఆరయ నన్నుఁ గలపే వంతయేఁటికయ్యా ॥ గుట్టు ॥

నిన్ను బానగొనఁగాను నిలుపుదువోమరి
సన్నలఁ దోతువో అంతసాధించనేల
మెన్నఁగ నన్నుఁ గూడితి విదిగో శ్రీ వెంకటేశ
వెన్నవంటి నయముతో వేఁడుకోనేలయ్యా. ॥గుట్టు॥ 272

ముఖారి

ఎవ్వరి కెవ్వరి చుట్టా లేమి బూమెలు నేనేవు
తవ్వుల నాఁడు బుద్ధులు రందూ రెండే ॥ పల్లవి ॥

కన్నెల అలుక దీర్చి కాఁగిలించఁ బెట్టఁగాను
చన్నులఁ జన్నులఁ దాఁకి చప్పుడాయను
యెన్నికఁ గపటములు యెదలోనివి మాన్పేవా
సన్నల సవతులైతే జాతివైరాలు ॥ ఎవ్వ ॥

మానినుల నిద్దరిని మాటలాడించఁగాను
తేనెలఁ దేనెలు సోఁకి తియ్య నాయను
నానిన వెంగేల వాఁడినాఁటినవి మానిపేవా
పూనిన వరుసవంతు పొరపొచ్చాలు ॥ ఎవ్వ ॥

కూడిన నీసతులనుఁ గూచుండఁ బెట్టుకోఁగా
తోడులు నీడలు నొక్క దోమటాయను
వాడిక పిన్నపెద్దల వావి నీవు వద్దనేవా
యీడుతో శ్రీ వెంకటేశ కుందులు. ॥ ఎవ్వ ॥ 273

శ్రీరాగం

ఎరుఁగుదుము నీ నాయా లేల చెప్పేవు
వొరిమె గలవాఁడవు వూరకుఁడ రాదా ॥ పల్లవి ॥

మొగమోట గలవారు మోహించిన సతులకు
తగవు చెప్పేరా తప్పకుండాను
మగఁడవైతేనేమి మచ్చికగలచోటికి
తెగెవా పరులకైతే దీకొందువుగాక ॥ ఎరు ॥

చుట్టపుఁ బొందైనవారు చూచి చూచి సవతుల
యెట్టయినా వున్నట్టే యేలాడేరు
దిట్టవైతేనేమి నీతీరుకు వచ్చేవారిఁ జే
పట్టవా వింతవారైతే భ్రమయింతువుగాక ॥ ఎరు ॥

కడు వేడుకకాండ్లు గలిగినట్టె ధర్మము
నడపేరా శ్రీవెంకటనాయక నేఁడు
అడరి నన్నుఁ గూడితి వాపెనుఁ గొంతమాత్రము
విడిచేవా యిది నీ వేసా లింతేకాక. ॥ ఎరు ॥ 274

సాళంగనాట

ఇంకాఁ జదువవయ్యా యిటువంటివి
అంకెలాయ నీవిద్య లావరివి నైతివి ॥ పల్లవి ॥

పెదవిపై సుద్దులు ప్రియముల బద్దులు
యెదుగాఁ జదివితివి యిపుడు నీవు
వదరు సతులు నీతో(నీతో)వాదించే వారెవ్వరు
తుదకెక్కె నీవిద్య దొడ్డవాఁడ వైతివి ॥ ఇంకా ॥

మంతనపు మంత్రాలు మంకుగోరి యంత్రాలు
యింతగా నేరుచుకొంటి విపుడు నీవు
జంతల సతులు నిన్ను సాధించే వారెవ్వరు
దొంతినున్నది నీవిద్య దొడ్డవాఁడ వైతివి ॥ ఇంకా ॥

అట్టయిన సత్యా లాఅడి జోలినిత్యాలు
యిట్టివె నేరుచుకొంటి విపుడు నీవు
గట్టిగా శ్రీవెంకటేశ కాఁగిలించితివి నన్ను
తొట్టెను నీవిద్యలెల్ల దొడ్డవాడవైతివి. ॥ ఇంకా ॥ 275

దేసాళం

మావంటివారి దీవెన మరి యేకాలము గద్దు
భావించి విచ్చనవిడి బతుకఁగదయ్యా ॥ పల్లవి ॥

వెలలేని వలపులు వేమారు గొనఁగాను
లలియెత్తి తమకము లాభమాయను
పలచని వద్ది(ట్టి?)శిగ్గు పదారువేలకుఁ దారె
బలిమి నీకఁ గోటికిఁ బడిగెత్తవయ్యా ॥ మావం ॥

చదరపు సరసాలు చాలుమూలనడవఁగా
గుదిగొన్న నగవు లగ్గువ లాయను
అదిగో పట్టపుదేవు లారడి పంతముచేరె
పదరక సవరాజ్యపట్ట మేలవయ్యా ॥ మావం ॥

పాయపు తరితీపుల పంటలెల్లఁ బండఁగాను
చాయల రతిభోగాలు సదరమాయ
యీయెడ శ్రీ వెంకటేశ యిటు నన్నుఁ గూడితివి
లాయపుటింతుల పౌఁజులనుఁ గూర్చవయ్యా. ॥ మావం॥ 276

247-వ రేకు నాదరామక్రియ

ఊరకుండవయ్యా వుడివోవు వలపులు
కోరుకొంటా వున్నదాన గొప్పలు నీకన్నులు ॥ పల్లవి ॥

చనవు నీవిచ్చితివి చలము లన్నియుఁ దేరె
మనసొక్కటాయ నీతో మారుమాటేల
ననిచివుందాన నిదె నన్ను నేల రేఁచేవు
వినుకొంటానున్నదాన వింతలు నీసుద్దులు ॥ ఊర ॥

ప్రియములు చెప్పితివి పెనఁగితివిందాఁక
నయమాయ సరసాలు నవ్వులంతేల
క్రియ నే నెఱుఁగుదును తెరలించ కిఁక నీవు
జయము చేకొంటి నిదె చక్కనె నీమాటలు ॥ ఊర ॥

తెలిపితివి బుద్దులు దిష్టముగాఁ గూడితివి
వెలనె నీమోహములు వెరపు లేల
యెలమి శ్రీ వెంకటేశ యెచ్చరించకు గోరను
తలపోయుచున్నదాన తగు నీగుణములు. ॥ ఊర ॥ 277

మధ్యమావతి

దానికేమి యిప్పుడేమి తప్పిపోయీనా
వూని యెదురుకట్లనె వున్నాఁడుగా ॥ పల్లవి ॥

అలసిన రతివేళ ఆడినట్టి యీమాటలు
తలఁచుకొమ్మనవె తనుఁ దానె
పిలిపించి నాతోఁ దాను పెనఁగిన పెనఁగులు
తెలిపే లేవె యింకా తెరమరఁగునను ॥ దాని ॥

చిడుముడి మంచముపై చెనకిన చెనకులు
తడవి చూచుకొమ్మనవె తన మేననె
వుడివోక తారుమారై వునిచిన వుంగరాలు
తడఁబడీ వేళ్లను తానెరఁగఁడా ॥ దాని ॥

కొత్తగా నాకాఁగిటిలో కూడినట్టి కూటములు
యెత్తి యిమ్మనవె యీవేళనె
హత్తెను శ్రీ వెంకటేశుఁ డట్టె తా నన్ను
తత్తరపుఁ దమకము తనివి నొందీనా. ॥ దాని ॥ 278

శ్రీరాగం

చిన్నఁబోయివుందాననా చేరి నీతో నలిగేనా
సన్నల నిన్నుఁ జింతించే జాడ లింతేకాక ॥ పల్లవి ॥

నెక్కొన్న వేడుకలకు నీవు గలవు మాకు
చెక్కుచేతితోడుతను చింత మాకేల
వక్కణతోఁ గన్నుఁగలువలు గలమోముతోడ
గుక్కక తామెర చేయిఁ గూర్చితిఁగాక ॥ చిన్న ॥

దట్టమై నామతిలోన తగు నీరూపెదయదు
వట్టి విరహాన వసివాడనేల
పట్టి తనువల్లిగాన పన్నీరు గంద మందుకు
పెట్టి పొరలించి మెత్తి పెద్దనేసేఁగాక ॥ చిన్న ॥

కాఁగిట నీవుగలవు కమ్మఁజెమటల రతి
నాఁగి యాఁగి సారె సారె నలయవేలా
కాఁగిటఁ గూడితి శ్రీ వెంకటేశ నీ యలపార్చ
వేఁగక నిట్టూరుపుల విసరేఁగాక. ॥ చిన్న ॥ 279

రామక్రియ

అటుగాన యెంచనేల ఆవలివారి భాగ్యము
యెటులైనా నీపట్టు కెప్పుడును మంచిదే ॥ పల్లవి ॥

తప్పు నీయందున్నదా తగవరి వన్నిటాను
చొప్పు లెత్తఁ బోతేను సూటికిరాదు
కప్పురపు చవిలోన కారముఖండమునా
కప్పిన విరహాలకే కాఁక లౌఁగాదో ॥ అటు ॥

సరవి నీవెరుఁగవా సర్వజ్ఞుఁడవు నీవు
కెరలించఁ బోతేను కిందుపడును
వరుసలఁ బూవులకు వాఁడి తొల్లివున్నదా
విరసపువేళనే వెల్లివి రౌఁగాదో ॥ అటు ॥

చేకొననివాఁడవా శ్రీ వెంకటేశుఁడవు
కాకు సేయఁ బోతేను గరివడును
యీకడ చంద్రుడు వెట్టా యేలితివి నన్ను నిట్టే
పైకొని అలిగేవారి పాలిటికి అవుఁగాదో. ॥ అటు ॥ 280

ముఖారి

ఏఁటిమాఁట లిటువంటి వేలాడేవు
గాఁటమై యేకతమైతేఁ గాదనేనా ॥ పల్లవి ॥

చెప్పినట్టు నేతుఁగాక చిత్తములోపలి సిగ్గు
వొప్పగించి నీముందర నూరకుండేనా
కుప్పలైన కుచములు కొండలవలె నుండఁగా
తప్పక నాపయ్యదను దాఁచుకుందునా ॥ ఏఁటి ॥

సమ్మతించి వుందుఁగాక జవ్వనపు నాగుట్టు
కుమ్మరించి నాకు నాకె కొనవేతునా
తెమ్మలైన పిరుఁదు మరుతేరువలె నుండఁగాను
నెమ్మది నీకెదురుగా నిలుచుందునా ॥ ఏఁటి ॥

కూడితివి మెత్తుఁగాక కొనగోరి చేఁతలను
వేడుకకాని తనమును వెలివేతునా
యీడనె శ్రీ వెంకటేశ యెనసితి మిద్దరము
వాడిక వలపు లింక వడియఁ గట్టుదునా. ॥ ఏఁటి ॥ 281

ఆహిరి

నెలఁత బాసితే నీకు నిమిష మేఁడవును
యెలమి దగ్గరివుంటే నేఁడు నిమిషమవును ॥ పల్లవి ॥

కన్నులఁ బెట్టినయట్టి కాటుకచూపులు నీపై
పన్ని చెలి చల్లితేనె పగలు రేయౌ
వున్నతి పద్మరాగాల వుంగరాలచేతినిన్ను
తిన్నఁగా నంటితే నట్టె తెల్లవారును ॥ నెల ॥

పిడెపుమోవినెలవి వేడుకతో నవ్వితేను
నీడలఁ గాసిన వెల్లా నిండు వెన్నెలౌ
పాడితో యించుకవడి ప్రణయకలహమయితే
యేడచూచినా వదె యెంతగానును ॥ నెల ॥

శ్రీవెంకటేశ యిట్టె చెలి నిన్నుఁగూడెఁగాన
సోవలుగా మోవిమీఁదఁ జుక్కలు నిండె
వేవేలు రతులచేత వెలయఁగా దిక్కులెల్ల
కావిరి మాని హృదయకమలము నించెను. ॥ నెల ॥ 282

248-వ రేకు శుద్ధవసంతం

వంగడినున్నవారము సాకిరి చెప్పకపోదు
యింగిత మెరిఁగి నీవె యియ్యకోవయ్యా ॥ పల్లవి ॥

వనిత చూచినదెంత వడి నీవేల లోఁగేవు
చెనకినదెంత నీవు నేసేదెంత
వినవయ్యా ఆపెమాట వేఁడుకొనె నింతగద్దా
యెనసి ఆడినమాట కియ్యకోవయ్యా ॥ సంగ ॥

ఆపె నవ్వినది నవ్వు అప్పటి నీమతి దవ్వు
పోపో మరునియేటు పూచిన పువ్వు
వోపవయ్యా చెలి నిన్ను వొరసి చన్నులనూఁది
తీపులమోవికతలు తెలుసుకోవయ్యా ॥ సంగ ॥

పిలిచిన పిలుపేడ బిగిసే నీగతి యేడ
వలపుల కిదా జాడ వట్టిది నీడ
యెలమి శ్రీవెంకటేశ యింతి నిన్ను నిదె కూడె
పలుకుఁ బంతాలు నీ కెప్పటివలెనయ్యా. ॥ సంగ 283

రామక్రియ

బల్లిదుఁడవైతివి బతుకవయ్యా
పొల్లలేకుండా నిన్నుఁ బొగడేమయ్యా ॥ పల్లవి ॥
యెక్కుడి కెక్కుడి బుద్ధులెవ్వరు చెప్పేరయ్య
చిక్కి నీకుఁగాఁగ ఆపె చెప్పెఁగాక
తక్కక యెవ్వరు జాణతనాలు నేరిపేరయ్య
నెక్కొన్న చుట్టరికాన నేరిపెఁగాక ॥ బల్లి ॥
తతి నెవ్వరి కెవ్వరు దాయిదండయ్యేరయ్య
అతివ నీకుఁగాఁగా నాయఁగాక
రతుల కెవ్వరిపాటి రమ్మని పిలిచేరయ్య
గతియైవుండె తానె గక్కునఁ బిలిచెఁగాక ॥ బల్లి ॥
కందువతో నెవ్వరు కాఁగిలించుకొనేరయ్య
అంది నిన్నుఁగాఁగా ఆపె అంటెఁగాక
యిందులో శ్రీవెంకటేశ యిట్టె నన్నుఁగూడితివి
విందువలె తానూ నీవెంటవచ్చెఁగాక. ॥ బల్లి ॥ 284

భైరవి

పూవువంటిదానను పూఁపవంటిది వయసు
సావధానమున నీ సంసారఫలము ॥ పల్లవి ॥
నీవు బోధించినయట్టి నిజములె నానిజము
భావించి నీవు నడపె పంతమూ నాది
లావుల నీమన్నన కొలఁదుల వారమువేము
వోవనేసి మమ్ము నేల వారనేవువిభుఁడా ॥ పూవు ॥

చక్కఁగా నీవు నడపె సమేళము నాసలిగె
చెక్కుల నీవు వొత్తిన చిన్న లివిగో
పక్కన నీవు గప్పినపచ్చడము నామీఁ దిది
తెక్కుల నన్నెంత కెంత తెలిపేవువిభుఁడా ॥ పూవు ॥

కాఁగిట నీవుగూడిన గరిమ నేఁ బొగడేది
మాఁగిన నీమోవితేనె మావిందులు
రాఁగిన సంతోసపు రతుల నన్నేలితివి
చేఁగదేరించఁగ నేల శ్రీవెంకటవిభుఁడా. ॥ పూవు ॥ 285

సాళంగం

అనవలనేమైనా నిన్నంటేఁగాక
మునుకొని నే నీకు మొక్కకుండేనా ॥ పల్లవి ॥

సంతతము నందరును జయలువెట్టఁగ నీకు
కాంత లిఁక వేరె నిన్నుఁ గాదనేరా
వింతగా ఆవులు నీవెంటవెంటఁ దిరుగఁగా
మంతనాన గోపికలు మరుగకుండేరా ॥ అన ॥

పచ్చి పిల్లఁగోవిలోన బలు రాగాలు రాఁగాను
రచ్చకెక్క నతులెల్ల రాకుండేరా
గచ్చులసిరి మోహాన కమలాన వేయఁగాను
త్లచ్చి రుక్మిణి పువ్వులదండ వేయకుందునా ॥ అన ॥

విందు జలధులనీరు నిన్నుం గంటేఁ బేరఁగాను
అంద మావలపు పేరే దదియెంత
కొండల శ్రీ వెంకటేశ కూడితిమి నేము నిట్టె
పుండనుండఁదరితీపు (లూః) రూరకుండీనా. ॥ అన ॥ 286

సామంతం

దొరలకె కానిలేదు తుంటతనము
జరసి నీతో నవ్వ నరిదాననా ॥ పల్లవి ॥

పతినలు వలుకఁగఁ బలుమారుఁగొసరఁగ
కతగరచినవారుగాని నేరరు
మతిఁ బెట్టుకొని సారె మమ్మునే నమ్మించేవు
చతురతఁ బెనఁగ నీసరిదాననా ॥ దొర ॥
బదిబచిఁ దిరుగఁగ పైపై బుజ్జగించఁగ
గడుసులయినవారుగాని నేరరు
అడియాసలు పుట్టించి ఆయము లేలించేవు
నడిఁబెట్టి నిన్నుదూర సరిదాననా ॥ దొర ॥
రాయడిరతిఁ బెనఁగ రారాఁపులకు నోప
కాయాటులయినవారుగాని నేరరు
యీయెడ శ్రీవెంకటేశ యిటునన్నుఁగూడితివి
చాయలు బోధించ నీకు సరిదాననా. ॥ దొర ॥ 287

సౌరాష్ట్రం

ఏల సాకిరి గోరేరు యిద్దరు నన్ను
నాలి సేఁ జూచినప్పుడె నవ్వుతానె వుంటిరి ॥పల్లవి॥
మతకా లెరఁగఁగాని మగువ నీమోముచూచి
చతురతలు మెరసి జంకించెను
రతికి దగ్గరఁగాని రహస్యాన నీవుండి
మితిమీరి కొనగోరు మీటుకొంటివి. ॥ ఏల ॥
తగవులు చెప్పఁగాని తరుణి నీవన్నందుకు
వొగరుఁజూపుల పెదవులఁ దిట్టెను
మిగిలినవేవోకాని మీదమిక్కిలి నీవైతె
జిగిఁ బంతములు చూపి చెలఁగితివి ॥ ఏల ॥
యీరీతి వేరునేయఁగా నీంతి శ్రీవెంకటేశ్వర
గారవించి నిన్నుఁ గూడి కాఁగిలించెను
తేరెఁగాని నీవల్లనే తేటతెల్లమై నేఁడు
మేరతోనె పంతమిచ్చి మేకొంటివి. ॥ ఏల ॥ 288

249-వ రేకు శ్రీరాగం

గొల్లెతలై తేనె కొలఁతా
పల్లదపు వీచే పడిరిగాకా ॥ పల్లవి ॥

కంచుఁబదనుల కాంతల నేఁడిట్టె
వంచుకొన నీకువసమా
పంచబాణముల దారికి లోనై
ముంచి చేతులెత్తి మొక్కిరిగాకా ॥ గొల్లె ॥

కోడెవయసు కామెరలేమల
వాడికెకుఁ దేనువసమా
కూడఁగూడఁ బిల్లఁగోవి రాగాలకు
వాడవారు వెంటవచ్చిరిగాకా ॥ గొల్లె ॥

కొలఁదిలేవట్టి గుబ్బెతలనెల్ల
వలపించుకొనవసమా
యెలమి శ్రీవెంకటేశ కూడఁగాను
నొలసి చనవుచూపిరిగాకా ॥ గొల్లె ॥ 289

శుద్ధవసంతం

పెనఁగకువే యిఁక ప్రియునితో నీవింత
మనసు లెఱుఁగుదుము మరి మాటలేలే ॥ పల్లవి ॥

అలుకదేరిచి పతి అట్టె పైకొనఁగాను
చలమరితనమేల సతులకును
జలజలఁ జెమరించె జాఱుకొనఁ బులకించె
చెలఁగి వేగి మిగిలి చీఁకటులు గలవా ॥ పెన ॥

నవ్వు నవ్వి యీతఁడె వనుపులు నేయఁగాను
రవ్వలఁ బెట్టఁగనేలే రామలకును
జవ్వనపు కళలుబ్బె పమ్మతులు మతికబ్బె
పువ్వులలోపలినొల్లి పూఁచిచెప్పఁగలవా ॥ పెన ॥

శ్రీవెంకటేశ్వరుఁడు చెక్కునొక్కి వేఁడుకోఁగా
వేవేలు మాఁటలేలే యీపెలఁదులకు
నీవాతనిఁ గూడితివి నీటులుమఁ జూపితివి
చేవల చిగురు నాఁడె వేసిపెట్టఁగలవా. ॥ చెవ ॥ 290

కొండమలహరి

అమ్మరో యెంతగడుసరి వదేమె నీవు వం
పమ్మకతొల్లె కొనేవు అదేమె నీవూ ॥ పల్లవి ॥
మలసి విభుఁడు నీతో మాటలాడకతొల్లె
అలిగి యెగ్గులువట్టే వదేమె నీవూ
కలసి యాతఁడు నిన్నుఁ గరఁగించకతొల్లె
అలసి వుస్సురనేవు అదేమె నీవూ ॥ అమ్మ ॥
చక్కఁగాను నీపతి పరసమాడకతొల్లె
అక్కడజీరె ననేవు అదేమె నీవు
తక్కక యాతఁడు నీకు తమ్మలం మిడకతొల్లె
అక్కట కారమనేవు అదేమె నీవూ ॥ అమ్మ ॥
యెనసె శ్రీవెంకటేశుఁ డిప్పుడు యింతకతొల్లె
అనుకొనే వాలనంటా వదేమె నీవూ
చెనకితి వితఁడు పైఁ జేయి చాఁచకతొల్లె
అనలుఁగొనలకెక్కె వదేమె నీవూ. ॥ అమ్మ ॥ 291

మంగళకౌశిక

ఎందాఁకాఁజూతుము నే మిటువంటి యాగడాలు
అందినచెలులము నే మాఁకుండరాదు ॥ పల్లవి ॥
వువిద తాఁ బెట్టె తొంటి వుంగర మిమ్మంటేను
యివల వింతదొరవు యేల తిట్టేవు
జవళిగన్నీరుతోడ చలపట్టుకుండఁగాను
తవిలి నీకింకా నేల దయవుట్టదు ॥ ఎందా ॥

నీలాగులుచూచి యాపె నీబాస వొప్పగించితే
కోలుముందుగా నేల కొంగువట్టేవు
తూలెటినెరులతోడ దోసిలించి మొక్కఁగాను
పొలుపడి దోసానకు భయమేలపుట్టదు ॥ఎందా॥
పడఁతి నీగుణాలకు పయ్యద విగించుకొంటే
సడిఁబెట్టి నీవేల చన్నులంటేవు
తొడరి శ్రీవెంకటేశ దొమ్మిఁగలసితి వాపె
జడిసి గోరంటినా నెచ్చరి కేలపుట్టదు. ॥ఎందా॥ 292

వరాళి

వారివారిభాగ్యము వలపుల కొలఁది
నేరుపు గలిగితేను నిన్నమాపే రేపూ ॥పల్లవి॥
కనుసన్న నాపె నిన్నుఁ గరఁగించఁ జూచితేను
యెనసి అవె(వి?)మ్మూలైతే నేమిసేసును
వెనుకొని అదియెల్ల విరహవేళల నింతె
మనసు లొక్కటైతె తామరపూజలవును ॥వారి॥
పుదవి చన్నులనొత్తి పూరడించఁ జూచితేను
యివె పిడిగుండ్లయితే నేమిసేసును
పవళించి అవి రతిపంతమాడేవేళనింతె
కవగూడితేను జక్కవరూపులవును ॥వారి॥
పెదవులెత్తి చెలియ ప్రియము చెప్పఁజూచితే
యెదురుగాలమ్మలైతే నేమిసేసును
కదియనివేళ నింతెకాని శ్రీవెంకటేశుఁడ
యిదె కూడితిరి యిప్పె యిఁక తేనెలవును. ॥వారి॥ 293

హిందోళవసంతం

ఏఁటికి వేగిరపడే వింతలో నీవు
మేఁటిరమణుఁడ నిన్నె మెప్పించీఁగాకా ॥పల్లవి॥

మచ్చిక నేసినచెలి మాటలాడకమానీనా
దిచ్చరి నీతలఁపులు దెలిపీఁగాక
యిచ్చకము నీవాడఁగా నియ్యకొనకుండీనా
కచ్చుపెట్టి కొంతగొంత కైకొనీఁగాకా ॥ ఏఁటి ॥
దగ్గరివచ్చినచెలి తప్పకచూడకుండీనా
సిగ్గులు నీపైఁ గొంత చిమ్మీఁగాక
వొగ్గి విడెమిచ్చినాపె వోపననీనా యిఁక
నిగ్గులవలపు నీకు నేరిపీఁగాక ॥ ఏఁటి ॥
చేకొని కూడినమీఁద సేవసేయకమానీనా
యీకడ ముందువెనక లెంచీఁగాక
శ్రీకాంతనేలితివి శ్రీవెంకటేశ్వర నేఁడు
మాకొరకు నిన్నాపె సమ్మతింపించీఁగాక. ॥ ఏఁటి ॥ 294

250-వ రేకు ముఖారి

ఊరకుండుమనవే వొక్కటొక్కటే శేఁచక
తేరకత్తెనై తేనేమి తిద్దుబడి తనదే ॥ పల్లవి ॥
తగిన నాచెలువము తనకె శలవాయ
పొగడఁగవలెనా పొరుగులను
నగిన నానగవులు ననుపులకునువచ్చె
మగనాలనై తేనేమి మనువెల్లాఁ దనదే ॥ ఊర ॥
పట్టిన నాపంతమిది పైపైఁదనలోనాయ
అట్టె నన్నేల మెచ్చీనె అందరితోను
తిట్టిన నాతిట్టులివి దీవెనలై సరిదాఁకె
చుట్టమనై తేనేమి సొమ్మయితిఁ దనకే ॥ ఊర ॥
యిల్లిదె నాజవ్వనము యెప్పుడూఁ దనకెఅబ్బె
వెల్లవిరి సేయనేలె వీధివీధిని
చెల్లుబడితోఁ దానె శ్రీవెంకటేశుఁడుగూడె
గొల్లదాననై తేనేమి కొలువెల్లాఁ దనదే. ॥ ఊర ॥ 295

సామంతం

ఉండరే యెక్కడిసుద్ది వొదఁబరచకురే
యెండలెల్ల నీడలాయ నిద్దరికి మాకు ॥ పల్లవి ॥

కూరిమిలేనిపొందు కొనలెటువలెసాగు
పేరులేని పిలుపులు ప్రియమెట్టౌను
తారుకాణించేనంటే తానాడ నేనీడ
మారుత్తరమియ్యరాదు మనసులేయెరుఁగు ॥ ఉండ ॥

నగవురాని మేలము నయమెటువలెనౌను
మొగముచూడని మొక్కు మోచేదేడ
తగులఁబెట్టేనంటే తతిలేదు మితిలేదు
పగటు లాడఁగరాదు పట్టినదేపంతము ॥ ఉండ ॥

పలచఁగానిసిగ్గులు పనికెటువలెవచ్చు
చలివాయనివలపు సాదించేదెట్టు
యెలమి శ్రీవెంకటేశుఁ డీడనుండె నన్నుఁగూడె
వెలపరచఁగరాదు వేడుకలేనిండెను. ॥ ఉండ ॥ 296

ధన్నాసి

మాపుదాఁకాఁ గొసరిన మాను మానే రాయి రాయే
దాపుదండ నీవు నాకు తగవు నీచేతిది ॥ పల్లవి ॥

మొక్కలపు మాటలెల్ల మొన్ననె ఆడితిఁగాని
పుక్కటయిన నిన్ను నేనుఁ బొగడ నేఁడూ
వుక్కువంటి గుండెలోన లక్కవంటి మనసిదే
దక్కియున్నదాన నీకు ధర్మము నీచేతిది ॥ మాపు ॥

అంగడిఁ బెట్టినచేఁత లప్పుడెపెట్టితిఁగాని
ముంగిట నీసుద్దులెల్ల మూనేనిపుడు
యెంగిలినెలవిలోన రంగువంటిమతిపిదే
పొంగివున్నదాన నీకు పుణ్యము నీచేతిది ॥ మాపు ॥

నిన్నుఁ గూడేది లోననే కూడితిఁగాని
చి నిన్నుఁగూడేను యీచాయ నేను
చేత నీదేవులను శ్రీవెంకటేశుఁడవు
చియున్నదాన దయ దలఁపు నీచేతిది. ॥ మావు ॥ 297

కేదారగౌళ

గొత్తలా తన నేరుపులివి
ఁడివెట్టి ముంటికొన వాదులడిచేవా ॥ పల్లవి ॥
మ్మంటినే యీఁకఁ గాదని యెదురాడనే
నాడినదే మాట తప్పులులేవు
నీవే యందుకేమి రతిఁ గరఁగించుఁ దాను
నఁబెట్టిగొద్దలి పన్నుల నింతయేఁటికే ॥ నేఁడు ॥
చ్చితినే తవపంతము చెల్లించేనే
సినదేచేఁత మరి చిక్కులులేవు
సపడనీవె తాను అంబుధులు పేరఁబెట్టు
సి రాతనారొలిచి కూరిము లింతేఁటికే ॥ నేఁడు ॥
నే కాఁగిటను గురుతులు పెంచితినే
నీవే సరసాలు అంకెలాయనే
దుకవెలవెట్టె శ్రీ వెంకటేశ్వరుఁడు తాను
దెమిచ్చి బుజ్జగించి వేసాలిఁకనేఁటికే. ॥ నేఁడు ॥ 298

ముఖారి

బాఁతిపడేవు యేల మమ్ముఁ జెనకేవు
టుకవన్నెచూపులుకలవి మాజూ(చూ?)బు(పు?)లు ॥ పల్లవి ॥
లె గొప్పలుగాని కడుఁ గొంచపు మోకము
న్నఁగ మాచక్కఁదన మేమున్నది
న్నతాలె కుచములు వొంటినడుము సన్నము
న్ని చూడఁబోతేను యిదివో మాపొంగు ॥ ఏఁటి ॥

బారెఁడె కురులుగాని చేరఁదేసి పాదాలు
    యీరీతిదె మాగుట్టు యేమున్నది
నోరు మాణిక్యాలగని నొక్కితేఁ దేనెపెదవి
    పేరుకొనఁబోతేను పెలుచు మాగుణము ॥ ఏఁటి ॥

చేతులె మెత్తనగావి చిమ్ము గోళ్ళు కఠినాలు
    యేతులు నెమ్మేలు మాయందేమున్నది
ఘాతల శ్రీ వెంకటేశ కలసితి విటువన్ను
    నీతి విచారించుకొంటే నిండెను నీమన్ననే. ॥ ఏఁటి ॥ 299

దేసాక్షి

ఇంతి నీసొమ్ముగాదా యెరవున్నదా
    వింతవారివలె నేము వెంగె మాడేమా ॥ పల్లవి ॥

జగడాలన్నియుఁ దేరె సతి నీతో నంతమాయ
    మగుడి మగుడి నీతో మాటలింకానా
తగవరి వవుదువు తప్పులు నీయందు లేవు
    మొగము చూచి చూచి మొక్కు లింకానా ॥ ఇంతి ॥

పనులెల్లాఁ జక్కనాయ పదివేలువచ్చె నేఁడు
    చెనకి చెనకి నీతో చేఁత లింకానా
వెనకటి వెంతలేవు వేడుకకాఁడవు నీవు
    కొనచూపులనుఁ జూచి కొసరు లింకానా ॥ ఇంతి ॥

కోరికలు గొనసాగె కూటములు మీకు నబ్బె
    సారె సారెఁ గొసరేటి చల మింకానా
యీరీతి శ్రీ వెంకటేశ యిచ్చకుఁడ వన్నిటాను
    చేరి నీవు నవ్వఁగాను సిగ్గు లింకానా. ॥ ఇంతి ॥ 300

8-175

# సూచిక ౧

—(౦)—

## సంకీర్తన రాగముల అకారాది సూచిక

| రాగములు | | సంకీర్తనల సంఖ్యలు. |
|---|---|---|
| అహిరి | .... | 25, 33, 61, 65, 106, 147, 150, 183, 202, 215, 249, 258, 282. |
| వ్నదగౌళ | .... | 12, 126, 144, 181, 185, 225. |
| కాంబోది | .... | 16, 118, 158, 167, 177, 208, 239, 266. |
| కేదారగౌళ | .... | 17, 64, 127, 199, 238, 264, 298. |
| కొండమలహరి | .... | 56, 74, 191, 291. |
| గుజ్జరి | .... | 210. |
| గౌళ | .... | 27, 54, 91, 130, 142, 198. |
| ఛాయానాట | ... | 128. |
| తెలుగు కాంబోది | | 70, 263. |
| దేవగాంధారి | .... | 42, 60, 103, 189, 228 |
| దేసాక్షి | .... | 48, 58, 78, 111, 170, 235, 259, 300. |
| దేసాళం | .. | 10, 62, 93, 164, 186, 222, 227, 244, 270, 276 |
| ధన్నాసి | .... | 59, 113, 149, 262, 297. |
| నాగవరాళి | | 160 |
| నాట | | 40, 145 194. |
| నాదరామక్రియ | .... | 8, 23, 47, 75, 119, 157, 217, 234, 251, 277. |
| నారణి | | 3, 55 112 236 |
| పాడి | .... | 20, 36, 66, 102, 125, 129, 178, 206, 211, 224, 242, 254. |
| బౌళి | .... | 14, 24, 32, 87, 105, 229, 240. |
| బౌళిరామక్రియ | .... | 148, 205. |
| భూపాళం | .... | 104, 168. |
| భైరవి | .... | 30, 39, 69, 95, 133, 152, 165, 195, 204, 207, 280, 285. |

| రాగములు. | సంకీర్తనల సంఖ్యలు. |
| --- | --- |
| మంగళకౌశిక | 22, 60. 109, 137. 292. |
| మధ్యమావతి | 1. 28, 63. 122. 184. 257, 278. |
| మలహరి | 107. |
| మాళవిగౌళ | 5. 11, 79, 135, 151, 209, 268 |
| మాళవశ్రీ | 68, 174. |
| ముఖారి | 31. 38, 53, 81. 98. 101. 117, 132, 156. 162. 188, 192. 218. 221. 252. 273, 281. 295, 299. |
| మెంచబౌళి | 83. 155, 161, 180. |
| రామక్రియ | 9, 43. 52. 71. 116. 146. 182. 189. 219. 233, 243. 280. 284. |
| రాయగౌళ | 121. |
| రీతిగౌళ | 35. 214. |
| లలిత | 49. 51. 99. 110. 136. 143, 159. 213, 237. |
| వరాళి | 4. 26. 57. 85. 92, 124, 171. 172, 226, 248. 269. 272. 293. |
| వసంతవరాళి | 82. |
| శంకరాభరణం | 13, 46, 67, 100, 115, 140. 153. 193, 220, 256, 271. |
| శుద్ధదేశి | 76. 173. 245 |
| శుద్ధవసంతం | 29. 90. 125. 176. 216. 250. 283. 290. |
| శ్రీరాగం | 6. 7, 15. 21. 41. 84. 86. 108. 163. 196. 212. 253. 265. 274, 279, 289. |
| సామంతం | 18. 34. 37. 68. 72. 94, 97. 120. 134. 175. 197. 201. 209. 231. 241. 255. 261. 267, 287. 296. |
| సాళంగం | 178, 200. 246. 298. |
| సాళంగనాట | 19. 89. 98. 114. 131. 141. 168, 187. 247. 260. 275. |
| సౌరాష్ట్రం | 44. 77. 154. 190. 232, 288. |
| హిందోళవసంతం | 2, 45, 80. 139. 229. 294. |
| హిజ్జిజి | 73. 198. |

8-177

# సూచిక

—(o)—

## సంకీర్తనల అకారాది సూచిక


| సంకీర్తన | రాగము | పుటసంఖ్య |
| --- | --- | --- |
| అంత దాననా నేను | ముఖారి | 69 |
| అంతేసి యెఱఁగలేము | వరాళి | 51 |
| అందుకేపో నిన్ననేది | శుద్ధవసంతం | 145 |
| అటుగాన యెంచనేం | రామక్రియ | 162 |
| అట్టె కానీవయ్య నేము | సామంతం | 122 |
| అడుగరే చెలులాల | ముఖారి | 78 |
| అడుగరే విభు నిదె | సామంతం | 157 |
| అనఘలపేమైనా నిన్నంటి | సాళంగం | 166 |
| అన్నిటా నేరుపరిగా | సాళంగనాట | 53 |
| అన్నిటికిఁ గలవట | దేసాళం | 142 |
| అన్నియుఁ దెలుసుకొంద | లలిత | 59 |
| అన్నేసి నాకునాకే | దేసాళం | 55 |
| అప్పటి కాఁతాళాన | సామంతం | 155 |
| అప్పటి నుండియుఁ జెప్పే | సామంతం | 56 |
| అప్పణిచ్చే నిదెవీకు | మాళవశ్రీ | 58 |
| అప్పుదే గెలిచితివా అపె | గుజ్జరి | 122 |
| అమ్మరో యెంత | కొండమలహరి | 169 |
| అలమేలుమంగ యీకె | శుద్ధవసంతం | 54 |
| అలయఁగఁ బొద్దులేదా | శ్రీరాగం | 114 |
| అవునయ్యా దొరవాదు | ముఖారి | 49 |
| అవునే యింతేవి పేపే | దేసాళం | 109 |
| ఆఁడుజాతెల్లా నొక్కటే | ఛాయానాట | 75 |
| ఆడవీర నుండఁగా | సాళంగనాట | 144 |
| ఆడమె యింకనేమీ | శంకరాభరణం | 8 |
| ఆడుకోకు నీకుపివే | దేసాళం | 132 |
| ఆతఁడిదె నీవిదె | వసంతవరాళి | 48 |
| ఆతని భ్రమయించవే | నాదరామక్రియ | 70 |
| ఆతని వగ లెఱఁగ రమ్మ | భైరవి | 57 |

| సంకీర్తన | రాగము | పుటసంఖ్య |
|---|---|---|
| అవతీవయ్యా యింకా | ఆహిరి | 150 |
| అయనాయ నుండవయ్య | హిందోళవసంతం | 133 |
| అయమంటి మోవితీవు | దేవగాంధారి | 99 |
| అయముం కెల్లా గురి | కేదారగౌళ | 39 |
| అయలవాటే చూచి | ముఖారి | 92 |
| అరంగఁ జూడరే అదె | లలిత | 31 |
| అవతి మరఁగువాఁడ | సామంతం | 115 |
| అపపర్ధవారికి వలమట | వరాళి | 144 |
| ఇంక నీ చిత్తముకొద్ది | సామంతం | 41 |
| ఇంక నెంతగాఁగలదో | మాళవిగౌళ | 118 |
| ఇంక నేఁటి విచారాలు | మధ్యమావతి | 72 |
| ఇంక నేఁటి వెరవు | బౌళి | 62 |
| ఇంక నేర నుద్దులు | ఆహిరి | 20 |
| ఇంక నేమి సేయఁగల | రామక్రియ | 106 |
| ఇంక నేల గుట్లు యిప్పియు | ముఖారి | 32 |
| ఇంకాఁ బదువవయ్య | సాళంగనాట | 160 |
| ఇంకా వింకా రమణుఁడు | తెలుగుఁగాంభోది | 153 |
| ఇంకా నీ చిత్తము యేమనె | సామంతం | 71 |
| ఇంకా నేమిగావలె | నాదరామక్రియ | 146 |
| ఇంకా విన వేడుకయ్యా | కన్నడగౌళ | 8 |
| ఇంకేల మొరఁగేవే | దేవగాంధారి | 37 |
| ఇంట గెలిచికా నీవు | వరాళి | 3 |
| ఇంటికి రావయ్యా యిఁక | నాగవరాళి | 94 |
| ఇంత యేఁతురా పతుల | ముఖారి | 19 |
| ఇంతయేటికి చాలు | శ్రీరాగం | 25 |
| ఇంతలో నేమేమి పుట్టునో | శ్రీరాగం | 10 |
| ఇంత సేసినవాఁడవు | కన్నడగౌళ | 85 |
| ఇంతి నీసొమ్ముగాదా | దేసాక్షి | 173 |
| ఇంతేసి సేసేదెల్లా | కాంభోది | 139 |
| ఇందరితో నేకతాలు | సాళంగనాట | 67 |
| ఇందవయ్యా వీడెమిఁక | వరాళి | 73 |
| ఇందుకుఁగాఁ బ్రతివాదా | ముఖారి | 110 |
| ఇందుకుఁగా నెవ్వరూ | పాడి | 123 |

| సంకీర్తన | రాగము | పుటసం |
|---|---|---|
| ఇచ్చగించి నవ్వు నవ్వే | ... శుద్ధవసంతం | ... 18 |
| ఇట్టె వేసపెట్టి నీవు | ... మధ్యమావతి | ... 108 |
| ఇదివో నీ దొరతన | ... సౌరాష్ట్రం | ... 135 |
| ఇద్దరికిఁ దగు తగు | ... దేసాక్షి | ... 150 |
| ఇద్దరుఁ గదిసి కొంకనిఁక | ... శుద్ధవసంతం | ... 74 |
| ఇద్దరుఁ దెలుసుకోరె | ... బౌళి | ... 15 |
| ఇద్దరును నవ్వేరిదె | ... సామంతం | ... 43 |
| ఇద్దరూ నిద్దరే మనమేమి | ... శంకరాభరణం | ... 82 |
| ఇద్దరూ నరిగెలువ | ... సాళంగనాట | ... 58 |
| ఇన్నాళ్ల నెరఁగమైతి మిదివో | ... సాళంగనాట | ... 109 |
| ఇన్నాళ్ల నెఱఁగమైతి మింతేసి | ... కొండమలహరి | ... 112 |
| ఇల్లాండ్లెరిఁగిరా | ... నారణి | ... 137 |
| ఉందరే యెక్కడి | ... సామంతం | ... 172 |
| ఉపకారమింతేకాని | ... దేసాక్షి | ... 66 |
| ఊడిగాలు సేసుకొంటూ | ... శంకరాభరణం | ... 128 |
| ఊరకుండవయ్యా | ... నాదరామక్రియ | ... 161 |
| ఊరకుండు మనసే | ... ముఖారి | ... 171 |
| ఊరకున్నదంటా నేల | ... రామక్రియ | ... 86 |
| ఊరకే గడించుకొనీ | ... భైరవి | ... 134 |
| ఎంతకెంత సేసేవు | ... ఆహిరి | ... 63 |
| ఎంతవాని కెంతమాట | ... మెంచబౌళి | ... 50 |
| ఎంతనటకాఁడవో యెవ్వరి | ... నాట | ... 25 |
| ఎందాఁకాఁ జూతుము | ... మంగళకౌశిక | ... 169 |
| ఎందువోయితి విందాఁకా | ... కేదారగౌళ | ... 116 |
| ఎగ్గుపట్ట నీకేలే | ... భూపాళం | ... 62 |
| ఎటునుండి వచ్చితి | ... నాదరామక్రియ | ... 126 |
| ఎట్టున్నదో నీ చిత్తము | ... దేవగాంధారి | ... 133 |
| ఎట్టు సేసినాఁ జేయుమిక | ... కాంభోది | ... 104 |
| ఎదమాటలిఁక నేల | ... శ్రీరాగం | ... 13 |
| ఎత్తరే ఆరతులివె | ... శ్రీరాగం | ... 50 |
| ఎనసిన యూకెతో | ... కేదారగౌళ | ... 153 |
| ఎన్నఁడూ నెరఁగమయ్యా | ... వరాళి | ... 55 |
| ఎన్నిటికిఁక దయ | ... మధ్యమావతి | ... 38 |

| సంకీర్తన | | రాగము | | పుటసంఖ్య |
|---|---|---|---|---|
| ఎప్పుడు నీవారమె | ... | ధన్నాసి | ... | 152 |
| ఎప్పుడు నీవు వచ్చినా | ... | మేఁచబౌళి | ... | 94 |
| ఎప్పుడును నీమనను | ... | నాదరామక్రియ | ... | 92 |
| ఎప్పుడూను నీవోజ | ... | శుద్ధదేశి | ... | 101 |
| ఎరఁగరటే అతని | ... | మంగళకౌశిక | ... | 14 |
| ఎరవుగా నీవు నన్ను | ... | కాంభోది | ... | 98 |
| ఎరుఁగుదుము నీ | ... | శ్రీరాగం | ... | 159 |
| ఎఱఁగమైతిమయ్యా | ... | లలిత | ... | 93 |
| ఎవ్వరికిఁ గలదయ్యా | ... | గౌళ | ... | 116 |
| ఎవ్వరి కెవ్వరి చుట్టా | ... | ముఖారి | ... | 158 |
| ఎవ్వరి నే మడిగేవు | ... | కన్నడగౌళ | ... | 106 |
| ఎవ్వరు బుద్ధిచెప్పేరు | ... | మెంచబౌళి | ... | 105 |
| ఏఁటికి దగ్గరేవయ్యా | ... | నాట | ... | 113 |
| ఏఁటికి బాఁతి పడేవు | ... | ముఖారి | ... | 173 |
| ఏఁటికి విచారమిఁక | ... | రామక్రియ | ... | 128 |
| ఏఁటికి వేగిరపడే | ... | హిందోళవసంతం | ... | 170 |
| ఏఁటిదో నీ చిత్తము | ... | సౌరాష్ట్రం | ... | 90 |
| ఏఁటి బుద్ధులు చెప్పేరే | ... | ఆహిరి | ... | 37 |
| ఏఁటిమాఁటలిటు | ... | ముఖారి | ... | 163 |
| ఏదఁజూచినా | ... | లలిత | ... | 138 |
| ఏదనుండా నాసొమ్ము | ... | మాళవిగౌళ | ... | 47 |
| ఏది నాకు బుద్ధి | ... | మధ్యమావతి | ... | 17 |
| ఏనాఁటికేనాడు యేమనేవు | ... | శ్రీరాగం | ... | 64 |
| ఏమందునే వీనిమాయ | ... | గౌళ | ... | 84 |
| ఏమని భావింతు నిన్ను | ... | సామంతం | ... | 102 |
| ఏమని వూరడించేవో | ... | పాడి | ... | 61 |
| ఏమనునో దగ్గరఁటో | ... | రామక్రియ | ... | 110 |
| ఏమయ్య యిందుకు | ... | ఆహిరి | ... | 88 |
| ఏమయ్యా నే మంతేసి | ... | కాంభోది | ... | 154 |
| ఏమి చూచేవు మా దిక్కు | ... | గౌళ | ... | 54 |
| ఏమి నేరుచుకొంటి | ... | కేదారగౌళ | ... | 75 |
| ఏమి సేసినాఁ జేయనీ | ... | ఆహిరి | ... | 125 |
| ఏమి సేసేరో తాము | ... | బౌళి | ... | 9 |

| సంకీర్తన | | రాగము | | పుటసంఖ్య |
|---|---|---|---|---|
| ఏమైనా నాదేవారి | ... | శంకరాభరణం | ... | 41 |
| ఏల గడించుకొనేవు | ... | నారణి | ... | 66 |
| ఏల నన్ను దూరేవే | ... | మాళవిగౌళ | ... | 7 |
| ఏల నన్నుఁబాసితివి | ... | కొండమలహరి | ... | 45 |
| ఏలనాచే మొక్కించేరే | ... | రామక్రియ | ... | 43 |
| ఏల పంతాలాడేవు | ... | లలిత | ... | 124 |
| ఏల పెనఁగేవు నాతో | ... | శంకరాభరణం | ... | 68 |
| ఏల బుద్ధులు చెప్పేరే | ... | నారణి | ... | 2 |
| ఏలయ్య యింతేసి మమ్ము | ... | గౌళ | ... | 77 |
| ఏల సాకిరి గోరేరు | ... | సౌరాష్ట్రం | ... | 167 |
| ఏలాతని దూరేవే | ... | మాళవిగౌళ | ... | 4 |
| ఒట్టువెట్టుకొంటే నేమి | ... | పాడి | ... | 120 |
| ఒద్దిలే జగడాలు | ... | తెలుగుఁగాంబోది | ... | 42 |
| కంటిమి వింటిమి | ... | భైరవి | ... | 19 |
| కందము విందము | ... | మంగళకౌశిక | ... | 65 |
| కతలు పూవక పూచె | ... | రీతిగౌళ | ... | 125 |
| కరుణదెచ్చుక యింతి | ... | మంగళకౌశిక | ... | 31 |
| కక్కసించఁ బనిలేదు | ... | సామంతం | ... | 11 |
| కస్తూరిరితి తనమేల | ... | వరాళి | ... | 101 |
| కప్పురమిచ్చితే నీకు | ... | బౌళి | ... | 140 |
| కప్పురవిడె మియ్యఁగా | ... | ముఖారి | ... | 127 |
| కాంత నీ సంది మోహము | ... | పాడి | ... | 13 |
| కాఁతాళించి వున్నది | ... | శుద్ధదేసి | ... | 142 |
| కానవచ్చె నన్నియును | ... | భైరవి | ... | 97 |
| కానవచ్చెఁగదే మీకు | ... | మంగళకౌశిక | ... | 81 |
| కానీవయ్య దానికేమి | ... | దేసాక్షి | ... | 137 |
| కానీవే యెంతకెంత | ... | హిజ్జిజ | ... | 44 |
| కూరిమి సిగ్గులు తెగీ | ... | బౌళిరామక్రియ | ... | 120 |
| కొంక నీకేఁటికి | ... | కొండమలహరి | ... | 34 |
| కొంత వోరుచుకోరాదా | ... | కాంభోది | ... | 70 |
| కోపించ నేరుతునా | ... | భైరవి | ... | 42 |
| కోరి నీకు నీయండే | ... | సామంతం | ... | 21 |
| గదుసుఁదన మేఁటికి | ... | రామక్రియ | ... | 141 |

| సంకీర్తన | రాగము | పుటసంఖ్య |
|---|---|---|
| గుట్టుతోడిదాన నేను ... | వరాళి ... | 158 |
| గొల్లెతనైతేనె ... | శ్రీరాగం ... | 168 |
| చలము లేఁగేదెల్లా ... | రామక్రియ ... | 136 |
| చవులుపేసుక నీవు ... | భూపాళం ... | 97 |
| చిత్తమురా నేవలెల్ల ... | భైరవి ... | 89 |
| చిన్నఁబోయి వుందానః ... | శ్రీరాగం ... | 162 |
| చిలుక నవ్వులేల సిగ్గు ... | దేసాళం ... | 129 |
| చూచి విడ్డున్నాఁడవు ... | పాడి ... | 104 |
| చూతువు రావయ్యా ... | దేసాళం ... | 7 |
| చెప్పకున్న దోసము ... | శుద్ధవసంతం ... | 103 |
| చెప్పరాదు వామె త్తి ... | దేసాక్షి ... | 29 |
| చెల్లునయ్యా నీవు నాకు ... | హిందోళవసంతం ... | 82 |
| తిగ్గకువంటివాఁడవు ... | ముఖారి ... | 112 |
| తనమూఁచే విజము కా ... | హిందోళవసంతం ... | 2 |
| తప్పులెంచవని విన్న ... | ఆహిరి ... | 118 |
| తమకించి రమణుఁడు ... | మధ్యమావతి ... | 149 |
| చెప్పినట్టు సేయకున్న ... | శ్రీరాగం ... | 154 |
| తలపంచు కొనవేలే ... | శ్రీరాగం ... | 51 |
| తాఁకనేల వంగనేల ... | పాడి ... | 148 |
| తానేడ ఆఁతడేడ ... | శంకరాభరణం ... | 28 |
| తాను వంటిది మనసు ... | పాడి ... | 40 |
| తెగని పనులకు వింతేసి ... | మధ్యమావతి ... | 1 |
| తెలిసీ మిన్నాళ్లకు దేవర ... | ముఖారి ... | 23 |
| తొల్లిటి సుద్దులకుఁగా ... | శ్రీరాగం ... | 147 |
| దవ్వుల విరహమోప ... | కాంబోది ... | 10 |
| దానికేమి తప్పదింకా ... | హిజ్జిజి ... | 81 |
| దానికేమి యిప్పుడేమి ... | మధ్యమావతి ... | 161 |
| దిట్టనా నేనంత యేమి ... | కన్నడగౌళ ... | 74 |
| దేవుఁడు దేవియు నదె ... | పాడి ... | 141 |
| దొరలకె కానిలేదు ... | సామంతం ... | 166 |
| నదుమఁ జెమట పవాళ ... | సాళంగనాట ... | 83 |
| నామరమిట్టిది యిఁక ... | సౌరాష్ట్రం ... | 111 |
| నిచ్చలు సేవలు సేసి ... | నాదరామక్రియ ... | 136 |

| సంకీర్తన | | రాగము | | పుటసంఖ్య |
|---|---|---|---|---|
| విన్నటినుండిఁ జూచేను | ... | రాయగౌళ | ... | 71 |
| నీ కంకణము గట్టినట్టి | ... | రామక్రియ | ... | 6 |
| నీకంటె వేగిరము | ... | కేదారగౌళ | ... | 38 |
| నీకు దొరకితేఁగన | ... | బౌళి | ... | 52 |
| నీకు నవ్వులు రావచే | ... | లలిత | ... | 65 |
| నీకు నీకే యేలికవు | ... | భైరవి | ... | 24 |
| నీకు బాఁతే చెలులము | ... | దేసాళం | ... | 96 |
| నీకే కాచుకుంటివా | ... | లలిత | ... | 80 |
| నీకే తెలుసు నాపెకు | ... | సామంతం | ... | 79 |
| నీతోను సరితొంక | ... | నాట | ... | 85 |
| నీతోనేల దూతికకు | ... | బౌళి | ... | 130 |
| నీమనసాపె యెరుఁగు | ... | రామక్రియ | ... | 32 |
| నీ యితవు దెలియక నే | ... | సాళంగం | ... | 117 |
| నీవల్లనే కదవే నీమగఁడు | ... | మలహరి | ... | 63 |
| నీవార మిన్నిటాను | ... | మేఁచబౌళి | .. | 91 |
| నెయ్యని బోఁమకోరాదు | ... | రీతిగౌళ | ... | 22 |
| నెలఁతఁ జానితే నీకు | ... | అహిరి | ... | 164 |
| నేఁడు గొత్తలా | ... | కేదారగౌళ | ... | 178 |
| నేఁడె మక్కురారము | ... | శంకరాభరణం | ... | 90 |
| నేను వేసే చేఁతలలో | ... | హిందోళవసంతం | ... | 48 |
| నేనేమీ ననఁ జమ్మీ | ... | పాడి | ... | 22 |
| నే నేరుప వలెనా నెలఁతకు | ... | ఆహిరి | ... | 86 |
| నేనేల కాఁగిలించేను | ... | ధన్నాసి | ... | 67 |
| నేరుచు కోవే నీవు నిక్కము | ... | శంకరాభరణం | ... | 59 |
| నేరుపరి విన్నిటాను నీకు | ... | శంకరాభరణం | ... | 113 |
| నేరుపరులకు నెల్లా నీవు | ... | బౌళిరామక్రియ | ... | 87 |
| పందిపొల్లవోయీనా | ... | లలిత | ... | 30 |
| పంతమిచ్చేఁ గోవయ్య | ... | నారణి | ... | 34 |
| పగవారికైనా నిట్టిపాటు | ... | ఆహిరి | ... | 16 |
| పడఁతులు నేసినట్టి | ... | శంకరాభరణం | ... | 149 |
| పదరకువె యింకా | ... | ముఖారి | ... | 146 |
| పదరుదురా యిటు | ... | శ్రీరాగం | ... | 4 |
| పుట్టుభోగి జవరాలు | ... | కాంభోది | ... | 121 |

| పంక్తి రచన | | రాగము | | పుటసంఖ్య |
|---|---|---|---|---|
| పువ్వుల వేసినవారిఁ | ... | ముఖారి | ... | 57 |
| పూవువంటిదానను | ... | భైరవి | ... | 165 |
| పెనఁగకువే యిఁక | ... | శుద్ధవసంతం | ... | 168 |
| పేరు వచ్చి యాతనితో | ... | సాళంగనాట | ... | 98 |
| పొంచి యేమి సేసినాను | ... | సాళంగనాట | ... | 77 |
| పొద్దువోనివాఁడవై పూఁచి | ... | సామంతం | ... | 23 |
| పొద్దువోని వానికట్టె | ... | సాళంగనాట | ... | 151 |
| బంగారువంటిదాన వచ్చి | ... | శ్రీరాగం | ... | 96 |
| బల్లిదుఁడవైతివి | ... | రామక్రియ | .. | 165 |
| బాపు బాపు యిఁక నాకు | ... | దేవగాంధారి | ... | 61 |
| బుద్ధిమంతుఁడ వౌదువు | ... | దేసాళం | ... | 157 |
| మంచివాఁడె నా విభుఁడు | ... | కన్నడగౌళ | ... | 131 |
| మగువకు దిక్కెవ్వరు | ... | ఆహిరి | ... | 39 |
| మనలోనే యింతగద్దా | ... | సౌరాష్ట్రం | ... | 46 |
| మనసుకుఁ గమ్మటి | ... | సాళంనాట | ... | 12 |
| మనసెఱిఁగిన కల్ల | ... | హిందోళవసంతం | ... | 28 |
| మన్నేమి బుజ్జగించేవు | ... | సౌరాష్ట్రం | ... | 27 |
| మర్మము నీవె యెఱిఁగి | ... | దేసాక్షి | ... | 100 |
| మఱియేఁటి సుద్దులు | ... | మాళవశ్రీ | ... | 102 |
| మఱి యేమి సేసునే | ... | భైరవి | ... | 114 |
| మాకేమి బుద్ధి చెప్పేవు | ... | రామక్రియ | ... | 69 |
| మాతో నింకానా మజ్జారాయను | ... | మాళవిగౌళ | ... | 89 |
| మావిని వింతే నేను | ... | ఆహిరి | ... | 107 |
| మాపుదాఁకాఁ గొసరిన | ... | ధన్నాసి | ... | 172 |
| మావంటివారి దీవెన | ... | దేసాళం | ... | 160 |
| మిక్కిలి కళదేరేవు | ... | ముఖారి | ... | 95 |
| మిక్కుటపు సరసాలు | ... | శ్రీరాగం | ... | 124 |
| మీరే యెరఁగరా | ... | నాదరామక్రియ | ... | 45 |
| మీలోనే కలిమిదిరి | .. | సామంతం | ... | 134 |
| మూసిన ముత్యాలవంటి | ... | భైరవి | ... | 121 |
| మేమొక జాడవారము | ... | సాళంగం | ... | 143 |
| మొగమోటమున నీకు | ... | సాళంగం | ... | 105 |
| రండూ నేరుతువే రమణి | ... | వరాళి | ... | 16 |

| సంకీర్తన | రాగము | పుటసంఖ్య |
|---|---|---|
| రచనల నిన్నట | శ్రీరాగం | 5 |
| రచ్చలఁబడె వలపు | నాదరామక్రియ | 29 |
| రాఁగదె పాయము | సామంతం | 148 |
| రాఁగా రాఁగా వలపులు | గౌళ | 17 |
| రారే ఆతనినేల | దేవగాంధారి | 26 |
| రారే యింకా నతని | పాడి | 76 |
| రేలే యెక్కడిసుద్ది | పాడి | 73 |
| వచ్చి వచ్చి రమణుఁడు | వరాళి | 85 |
| వట్టి పంతములనేల | కాంభోది | 93 |
| వట్టి వలపులువల్లి వనితల | పాడి | 130 |
| వట్టిసిగ్గు లిఁకనేల | దేసాక్షి | 35 |
| వద్దు వద్దు మీలోన | గౌళ | 33 |
| వలపు నీరువంటిది | వరాళి | 156 |
| వలపుపచారాళ | భైరవి | 78 |
| వలెఁగా యివి గొన్ని | సామంతం | 117 |
| వారి వారి భాగ్యము | వరాళి | 170 |
| వింత లాపెవద్దనుండి | సామంతం | 140 |
| వింత వింత సతులాల | నాదరామక్రియ | 5 |
| విచారించు కొమ్మనవే | శంకరాభరణం | 157 |
| విచ్చిచెప్పె నిదె | ఆహిరి | 145 |
| వినవే విభునిమాట | లలిత | 84 |
| విన్నపము లింత విన్న | మాళవిగౌళ | 156 |
| విన్నపము లిఁకనేల | దేసాళం | 38 |
| విన్నవించ నేమున్నది | కేదారగౌళ | 11 |
| విభుఁడు నీపై భక్తితో | మాళవిగౌళ | 79 |
| వీఁపుగానరాఁగా దాఁగే | ముఖారి | 60 |
| వెన్న చేఁతఁబట్టుకొని | సామంతం | 58 |
| వెల్లవిరాయఁ బనులు | శుద్ధదేశి | 46 |
| వేగిరించనేల నీతో | నాదరామక్రియ | 14 |
| వేడుక కాఁదవు నీకు | వరాళి | 132 |
| వేసవి యెండలుండునా | ధన్నాసి | 86 |
| శిరసుండ మోకాలికి | వరాళి | 100 |
| సంగడి మన్నవారము | శుద్ధవసంతం | 184 |

| సంకీర్తన | | రాగము | | పుటసంఖ్య |
|---|---|---|---|---|
| సంగతిగాని వనికి | ... | భైరవి | ... | 119 |
| సరివచ్చెఁగదవే చల్లేటి | ... | దేసాక్షి | ... | 47 |
| సవతి మచ్చరమున | ... | శుద్ధవసంతం | ... | 126 |
| సాకిరులు నేము నేమే | ... | రామక్రియ | ... | 26 |
| సామి నేతువుగా నీవు | ... | ధన్నాసి | ... | 88 |
| సిగ్గువడ నీకేం | ... | ముఖారి | ... | 129 |
| సేయవయ్య నీవు నీ | ... | బౌళి | ... | 20 |
| హత్తి రాజసపువాఁడ | ... | కన్నడగౌళ | ... | 108 |